జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



కృష్ణ | మంగళవారం 10 ఫిబ్రవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 19 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,


విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


### ఏపీలో నియోజకవర్గాలకు ర్యాంకులు..

# ఎమ్మెల్యేల పనితీరుకు మార్కులు..

- ఏపీలో 175 నియోజకవర్గాల పనితీరుపై ప్రభుత్వ ర్యాంకులు
- 93 శాతం మార్కులతో ప్రథమ స్థానంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం
- రెండో స్థానంలో నిలిచిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నియోజకవర్గం గాజువాక
- ఎ+ గ్రేడులో 21, ఎ గ్రేడులో 153, బీ గ్రేడులో ఒకే ఒక్క నియోజకవర్గం
- ఎమ్మెల్యేల పనితీరు, పథకాల అమలు ఆధారంగా ర్యాంకుల కేటాయింపు



**అమరావతి**

ఏపీలో ప్రభుత్వ పాలనను పరుగులు పెట్టించేందుకు సీఎం చంద్రబాబు నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల పనితీరుపై సర్వే నిర్వహించి, వాటికి ర్యాంకులు, గ్రేడులు కేటాయించారు. ఎమ్మెల్యేల పనితీరు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సంతృప్తి వంటి అంశాల ఆధారంగా చేపట్టిన ఈ సర్వేలో 93 శాతం మార్కులతో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం రాష్ట్రంలోనే అగ్రస్థానంలో - మిగతా3లో



## సెషెల్స్‌కు భారత్ భారీ ఆర్థిక చేయూత

- రూ.1500 కోట్ల స్పెషల్ ప్యాకేజీ ప్రకటించిన మోదీ
- సామాజిక గృహ నిర్మాణం, ఆరోగ్యం, రక్షణ, సముద్ర భద్రతకు నిధులు
- కొలంబో సెక్యూరిటీ కాన్క్లేవ్‌లో పూర్తి సభ్యత్వం పొందిన సెషెల్స్
- బ్లూ ఎకానమీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, పునరుత్పాదక శక్తిలో సహకారం విస్తరణ

### 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు అడ్డుపడే

# చట్టాలను సవరిద్దాం

- నిర్దేశించుకున్న లక్ష్యాలు పూర్తి చేసే విషయంలో ఎలాంటి రాజీలేదు
- సాంకేతికంగా ముందంజలో ఉన్నామే కానీ ఎక్కడా వెనకబడి లేమన్న సీఎం
- ప్రతినెలా 8న కేపీఐల ఆధారంగా జీఎస్‌డీపీ రూపొందించాలి
- ప్రతీ ఐదేళ్లకూ జీఎస్డీపీ, తలసరి ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు చేపట్టాలి
- ప్రపంచం గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ వైపు మళ్లుతోంది



**అమరావతి**

సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులు భేటీ అయ్యారు. ఈ సమీక్షలో జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్‌గా పాల్గొన్నారు. జీఎస్‌డీపీ వృద్ధిరేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల్లో భాగంగా సమీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలో పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖలు, కేంద్ర ప్రాయోజిత పథకాల యాక్షన్ ప్లాన్‌పై సీఎం సమీక్షించారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, పీపీపీ ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు. రియల్ టైమ్ గవర్నెన్స్‌లో భాగంగా సాంకేతికత వినియోగంపై, అవేర్, డేటా లేక్, పాలనలో ఏఐ టూల్స్ వినియోగంపై సీఎం దిశానిర్దేశం చేశారు. యువతకు నైపుణ్యాభివృద్ధి, వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ విధానం అమలు విధానం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సహా రాష్ట్రంలో శాంతిభద్రతలపై సమీక్షించారు. 2026-27లో శాఖల కార్యాచరణ, లక్ష్యాలపై సీఎం దిశానిర్దేశం - మిగతా3లో

## ఆర్ఎస్ఎస్ వల్లే బీజేపీకి 'అచ్చే దిన్'



- శతాబ్ది ఉత్సవాల్లో మోహన్ భగవత్ వ్యాఖ్య
- రామాలయం నిర్మాణంపై ఆర్ఎస్ఎస్ పట్టుదలగా వ్యవహరించిందని వెల్లడి
- ఆలయ నిర్మాణానికి సహకరించిన పార్టీలు లాభపడ్డాయని వివరణ

## డిజిటల్ మోసాల కేసులను ఎదుర్కోవడానికి ఎస్ఓపీని రూపొందించండి



- కేంద్రానికి సుప్రీంకోర్టు ఆదేశం
- డిజిటల్ మోసాలపై సుమోటోగా సుప్రీం కోర్టు విచారణ
- అనుమానాస్పద లావాదేవీలపై కస్టమర్లకు బ్యాంకులు అప్రమత్తం చేయాలని ఆదేశం
- "బ్యాంకులు కేవలం లాభాపేక్షతో, వ్యాపార ధోరణిలో ఉండి, నేరగాళ్లు సులభంగా దోపిడీ సొమ్మును తరలించడానికి వేదికలుగా మారుతున్నాయి"




## తొలి ఎన్నికల బరిలో విజయ్

- రెండు నియోజకవర్గాల నుంచి పోటీ!
- చెన్నైలోని విరుగంబాక్కం, తిరుచ్చి తూర్పు స్థానాలపై విజయ్ గురి
- పట్టణ, ప్రాంతీయ ఓటర్లను ఆకట్టుకునేందుకు పక్కా వ్యూహం
- రెండు స్థానాల్లోనూ అధికార డీఎంకేతోనే విజయ్ ప్రధాన పోటీ

### క్షేత్రస్థాయిలో పర్యటించండి...

# విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు



- వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం
- హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యంపై కీలక వ్యాఖ్యలు... అధికారులదే బాధ్యత అని హెచ్చరిక
- క్షేత్రస్థాయిలో పర్యటించి పాలన అమలును పరిశీలించాలని మంత్రులకు సూచన
- గత ప్రభుత్వ అప్పుల వల్ల అధిక వడ్డీలు చెల్లిస్తున్నామని వెల్లడి
- త్వరలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకురానున్నట్లు ప్రకటన

**అమరావతి**

వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే పటిష్టమైన చర్యలు చేపట్టాలని, హాస్టళ్లలో విద్యార్థులు అనారోగ్యం పాలైతే సంబంధిత జిల్లా కలెక్టర్లు, మంత్రులనే బాధ్యుల్ని చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గట్టిగా హెచ్చరించారు. ప్రభుత్వ పాలసీలు క్షేత్రస్థాయిలో ఎలా అమలవుతున్నాయో తెలుసుకునేందుకు మంత్రులు, కార్యదర్శులు తప్పనిసరిగా క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పాలసీలు సమర్థవంతంగా అమలైతేనే ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. సోమవారం అమరావతి సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల రాష్ట్రం 14 శాతం అధిక వడ్డీతో అప్పులు చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక క్రమశిక్షణను గాడిలో పెట్టి, రాష్ట్ర క్రెడిట్ రేటింగ్ పెంచడం ద్వారా వడ్డీ భారాన్ని తగ్గించుకునేందుకు రుణాలను రీషెడ్యూల్ చేస్తున్నామని వివరించారు. ప్రతి ఐదేళ్లకు జీఎస్‌డీపీ, తలసరి ఆదాయం రెట్టింపు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆరోగ్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం సూచించారు. జూలై నాటికి - మిగతా3లో




## హెల్త్‌హబ్‌గా ఆంధ్రప్రదేశ్

- ప్రజల ఆరోగ్య రికార్డులు డిజిటలైజ్
- 'సంజీవని'తో మెరుగైన సేవలు
- ప్రతీ పౌరుడికి డిజిటల్ హెల్త్ రికార్డ్స్ అందించడం ద్వారా మెరుగైన ఆరోగ్య సేవలు
- సంజీవని ద్వారా ప్రజల ఆరోగ్య రికార్డులు డిజిటలైజ్



## ఎస్ఐఆర్ ప్రక్రియకు అడ్డంకులు రానివ్వం

- అవసరమైతే ఆదేశాలు జారీ చేస్తాం: సుప్రీంకోర్టు
- ఎస్ఐఆర్ ప్రక్రియను ఎవరూ అడ్డుకోవద్దని స్పష్టమైన ఆదేశాలు
- మాస్ ఎక్స్‌క్లూజన్ జరగకూడదన్న వాదనపై కోర్టు స్పందన

## చంద్రయాన్-4 దిగేది... అచ్చోటనే!

- చంద్రుడిపై 'విక్రమ్' ల్యాండర్ దిగేది 'మోన్స్ మౌటన్' పర్వతం వద్దనున్న చదునైన ప్రదేశంలో..
- 'చంద్రయాన్-2' ఉపగ్రహంలోని కెమెరా తీసిన ఛాయాచిత్రాలను విశ్లేషించి వారు ల్యాండింగ్ ప్రాంతంపై తాజా నిర్ణయం



# 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు అడ్డుపడే చట్టాలను సవరిద్దాం

-మొదటిపేజీ తరువాయి
చేశారు. రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్లు: రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తయారు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు సీఎం తెలిపారు. ప్రపంచం గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ వైపు మళ్లుతోందని, అమరావతి కేంద్రంగా రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్లు ఇక్కడి నుంచే తయారు చేస్తామని, ప్రపంచానికి అందిస్తామని సీఎం ఆశభావం వ్యక్తం చేశారు. ఏఐ, క్వాంటం కంప్యూటర్లు, డేటా సెంటర్లతో పెనుమార్పులు వస్తాయన్నారు. ప్రతినెలా 8న కేపీఐల ఆధారంగా జీఎస్‌డీపీ రూపొందించాలని అధికారులుకు సూచించారు. 2019-24 మధ్య ఆర్థిక క్రమశిక్షణ దెబ్బతీశారన్న చంద్రబాబు, జీతాలు కూడా మొదటి తేదీకి ఇవ్వలేని పరిస్థితి ఉండేదని దుయ్యబట్టారు. ఇప్పుడు జీతాల చెల్లింపులను గాడిలో పెట్టడంతో పాటు సూపర్ సిక్స్ పథకాలు కూడా అమలు చేయాల్సి ఉందని తేల్చిచెప్పారు. అల్లూరి జిల్లాలో లంబసింగి కుంకుమ పువ్వు ఉత్పత్తి అయితే అది దేశవ్యాప్త న్యూస్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏలూరు దగ్గర కోకో సిటీ కూడా ఏర్పాటు అవుతుందని తెలిపారు. కాఫీ సాగు పెంచటంతో పాటు అరకు కాఫీ బ్రాండ్‌ను కూడా బాగా ప్రమోట్ చేయాలని కోరారు. బ్యాంకర్లు చారిటీ కోసం రుణాలు ఇవ్వరు: ప్రతీ ఐదేళ్లకూ జీఎస్డీపీ, తలసరి ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు చేపట్టాలని సూచించారు. తలసరి ఆదాయం ప్రజల జీవన ప్రమాణాలకు ప్రతీకగా నిలుస్తుందని వెల్లడించారు. కీ-పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల విషయంలో జాగ్రత్తగా అంచనాలు వేయాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి నుంచి తీసుకునే సమాచారం ఒకటికి రెండు మార్లు పరిశీలన చేసుకోవాలన్నారు. గత పాలకులు చేసిన అప్పుల కారణంగా 14 శాతం వడ్డీ చెల్లిస్తున్నామని ధ్వజమెత్తారు. ఏపీ క్రెడిట్ రేటింగ్ పెంచుకుని వడ్డీ తగ్గించుకునేలా రుణాల రీషెడ్యూలు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. బ్యాంకర్లు ఎవరూ చారిటీ కోసం రుణాలు ఇవ్వరని వ్యాఖ్యానించారు.

నిర్దేశించుకున్న లక్ష్యాలు పూర్తి చేసే విషయంలో ఎలాంటి



రాజీలేదు. సాంకేతికంగా ముందంజలో ఉన్నామే కానీ ఎక్కడా వెనుకబడి లేము. ప్రతినెలా 8న కేపీఐల ఆధారంగా జీఎస్‌డీపీ రూపొందించాలి. 19 నెలల్లో అగాధం, అంధకారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేశాం. మూడు నెలలకోసారి ప్రభుత్వ ప్రగతి పనుల పురోగతిపై బేరీజు వేస్తున్నాం. సంక్షేమ పథకాలు అవసరమా? అనే చర్చ సరి కాదు. పేదలను ఆదుకునేందుకు సంక్షేమ పథకాలు అవసరమే. నెలలవారీగా సమీక్షలు చేస్తూ క్షేత్రస్థాయిలో పనులు బేరీజు వేసుకోవాలి. కలెక్టర్లు, ఇన్‌ఛార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో పనులు జరిగేలా చూడాలి. ఏపీలో కార్యక్రమాలు, టెక్నాలజీ వినియోగం ఎలా ఉందో అంచనా వేయాలి

చట్టాలన్నీ సవరించుకుని అనవసరమైనవి తొలగించనున్నట్లు సీఎం తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు అడ్డుపడే చట్టాలను అసెంబ్లీలో సవరిద్దామన్నారు. ప్రస్తుతం వృద్ధిరేటు 9.88 శాతం ఉండగా త్వరలో డబుల్ డిజిట్ సాధించాలని సీఎం ఆదేశించారు. సాగునీటి కోసం ఇప్పటివరకూ రూ.24 వేల కోట్లు ఖర్చు చేశామని, విశాఖలో గూగుల్‌తో పాటు ఇతర సంస్థలు డేటా సెంటర్ల ఏర్పాటు చేస్తున్నాయని, విద్యుత్ రంగంలో ట్రూఅప్ నుంచి ట్రూడౌన్ చేసే పరిస్థితికి వచ్చినట్లు ఆయన వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల బాటలో నడుస్తుందన్నారు. రూ.వెయ్యి కోట్లతో రోడ్ల మరమ్మతులు, మరో రూ.3 వేల కోట్లతో నిర్మాణాలు చేపట్టినట్లు సీఎం వివరించారు. వచ్చే మూడేళ్లలో మోస్ట్ లివబుల్ సిటీగా అమరావతిని మారుస్తామని స్పష్టం చేశారు.

మార్చిలోపు ఆ సమస్యలు తీర్చాలి: రైతులకు గిట్టుబాటు ధర కింద రూ.1100 కోట్లు ఖర్చు పెట్టినట్లు చంద్రబాబు తెలిపారు. అస్తవ్యస్తం చేసిన రెవెన్యూ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సమస్యలు పడుతున్నామన్నారు. ఆనాటి సీఎం ఇంటి పక్కన హెలిప్యాడ్ కోసం ప్రైవేటు వ్యక్తి స్థలం ఇవ్వకపోతే అతని ఇంటిని 22ఏ కింద పెట్టారన్నారు. దానిపై ఫిర్యాదు చేస్తే పరిశీలిస్తున్నట్లు సీఎం వివరించారు. ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర నిర్వహిస్తున్నామని, గుట్టలుగా పేరుకుపోయిన అక్రమాల చెత్తను మార్చిలోపు తొలగించాలి సీఎం అధికారులకు సూచించారు.

కొందరు మంత్రులు, అధికారులే కాదు అందరూ పనిచేస్తే మంచి ఫలితాలు అందుతాయని సీఎం సూచించారు. ప్రభుత్వ పాలసీల వల్ల అనుకున్న లక్ష్యాలను నెరవేరుస్తున్నామని, సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రాధాన్యంగా సాగుతున్నట్లు సీఎం పేర్కొన్నారు.

**తల్లికి వందనం- 67 లక్షల మందికి రూ.10,090 కోట్లు చెల్లింపులు**

స్త్రీశక్తి - 4.29 కోట్ల మంది బస్సుల్లో ఉచిత ప్రయాణం
అన్నదాత సుఖీభవ- 46 లక్షల రైతులకు రూ.6,310 కోట్లు జమ
ప్రతినెలా 'పేదల సేవలో' పేరుతో రూ.58,654 కోట్ల పింఛన్లు

గతంలో కలెక్టర్ల కాన్ఫరెన్సులు పెట్టేవారు కాదన్న సీఎం, నెలవారీగా అధికారులు సమీక్ష చేసుకోవాలని పునరుద్ఘాటించారు. మూడు నెలలకోసారి కలెక్టర్ల కాన్ఫరెన్సులు, ప్రతినెలా రెండుసార్లు కేబినెట్ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఇన్‌ఛార్జ్ మంత్రులు పని చేయాలన్నారు.

## హెల్త్‌హబ్‌గా ఆంధ్రప్రదేశ్

సేవలు పెరిగిపోయాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని డిజిటల్ హెల్త్‌హబ్‌గా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2025-26లో ప్రత్యేక ఆరోగ్య సంస్కరణల్లో భాగంగా 'సంజీవని'ని ప్రకటించారు. ఇందులో భాగంగా డిజిటల్ హెల్త్ కార్డ్‌లను ప్రయోగాత్మకంగా 2025లో చిత్తూరు జిల్లాలోని కుప్పం నియోజకవర్గంలో ప్రారంభించారు. ప్రతీ పౌరుడికి డిజిటల్ హెల్త్ రికార్డ్స్ అందించడం ద్వారా మెరుగైన ఆరోగ్య సేవలు అందిచడమే దీని ప్రధాన లక్ష్యం. జబ్బు బారిన పడకముందే ముందస్తు చికిత్స చేయడమే కాకుండా, ఏఐ విశ్లేషణ ద్వారా వ్యాధిని ముందే గుర్తించడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. దీంతో ప్రజలకు సులభంగా ఆరోగ్య సేవలు అందించవచ్చని నిపుణులు తెలుపుతున్నారు. సంజీవని ద్వారా ప్రజల ఆరోగ్య రికార్డులు డిజిటలైజ్ చెయ్యవచ్చు. వారి అనారోగ్య పరిస్థితుల వివరాలు తెలుసుకోవడం ద్వారా వ్యాధి సోకకముందే నివారణపై దృష్టి సారించగలిగే అవకాశం ఉంటుంది. ఏఐ ఆధారిత విశ్లేషణల ద్వారా ఎక్కువ మంది ప్రజలను ఇబ్బంది పెడుతున్న వ్యాధులను గుర్తించి, వాటి నివారణపై దృష్టి సారిస్తుంది.

**డిజిటల్ హెల్త్ రికార్డుల్లో ఉండే సమాచారం- వాటి వల్ల ప్రయోజనాలు**

ప్రతి పౌరుడి ఆరోగ్య రికార్డులు డిజిటల్ రూపంలో ఉంటాయి
సంబంధించిత వ్యక్తిగత వైద్య చరిత్ర
ఆరోగ్య పరీక్షల ఫలితాలు
ఆ వ్యక్తికి ఏవైనా వ్యాధి లక్షణాలు ఉన్నట్లైతే దాంతో పాటు ప్రిస్క్రిప్షన్స్ కూడా ఉంటుంది
ఈ డేటా ద్వారా అతడు అనారోగ్య కారణాలతో ఏ వైద్యుడి వద్దకు వెళ్లినా రిపోర్టులు వెంటనే పొంది చికిత్స వేగంగా జరుగుతుంది.
డేటా ఆధారంగా ప్రతీ ప్రాంతంలో అత్యధికంగా ఉన్న ఆరోగ్య సమస్యలను గుర్తించి, ముందస్తు చికిత్స, నివారణ కార్యక్రమాలు చేపడతారు.
ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చెయ్యడం ద్వారా అవరమైన సేవలు పొందుతారు.
ప్రస్తుతం పలు ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య శిబిరాలు నిర్వహించి బీపీ, షుగర్, క్యాన్సర్ స్క్రీనింగ్స్ వంటి టెస్టులు చేసి సేవలు అందజేస్తున్నాయి.
డిజిటల్ హెల్త్‌కార్డు ద్వారా ఇన్స్యూరెన్స్‌తో పెద్ద మొత్తంలోని బిల్స్‌పై ఆర్థిక భారం తగ్గుతుంది.
గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అధునాతన వైద్యం అందించే అవకాశం ఉంటుంది.
సంజీవని ప్రాజెక్ట్‌తో పాటు ఉచిత క్యాష్‌లెస్ హెల్త్ ఇన్స్యూరెన్స్ కూడా అమలయ్యేలా ఏర్పాటు చేశారు. 2026 జనవరి 1 నుంచి విస్తరణకు ప్రణాళికలు రూపొందించారు. ఈ ఏడాది దీన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 'సంజీవని' ద్వారా జులై నాటికి 66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీనింగ్ చేయాలని ఏపీ సీఎం చంద్రబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు.

## డైరక్ట్ ఫైట్ కు కూటమి

**తిరుపతి :** ఏపీ పాలిటిక్స్‌లో కొద్దిరోజులుగా కల్తీ నెయ్యి వ్యవహారం ప్రకంపనలు సృష్టిస్తోంది. స్పెషల్ సిట్ సుప్రీంకోర్టుకు రిపోర్ట్ సబ్‌మిట్ చేయడంతో..ఆల్ ఆఫ్ సడెన్‌గా ఏపీ రాజకీయాల్లో అగ్గి రాజుకుంది. అప్పటికే రగులుతున్న ఏపీ పాలిటిక్స్‌లో సిట్ నివేదిక అగ్నికి ఆజ్యం పోసినట్లు అయింది. అప్పటినుంచి వివాదం సరికొత్త మలుపు తీసుకుంది. ఏకంగా కూటమిపై వైసీపీ ముప్పేట విమర్శల దాడికి దిగడమే కాదు..జంతువుల కొవ్వు అంటూ చేసిన వ్యాఖ్యలన్నీ తప్పేనని తేలిపోయిందని అటాక్ స్టార్ట్ చేసింది.చంద్రబాబు, పవన్ గతంలో చేసిన కామెంట్స్‌పై ఇప్పుడు దుమ్మెత్తిపోస్తూ వైసీపీ సోషల్ మీడియా, ఆ పార్టీ సానుభూతిపరులు, ఫ్యాన్ పార్టీ ముఖ్య నేతలకు తగ్గేదేలే అంటూ కూటమి టార్గెట్‌గా కామెంట్స్ చేస్తూనే ఉన్నారు. ఇంతలోనే మాజీమంత్రి అంబటి రాంబాబు నోరు జారడం..ఆయన ఇంటిపై దాడి, వెంటనే అంబటి అరెస్ట్ ఇలా అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయ్. ఈ పరిస్థితుల్లో ఎలా రియాక్ట్ కావాలో..కూటమి పెద్దలకు అర్థం కాని పరిస్థితి. కాస్త టైమ్ తీసుకుని అన్ని విషయాలను గమనించిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ అటాక్ మోడ్‌లోకి దిగిపోయారు.ఇదే టైమ్‌లో అధికార కూటమి పార్టీల మధ్య సరికొత్త ఐక్యతకు రూట్ వేశారు. వైసీపీ విమర్శలు, సిట్ రిపోర్ట్, వైసీపీ నేతల ఇళ్లపై దాడి..ఇలాంటి అంశాల మధ్య కాస్త డిఫెన్స్ పడ్డట్లు కనిపించిన టీడీపీ, జనసేన, బీజేపీలు ఎదురుదాడికి దిగాయి. తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వ్యవహారం భక్తుల సెంటిమెంట్‌కు సంబంధించిన అంశంగానే కాకుండా, రాజకీయ అస్తిత్వ పోరాటంగా మారింది. స్టార్టింగ్‌లో ఈ విషయంలో కొంత తడబడినట్లు కనిపించిన అధికార కూటమి..ఇప్పుడు ఫుల్ అలర్ట్ అయి వైసీపీ అలిగేషన్స్‌కు చెక్ పెట్టే ప్రయత్నం చేస్తోంది. ఏకంగా కూటమి పార్టీల ముఖ్యనేతల సమావేశం..చంద్రబాబు, పవన్, పీవీఎన్ మాధవ్ మీడియా బ్రీఫింగ్ చూసిన తర్వాత..కల్తీ నెయ్యి ఎపిసోడ్‌లో సీరియస్ యాక్షన్ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోందిసిట్ రిపోర్ట్, సుప్రీంకోర్టు వ్యాఖ్యలను అస్త్రాలుగా చేసుకుని వైసీపీ దూకుడు పెంచింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్షమాపణలు చెప్పాలంటూ వైసీపీ చేస్తున్న డిమాండ్లు ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకట్ట వేయాలని కూటమి రివర్స్ స్ట్రాటజీ ప్లే చేస్తోంది. కేవలం ప్రభుత్వపరంగానే కాకుండా, రాజకీయంగా కూడా గట్టి సమాధానం ఇవ్వకపోతే తప్పుడు సంకేతాలు వెళ్తాయని..ఉమ్మడిగా మీడియా ముందుకు రావడం కీలక మలుపుగా మారింది. వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు మూడు పార్టీల ప్రతినిధులతో కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేయడం కూడా వ్యూహంలో భాగమే అంటున్నారు.గ్రౌండ్ లెవల్‌లో ప్రజలకు కల్తీ జరిగిన తీరును, గత ప్రభుత్వ హయాంలో జరిగిన టెండర్ల ప్రక్రియను వివరించాలని డిసైడ్ అయ్యారట. సిట్ చెప్పిందేంటి..వైసీపీ చేసుకుంటున్న ప్రచారమేంటన్న దానిపై కూడా ప్రజలకు నేరుగా ఎక్స్‌ప్లెయిన్ చేయడంతో పాటు, సోషల్ మీడియాలో విపక్షాలు చేస్తున్న నెగటివ్ ప్రచారాన్ని మూడు పార్టీల ఐటీ విభాగాలు సమన్వయంతో తిప్పికొట్టాలని నిర్ణయం తీసుకున్నారట.సిట్ రిపోర్ట్‌పై వైసీపీ హడావుడి చేస్తోందని, వాళ్ల ప్రచారాన్ని అదే స్థాయితో తిప్పికొట్టేందుకు వ్యూహరచన సిద్ధం చేశారట. ప్రభుత్వం వాయిస్‌గా కంటే కూటమి నేతల గళం బలంగా వినిపిస్తేనే వైసీపీని దూకుడును కంట్రోల్ చేయొచ్చని భావిస్తున్నారట. కల్తీ నెయ్యి ఎపిసోడ్‌లో అసలు నిందితులను వదలొద్దని..స్ట్రిక్ట్ యాక్షన్ తీసుకునేలా ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నారట. ఈ అంశంలో కూటమి పార్టీల మధ్య కోఆర్డినేషన్ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నుంచి త్రీమెన్ కమిటీని ఏర్పాటు చేసి..సమన్వయంతో ముందుకెళ్లాలనే ఆలోచనకు వచ్చారట.మొదట మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్, కందుల దుర్గేశ్‌తో కమిటీ వేయాలని భావించారట. అయితే, ఈ నెల 11 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానుండటంతో మంత్రులు బిజీగా ఉంటారన్న ఉద్దేశంతో మూడు పార్టీల నుంచి ముగ్గురు కీలక నేతలతో కమిటీ ఏర్పాటు చేయాలని డిసైడ్ అయ్యారట. ఓవరాల్‌గా వైసీపీ దూకుడుకు బ్రేకులు వేసేలా..అటాక్ మోడ్‌లో వెళ్లాలనేది కూటమి పెద్దలు ఆలోచనగా చెబుతున్నారు. ఈ ఉమ్మడి పోరాటం కేవలం కల్తీ నెయ్యి అంశానికే పరిమితం కాకుండా, భవిష్యత్‌లో రాజకీయ అంశాలు, ఎన్నికల సమరం.. ఐక్య పోరాటానికి టర్నింగ్ పాయింట్‌గా మారే అవకాశం ఉంది.

# సాఫ్ట్ గా మాధవ్.. ఇక పెరిగేది ఎలా

**విశాఖపట్టణం :** దక్షిణాదిలో ఏపీలో మాత్రమే బీజేపీకి చెప్పుకోదగ్గ స్రెంథ్ లేదు. ఒంటరిగా పోటీ చేస్తే ఒక్క సీటు కూడా వచ్చే సీన్ లేదు. అందుకే కూటమిలో భాగంగా ఉంటూనే..నవ్యాంధ్రలో కమల వికాసం కోసం ఎత్తులు వేస్తున్నారు జాతీయ పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను నిర్వహించడం తప్ప.. గ్రామస్థాయి నుంచి పార్టీ నిర్మాణం కోసం, క్యాడర్ బలోపేతం కోసం అధ్యక్షుడిగా మాధవ్ కొత్తగా చేస్తున్నదేమి లేదన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అధ్యక్షుడు చేపడుతున్న కొద్దిపాటి యాక్టివిట ీకి కూడా పార్టీ నేతలు, ప్రజాప్రతినిధుల నుంచి కోఆపరేషన్ లేదని క్యాడర్ ఆవేదన వ్యక్తం చేస్తోంది. 2019లో ఒంటరిగా పోటీ చేసి ఓట్లు తెచ్చుకోవడం తప్ప..ఒక్క సీటు కూడా గెల్వలేకపోయింది బీజేపీ. 2024కు వచ్చే సరికి కూటమిగా జత కట్టి..అసెంబ్లీతో పాటు పార్లమెంట్ ఉభయ సభల్లో ఏపీ నుంచి ప్రాతినిధ్యం దక్కించుకుంది. కమలనాథులు. ఇప్పటికంటే ఇంకింత బలంగా..మరింత స్ట్రాంగ్‌గా నిలబడేందుకు సరికొత్త స్ట్రాటజీస్ ప్లే చేస్తున్నారు. అందుకే ఓ చేతిలో బీజేపీ జెండా..ఇంకో చేతిలో కూటమి అజెండాతో..కలిసి నడుద్దాం. పార్టీ కోసం కష్టపడుదామంటూ ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ పిలుస్తున్నారు. కానీ సీనియర్ లీడర్లలో మాత్రం ఆ దూకుడు కనిపించట్లేదట.అదే కూటమిలో భాగస్వామిగా ఉన్న టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలు దూసుకెళ్తున్న స్పీడుగా..కమలనాథులు ప్రజల్లోకి వెళ్లలేకపోతున్నారట. దీంతో ఏపీలో బీజేపీ మినహా మిగతా రాజకీయ పార్టీలన్నీ యాక్టీవ్‌గానే ఉన్నాయన్న చర్చ జరుగుతోంది. అధికార కూటమి కీలకంగా ఉన్న టీడీపీ..మళ్లీ పవర్‌లోకి రావాలని ఎత్తులు వేస్తున్న వైసీపీ..ఎక్కడా తగ్గట్లేదు. రేపే ఎలక్షన్స్ ఉన్నాయన్నట్లుగా ఆ రెండు పార్టీలు ఎప్పుడూ సూపర్ యాక్టీవ్‌గా ఉంటున్నాయి.జనసేన కూడా అటు పార్టీ నిర్మాణంలోనూ ఇటు పొలిటికల్‌గాను దూకుడు మీదుంది. చివరికి కాంగ్రెస్ పార్టీ కూడా ఏదొక హడావుడి చేస్తూనే ఉంటుంది. పార్టీకి క్యాడర్, లీడర్లు లేకపోయినా షర్మిల చేసే పొలిటికల్ కామెంట్స్ నిత్యం ప్రజల్లో చర్చనీయాంశం అవుతున్నాయి. కానీ ఏపీలో బీజేపీ మాత్రం అంత యాక్టీవ్‌గా కనిపించట్లేదన్న చర్చ ఉంది.ఏపీలో కూటమిలో భాగస్వామిగా ఉన్నా అటు ప్రభుత్వంలోనూ ఇటు పొలిటికల్ గాను పార్టీ యాక్టివిటీ చాలా తక్కువ. ఇక పార్టీ బలోపేతం కోసం, పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బలమైన ప్రయత్నాలేమి జరగడం లేదని కార్యకర్తలే చర్చించుకుంటున్న పరిస్థితి. దీనికి కారణం



బీజేపీ కీలక నేతలు సైలెంట్ మోడ్‌లో ఉండటమే అంటున్నారు.కేంద్రంలో అధికారంలో ఉంటూ..చాలా రాష్ట్రాల్లో పవర్‌లో కొనసాగుతూ..ఏపీ ప్రభుత్వంలో కీరోల్ ప్లే చేస్తున్నప్పటికీ..ఏపీలో మాత్రం ఆశించినంతగా కమలం లీడర్లు దూకుడు ప్రదర్శించడం లేదంటున్నారు. పక్కనే ఉన్న తెలంగాణలో బీజేపీ లీడర్లు అధికారంలోకి వచ్చేది తామేనని చెప్పుకుంటూ..అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్‌ను ఢీకొడుతూ ముందుకెళ్తుంటే..ఏపీ బీజేపీ లీడర్లు పార్టీని గాలికి వదిలేశారని క్యాడర్ బాణాలు ఎక్కుపెడుతోంది.ఏపీలో బీజేపీకి 12 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపీలు, ఇద్దరు రాజ్యసభ సభ్యులు, ఒక ఎమ్మెల్సీతో పాటు రాష్ట్ర ప్రభుత్వంలో ఒక మంత్రి ఉన్నారు. ఏపీ నుంచి గెలిచిన ముగ్గురు బీజేపీ ఎంపీల్లో భూపతిరాజు శ్రీనివాసవర్మ కేంద్రమంత్రిగా ఉన్నారు. వీరికి తోడు పార్టీలో సీనియర్ నేతలు ఉన్నారు. వీరెవరూ పార్టీ బలోపేతం కోసం ప్రత్యేక చొరవ చూపట్లేదని కార్యకర్తలే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కేంద్రం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేలా ఎలాంటి యాక్టీవిటీ చేపట్టకపోవడంతో పాటు..పొలిటికల్ ఇష్యూస్‌పై కూడా ఒక్కరూ నోరెత్తకపోవడం చర్చనీయాంశంగా మారింది. లీడర్లే సైలెంట్ మోడ్‌లో ఉండటంతో ఏపీ బీజేపీపై ప్రజల్లో చర్చకే ఆస్కారం లేకుండా పోయిందంటున్నారు. అధ్యక్షుడిగా మాధవ్ ఉన్నప్పటికీ ఆయన వాయిస్ పెద్దగా ప్రజలోకి వెళ్లడం లేదనేది రాజకీయ వర్గాల్లో చర్చ.ఇలాంటి పరిస్థితుల్లో మెల్లగా పార్టీని బలోపేతం చేసుకుంటూ పోతే చట్టసభల్లో తమ ప్రాతినిధ్యాన్ని ఇంకా పెంచుకునే అవకాశం ఉంటుంది. కానీ ఆ దిశగా ఏపీ బీజేపీ నేతలు చేస్తున్న ప్రయత్నాలేమి లేవంటున్నారు కార్యకర్తలు. త్వరలోనే స్థానిక, మున్సిపోల్స్ ఎన్నికలు రాబోతున్నాయి. స్థానిక, పురపోరు కోసం పార్టీని సన్నద్ధం చేసేందుకు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ద్వితీయ శ్రేణి నేతలు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారుఅధికారంతో సంబంధం లేకుండా పార్టీ కోసం పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలు..నేతలు..ఏపీ బీజేపీ నేతల తీరుపై తీవ్ర అసహనంతో ఉన్న పరిస్థితి. కూటమిలో టీడీపీ, జనసేన తమ పార్టీలను మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు వేస్తుంటే బీజేపీ లీడర్లు మాత్రం పార్టీని పట్టించుకోవడమే మానేశారన్న విమర్శలు కమలం పార్టీలో కాక పుట్టిస్తున్నాయి.

# టీడీపీలో ఫైర్ బ్రాండ్ మహిళా లీడర్లు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ విజయ పరంపరకు మహిళా నేతలు నేడు అసలైన పిల్లర్లుగా నిలుస్తున్నారు. ముఖ్యంగా రెడ్డప్పగారి మాధవీరెడ్డి, మంత్రి సవిత, హోంమంత్రి వంగలపూడి అనిత, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, మంత్రి సంధ్యారాణి వంటి నేతలు నేడు అసెంబ్లీలోనూ, బయటా తమ గళాన్ని వినిపిస్తూ ప్రత్యర్థులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. వీరిలో కొందరు రాజకీయ వారసత్వంతో వచ్చినా, మరికొందరు సామాన్యులుగా రాజకీయాల్లోకి వచ్చినా.. తమదైన శైలిలో అరాచక శక్తులపై పోరాడుతూ పార్టీలో తిరుగులేని స్థానాన్ని సంపాదించుకున్నారు.రాయలసీమ గడ్డపై భూమా అఖిలప్రియ, గౌరు చరిత రెడ్డి వంటి వారు చూపుతున్న తెగువ రాజకీయాన్ని మరో స్థాయికి తీసుకువెళ్లింది. అరాచక పార్టీగా ముద్రపడిన వైసీపీ నాయకుల బెదిరింపులకు వెరవకుండా, క్షేత్రస్థాయిలో ప్రజలకు అండగా నిలవడంలో వీరు ముందుంటున్నారు. అలాగే గౌతు శిరీష, యువ నేత బండారు శ్రావణి శ్రీ వంటి వారు తమ వాగ్ధాటితో, కార్యదక్షతతో మెరుస్తున్నారు. వీరంతా



కేవలం పదవుల కోసం కాకుండా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్న తీరు టీడీపీని మహిళా పక్షపాత పార్టీగా గట్టిగా నిలబెట్టింది. గత ప్రభుత్వ హయాంలో వీరు ఎదుర్కొన్న వేధింపులు, పెట్టిన అక్రమ కేసులు వీరిని మరింతగా రాటుదేల్చాయే తప్ప ఎక్కడా వెనక్కి తగ్గించలేకపోయాయి. చంద్రబాబు నాయుడు దూరదృష్టితో టీడీపీలో మహిళలకు లభిస్తున్న ప్రాధాన్యత నేడు ఫలితాలను ఇస్తోంది. నారీ శక్తి ని కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా, నిర్ణయాధికారాల్లో భాగస్వాములను చేయడం వల్లే వీరు స్వతంత్రంగా , ధైర్యంగా తమ నిర్ణయాలను వెల్లడించగలుగుతున్నారు. ఈ ఫైర్ బ్రాండ్ మహిళా నేతలు చూపిస్తున్న చురుకుదనం సోషల్ మీడియాలో సైతం సెన్సేషన్ సృష్టిస్తోంది. తమ మీద దాడి జరిగినా, వ్యక్తిత్వ హననానికి పాల్పడినా.. రెట్టింపు వేగంతో కౌంటర్ ఇస్తూ ప్రత్యర్థి పార్టీలకు చుక్కలు చూపిస్తున్నారు.ఏపీ రాజకీయాల్లో ఈ మహిళా నేతలు ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తున్నారు. వీరంతా రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి ఎదుగుతారనడంలో ఎలాంటి సందేహం లేదు. టీడీపీ బలోపేతానికి వీరు చేస్తున్న కృషి, పార్టీకి ఇస్తున్న నైతిక బలం వెలకట్టలేనిది. ధైర్యానికి నిలువుటద్దంలా నిలుస్తూ, ప్రజాసేవలో దూసుకుపోతున్న ఈ మహిళా మణులు తెలుగు జాతి గర్వించదగ్గ నాయకురాళ్లుగా గుర్తింపు పొందుతున్నారు. అరాచకంపై వీరు సాగిస్తున్న ఈ ధర్మ యుద్ధం రాష్ట్ర ప్రగతికి , మహిళా సాధికారతకు ఒక గొప్ప నిదర్శనం.

## మాటల్లేవా....

**గుంటూరు :** తెలుగు సినిమా ఇండస్ట్రీలో పవన్ కళ్యాణ్ కి చాలా మంచి క్రేజ్ అయితే ఉంది. ఆయన నుంచి వచ్చిన ప్రతి సినిమాలో ఏదో ఒక వైవిధ్యమైతే ఉంటుంది. ప్రతి ప్రేక్షకుడిని థియేటర్ కి రప్పించడం ఆయన కీలకపాత్ర వహిస్తూ ఉంటాడు?అలాంటి పవన్ కళ్యాణ్ నుంచి వచ్చే ప్రతి సినిమా ప్రేక్షకులను మెప్పిస్తుంది. తన అభిమానులు సైతం అతని సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటారు. గత సంవత్సరం ఓజీ సినిమాతో సూపర్ సక్సెస్ ని సాధించిన ఆయన ఈ సంవత్సరం 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాతో మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు? ఈ సినిమా ఎలా ఉండబోతుంది అనేది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ అటు పాలిటిక్స్ లో బిజీగా ఉంటూనే సినిమాలను చేస్తూనే తన అభిమానులను అలరించే ప్రయత్నం చేస్తున్నాడు?ఇక ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఇండస్ట్రీలో ఉన్న కొంతమంది నటులతో మాట్లాడటం లేదనే వార్తలు వైరలవుతున్నాయి. బేసిగ్గా పవన్ కళ్యాణ్ ఎవరితో గొడవ పెట్టుకోడు. ప్రొఫెషన్ పరంగా మాత్రం ఆయన ఎవరి పని వాళ్ళు చేసుకుంటే బాగుంటుందనే ఆలోచనలో ఉంటాడు.ఇలాంటి నటుడు తన క్లోజ్ ఫ్రెండ్ అయిన అలీ వైసీపీ పార్టీలోకి వెళ్లి పవన్ కళ్యాణ్ దూషిస్తూ కొన్ని మాటలు మాట్లాడడంతో ప్రస్తుతం ఇప్పటికీ అతనితో పవన్ కళ్యాణ్ మాట్లాడడం లేదట. ఒకవేళ అలీ కనక పవన్ కళ్యాణ్ తోనే ఉండుంటే ఇప్పుడు అలీ చాలా మంచి పొజిషన్లో ఉండేవాడు. పాలిటిక్స్ లో కూడా తను రాణించే అవకాశమైతే ఉండేది.కానీ అలా కాకుండా వైసీపీ పార్టీ లోకి వెళ్లి తప్పు పని చేశారని చాలామంది అతన్ని విమర్శిస్తున్నారు. ఇక ఏది ఏమైనా కూడా పవన్ కళ్యాణ్ కి అత్యంత ఆత్మీయుడైన అలీ వేరే పార్టీలో చేరడాన్ని పవన్ కళ్యాణ్ జీర్ణించుకోలేకపోయాడు.

## జగ్గంపేట ఎన్ బహెచ్ ఆర్ పి ఫారం జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ శిక్షణ కార్యక్రమం




**పోలవరం జిల్లాబి లోకేష్ ప్రజా జ్యోతి09/02/26 :** కాకినాడ జిల్లా జగ్గంపేట లో ఎన్ హెచ్ ఆర్ పి ఫారం జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ బ్రాంచ్ కార్యాలయం జగ్గంపేట నందు వలీ ఖాన్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించుట జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్.హెచ్.ఆర్. పి ఫోరం సీఈవో చైర్మన్ తూము రామచంద్ర నాయుడు నేషనల్ ఎగ్జిక్యూటివ్ బోర్డు డైరెక్టర్ మాధవి లత హాజరయ్యారు ,ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఎన్ హెచ్ ఆర్ పి ఫారం లో జాయిన్ అయిన ప్రతి సభ్యులు ట్రైనింగ్ పొందవలసి ఉంటుంది అందులో భాగంగా ప్రతి ఒక్కరికి శిక్షణా తరగతులు నిర్వహించి శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ సంస్థ ద్వారా జారీ చేయబడుతుంది ఈ శిక్షణా తరగతులలో చట్టాలపై అవగాహన ప్రస్తుతం సమాజంలో జరుగుతున్నటువంటి అనేక మోసాల పట్ల మానవ హక్కులు ఉల్లంఘన పై తీసుకోవలసిన చర్యలు సమస్యలపై సంబంధిత అధికారులకు ఏ విధంగా ఫిర్యాదులు సమర్పించాలి అనే విషయాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది శిక్షణానంతరం హాజరైన సభ్యులు ప్రతి ఒక్కరికి సంస్థ సీఈవో చైర్మన్ తూము రామచంద్ర నాయుడు ఎగ్జిక్యూటివ్ బోర్డ్ డైరెక్టర్ మాధవి లత చేతుల మీదుగా శిక్షణ పత్రాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దూరప్రాంతాల నుంచి శిక్షణ పొందాలని ఆలోచనతో వచ్చిన వారికి శిక్షణ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి ముఖ్య అతిథులు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నేషనల్ కమిటీ నుండి సభ్యులు జిల్లాస్థాయి ప్రెసిడెంట్లు వైస్ ప్రెసిడెంట్ కాకినాడ జిల్లా సెక్రటరీ రాఘవ ఇతర సభ్యులు బెంగళూరు అనంతపురం పశ్చిమగోదావరి విశాఖపట్నం కోనసీమ పోలవరం జిల్లాల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల నుండి రాష్ట్ర స్థాయి నుండి మండల స్థాయి వరకు ఉన్నటువంటి సభ్యులందరూ పాల్గొనుట జరిగింది

## ఏపీఓకు సమ్మె నోటీసు అందజేసిన ఫీల్డ్ అసిస్టెంట్లు

### దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా విధుల బహిష్కరణకు సిద్ధం



**ఎటపాక, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి):** చీకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా చేపట్టనున్న సార్వత్రిక సమ్మెకు ఎటపాక మండల ఫీల్డ్ అసిస్టెంట్లు మద్దతు ప్రకటించారు.ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో ఏపీఓ రాఘవయ్యను కలిసి సమ్మె నోటీసును ఫీల్డ్ అసిస్టెంట్ల బృందం అధికారికంగా అందజేసింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,తమ చిరకాలంగా పెండింగ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.డిమాండ్లు నెరవేర్చకపోతే మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పనులను నిలిపివేసి సమ్మెలో పాల్గొంటామని స్పష్టం చేశారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు పూర్తిస్థాయి ఉద్యోగ భద్రత కల్పించాలి.పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలి.విధి నిర్వహణలో ప్రమాదాలు జరిగినప్పుడు ఆదుకునేలా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి.యాప్ సర్వేల పేరుతో మోపుతున్న అదనపు పనిభారాన్ని తగ్గించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల నాయకులు కుంజా బాలరాజు,దుర్గారావు,రమణయ్య, శ్రీను,గోవిందుతో పాటు మహిళా ప్రతినిధులు ఐ. పద్మ, సీతారామమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ డైలీ వేజెస్ పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలి

### భవిష్యత్తులో జీతాలు సమయానికి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ




**మదనపల్లె ఫిబ్రవరి 09 ప్రజా జ్యోతి :** మదనపల్లె మున్సిపాలిటీ, పుంగనూరు మున్సిపాలిటీలో పెండింగ్లో ఉన్న డైలీ వేజెస్ పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ ముభారక్, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల డిమాండ్ చేశారు.ఆ మేరకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని, భవిష్యత్తులో సకాలంలో వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపి, జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లి మున్సిపాలిటీలో 2025 ఏప్రిల్ నెలలో డిసెంబర్ 2026 లో జనవరి నెలలకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.పుంగనురు మున్సిపల్ డైలీ వేజెస్ పారిశుద్ధ్య కార్మికులకు ఆరు నెలలుగా వేతనాలు చెల్లించక పోవడంతో కార్మికులు కుటుంబ పోషణ ఇబ్బందికరంగా మారిందని సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి వేతనాలు చెల్లించాలని కోరారు రోజూ పట్టణ శుభ్రత కోసం పనిచేస్తున్న కార్మికులకు నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడం మానవ హక్కుల ఉల్లంఘననే అన్నారు.పారిశుద్ధ్య కార్మికులు వేతనాలపై ఆధారపడి కుటుంబాలను పోషిస్తున్నారని,అద్దెలు, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు తీరక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఇంద్రాణి, డైలీ వేజెస్ పారిశుద్ధ్య కార్మికులు అన్నపూర్ణ, శ్రీదేవి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు

## లోన్ కట్టలేదని వేధిస్తే బ్యాంకులకు శిక్ష తప్పదు

# సుప్రీంకోర్టు వార్నింగ్.

**లోకేష్ పోలవరం జిల్లా ప్రజా జ్యోతి 09/02/26 :** న్యూఢిల్లీ : చాలా మంది బ్యాంకుల్లో టలేదాఊ ఫైనాన్స్ యాప్ లలో లోన్ తీసుకున్నప్పుడు, వాయిదాలు (జువీ×ం) కట్టడం ఆలస్యమైతే రికవరీ ఏజెంట్లు ఇంటికి వచ్చి గొడవ చేయడం, ఫోన్లలో బూతులు తిట్టడం టలేదాఊ బంధువులకు ఫోన్ చేసి పరువు తీయడం వంటివి చేస్తుంటారు.తాజా తీర్పులి: అప్పు కట్టలేదని ఎవరినీ మానసికంగా వేధించకూడదు. రికవరీ ఏజెంట్లు గూండాల్లా ప్రవర్తిస్తే ఆ బ్యాంక్ లైసెన్స్ రద్దు చేసే అధికారం ఉందని కోర్టు హెచ్చరించింది.మీ హక్కులి: రికవరీ ఏజెంట్ ఉదయం 8 గంటల ముందు, రాత్రి 7 గంటల తర్వాత ఫోన్ చేయకూడదు. మీ అనుమతి లేకుండా ఇంటికి రాకూడదు.ఏం చేయాలి?: ఎవరైనా వేధిస్తే భయపడకుండా వారి మాటలను రికార్డ్ చేసి పోలీసులకు టలేదాఊ నేరుగా =దీ× వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయవచ్చు. జజానియర్ అడ్వకేట్స్ కోసంలి: ?ఈ తీర్పు =ight to Privacy (Article 21) మరియు =BI Fair Practices Code ఆధారంగా ఇవ్వబడింది.లీగల్ పాయింట్: బ్యాంకులు తమ రికవరీ ప్రక్రియను అవుట్ సోర్స్ చేసినంత మాత్రాన, ఏజెంట్లు చేసే అక్రమాలకు బ్యాంకులు బాధ్యత వహించనక్కర్లేదని అనడం కుదరదు (Vicarious Liability).లిదీచీూ సెక్షన్లు: ఏజెంట్లు బూతులు తిడితే దీచీూ Section 296 (Obscene acts), బెదిరిస్తే Section 351 (Criminal Intimidation) కింద కేసులు నమోదు చేయవచ్చు.కోర్టు వ్యాఖ్య: "అప్పు తీసుకోవడం నేరం కాదు, అది ఒక ఒప్పందం మాత్రమే. రికవరీ అనేది చట్టబద్ధమైన పద్ధతిలో జరగాలి తప్ప భయపెట్టి కాదు."


**ముఖ్యమైన జడ్జిమెంట్:** (Landmark Judgmeౌ – ఫిబ్రవరి 3వ తారీకు, 2026), ?కేసు పేరు: శాంతి ప్రసాద్ వర్సెస్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఱ అన్ ఆర్, కేసు నెంబర్: సివిల్ అప్పీల్ చీశీ. 1045/2026, తేదీ: 3 ఫిబ్రవరి, 2026, కోర్టు: గౌరవ సుప్రీంకోర్టు (బెంచ్ ఆఫ్ జస్టిస్ విక్రమ్ నాథ్ అండ్ జస్టిస్ ఖ.ఎ. విశ్వనాథన్), ?తీర్పు సారాంశం : రికవరీ ఏజెంట్లు బాధితుడి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగిస్తే, అది ప్రాథమిక హక్కుల ఉల్లంఘనే అవుతుంది. బ్యాంకులు తమ ఏజెంట్లకు క్రమశిక్షణ నేర్పాలి. లేని పక్షంలో భారీ జరిమానాలు విధిస్తాం అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.వేధింపులకు గురైన పిటిషనర్ కు 5,00,000 లక్షల పరిహారం చెల్లించాలని బ్యాంకుని ఆదేశించింది.

## రైట్... రైట్ గంజాయ్ .

# యువత కు మంచి ఎంజాయ్.

### ఈజీ మనీ కి అలవాటుపడుతున్న కొంతమంది యువతీ, యువకులు.

**స్పెషల్ బ్యూరో నూకేష్.:** ఏజెన్సీ ప్రాంతాలకు వెళ్లడం గంజాయి పేకట్లను బ్యాగుల్లో పెట్టుకోవడం సిటీలకు వెళ్ళి సరఫరా చేయడం అంతే ఈజీ గా ఒక్కోక్క ట్రిప్ కు లక్షలాది రూపాయలు మిగులుతుండడంతో కొంత మంది యువతీ, యువకులు గంజాయి రవాణా బాట పడుతున్నారు. హైదరాబాధ్ , బెంగుళూరు లాంటి మహా నగరాలలో మంచి ఉద్యోగాల్లో స్థిరపడిన వారు సైతం ప్రస్తుతం ఉద్యోగాలు మాని గంజాయి రవాణా బాట పడుతుండం విశేషం.ఏజెన్సీ ప్రాంతాలకు దగ్గరగా ఉన్న నర్సీపట్నం , పాడేరు, ఎస్ కోట ప్రాంతాల్లో ఇళ్ళు అద్దెకు తీసుకుని తమ గంజాయి రవాణా కార్యక్రమాలు జోరుగా సాగిస్తున్నారు. గంజాయి లో మూడు రకాలున్నా శీలావతి రకానికి మంచి డిమాండ్ ఉండడంతో ఆ రకానికే ప్రాధాన్యత ఇస్తూ రావాణా సాగిస్తున్నారు.ఇక్కడ కేజీ 2000 కొన్న గంజాయి సిటీ కి తీసుకెళ్ళి సరఫరా చేస్తే అదే



కేజీ కి 3 లక్షల రూపాయలు వస్తుండటంతో కొంత మంది గిరిజనులతో జత కూడి మైదాన ప్రాంతానికి చెందిన వారు గంజాయి రవాణా బాట పడుతున్నారు. కొంతమంది వ్యాపారులు పెట్టుబడి తామే సమకూర్చి, కేజీ గంజాయి పేకెట్ తమ వద్దకు తీసుకెళ్ళి ఇస్తే పేకెట్ కు 10 వేలు ఇస్తున్నారు.దీంతో చాలా మంది యువతీ యువకులు ఈ తరహాలో రోజుకు 5 కేజీలు వరకు ప్యాకెట్లు సరఫరా చేస్తూ రోజుకు 50 వేల రూపాయలు సంపాదిస్తున్నారు.గంజాయి రవాణా నేరమని తెలిసినా ఈజీ గా మనీ వస్తుండటంతో అదే బాటలో పయనిస్తున్నారు.ఎక్సైజ్ అధికారులు ,పోలీస్ అధికారులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి కొంతమంది ని పట్టుకుంటున్నా, ఇంకా ఎంతో మంది గంజాయి రవాణాలో కొత్త మార్గాలు ఎంచుకుంటూ అధికారుల కళ్ళు కప్పి సరఫరా చేస్తున్నారు.దీంతో పోలీస్ ఉన్నతాధికారులు సీరియస్ గా తీసుకుని గంజాయి అక్రమ రవాణాదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు.వారిపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తున్నారు.ఎక్కడక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచుతున్నారు.దీంతో మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అందరూ భావిస్తున్నారు. యువత మంచిగా చదువుకొని మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని, ఇలాంటి ఈజీ మనీ కోసం తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## వేలేరుపాడు ఉపాధి హామీ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిపిఐ నాయకుల నిరసన

**వేలేరుపాడు: 09 ఫిబ్రవరి వేలేరుపాడు:జనం రిపోర్టర్ (శివరామ్) :** గత 20 సంవత్సరాలుగా గ్రామీణ పేదలకు ఎంతో కొంత ఉపయోగపడుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడంపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి కే యం యు) మండల కార్యదర్శి మడివి కామయ్య ప్రభుత్వ చర్యను తీవ్రంగా విమర్శించారు.సోమవారం నాడు వేలేరుపాడు ఉపాధి హామీ ఏపీవో కార్యాలయం వద్ద బికేఎంయు సిపిఐ నాయకులు నిరసన తెలిపి, ఏపీఓకు ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. బి కే యం యు, సిపిఐ, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు రాష్ట్ర సమితుల పిలుపులో భాగంగా గ్రామీణ పేదల ఉపాధికి నష్టం చేకూర్చే వికసిత్ భారత్ జి రాం జి పథకాన్ని రద్దు చేయాలని కోరుతూ వేలేరుపాడు లో బికేఎంయు సిపిఐ నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ సందర్భంగా కారం దారయ్య మడివి కామయ్య మాట్లాడుతూ



జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కొనసాగిస్తూ, కుటుంబానికి సంవత్సరానికి 200 రోజులు పని కల్పించి, రోజు కూలి 800 రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. వ్యవసాయ పనులు లేని సమయంలో గ్రామీణ పేదలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా నివారించుటకు ఉపయోగపడుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా ఈనెల 11 నుండి జరుగునున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, రాష్ట్రాలపై అధిక ఆర్థిక భారం పడుతున్న జీ రాం జీ పథకాన్ని రద్దు చేయాలని కోరుతూ తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు సన్నేపల్లి సాయిబాబు సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్ నాయకులు పిట్టా వీరయ్య బంధం అర్జున్ కురిమెళ్ళ వెంకటేశ్వరరావు బంధం నాగేశ్వరావు కంగాల గంగరాజు పండా హుస్సేన్ మచ్చ చంద్రావు సోడే ప్రసాద్ సోడే సత్తిబాబు మడకం విజయ్ కుమార్ పిట్టా జయమ్మ రాజమ్మ పిట్టా దేశమ్మ జాన్ బాబు పెడకం వెంకటేశ్వరావు మచ్చ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## పి.ఆర్.కమీషన్ ను నియమించాలి

### యుటియఫ్



**ఫిబ్రవరి 09 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు ప్రతినిధి ) :** సమస్యల పరిష్కారానికై ముఖ్య మంత్రి కి పోస్ట్ కార్డు రాసిన ఉపాధ్యాయులు ఉద్యోగ ఉపాధ్యాయులకు జీతభత్యాలను నిర్ణయించే పన్నెండవ పి.ఆర్.సి.కమీషన్ కు చైర్మన్ నియమించాలని యుటియఫ్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నాడు యుటియఫ్ ఎమ్మిగనూరు మండలం(రూరల్) శాఖ అధ్యక్షుడు అరేకంటి భాస్కర్ , గురుస్వామి ఆధ్వర్యంలో మండల పరిధిలోని సిరాలదొడ్డి పార్లపల్లి,గువ్వలదొడ్డి,కలుగొట్ల గ్రామాల పాఠశాలలోని ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో ఉద్యోగ ఉపాధ్యాయ ఆర్థిక విషయాలకు సంబంధించిన డిమాండ్లతో కూడిన పోస్ట్ కార్డులను ముఖ్య మంత్రి గారికి రాశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఏ.భాస్కర్, ప్రధానకార్యదర్శి గురుస్వామి మాట్లాడుతు ఉద్యోగుల ఆర్థిక సమస్యల పట్ల దృష్టి సారించాలని పోస్ట్ కార్డ్ నందు ఉన్న డిమాండ్లను వివరించారు

**డిమాండ్స్:**

1.పి.ఆర్.సి.కమీషన్ చైర్మన్ ను వెంటనే నియమించాలి.
2.మధ్యంతర భృతిని 29% ప్రకటించాలి.
3.ఉద్యోగుల పెన్షనర్ల బకాయిల చెల్లింపు లకై రూట్ మ్యాప్ ప్రకటించాలి
4.సి.పి.యస్.రద్దుచేయాలి.
మెమో 57 ప్రకారం 2004 కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి.
5.హెల్త్ కార్డుల, మెడికల్ బిల్స్ సమస్యలు వెంటనే పరిష్కారించాలి.
రానున్న బడ్జెట్ సమావేశాలలో పై సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేయడమైనది.
కార్యక్రమం లో యుటియఫ్ సీనియర్ నాయకులు జ్ఞనప్రకాష్ మండల కార్యదర్శి రాజన్న, బాబు, ఉపాధ్యాయులు నరసప్ప సంధ్య,షకీల,నరసప్ప, ఖడ్గమ్ రాజు, చంద్ర తదితరులు పాల్గొనడం జరిగినది.

## కీటక జనిత వ్యాధులపై నిఘా ఉంచాలి

### సబ్ యూనిట్ అధికారి జి. జయరామయ్య




**లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 09 ప్రజా జ్యోతి :** సీజనల్ (కాలానుగుణ )వ్యాధులపై ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో నిఘా ఉంచాలని లక్కిరెడ్డి పల్లి మలేరియా సబ్ యూనిట్ అధికారి జి.జయరామయ్య అన్నారు. సోమవారం స్థానిక సి. హెచ్. సి లో లక్కిరెడ్డి పల్లి మలేరియా సబ్ యూనిట్ పరిధిలో గల 06 పి. హెచ్. సి ల హెల్త్ అసిస్టెంట్ లతో సీసనల్ వ్యాధుల నియంత్రణ పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి జి. జయరామయ్య మాట్లాడుచు పురుష ఆరోగకార్యకర్తలు ప్రతీ రోజు తమకు కేటాయించిన గ్రామాలను సందర్శించి లార్వా మరియు జ్వరాల సర్వే లను నిర్దేశించిన ఫార్మేట్ ప్రకారం నిర్వహించాలని, జ్వరపు కేసులను గుర్తించి వారి నుండి రక్త నమూనాలను సేకరించాలని, రోగి పరిస్థితిని బట్టి రెఫెర్ చేయాలని, అనుమానిత జ్వరపీడితులనుండి కూడా సాంపిల్స్ సేకరించి పి.హెచ్. సి లోని ల్యాబ్కు కు పంపాలని మరియు పైపు లైన్ లీకేజిలను గుర్తించి పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లాలని, మరమ్మత్తులు చేయించాలని అన్నారు. గ్రామాల్లోకి అపరిశుభ్ర పారిశుధ్య వాతావరణం ఉంటే అనగా డ్రైనేజ్ బ్లాక్, దిబ్బలు, ట్యాంక్ క్లీనింగ్ వంటివి కూడా అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉంది కావున అటువంటి పరిస్థితి ఉంటే పంచాయతీ రాజ్ శాఖ వారి నోటీస్ కు తీసుకు పోవాలి. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కోసం లైన్ డిపార్ట్మెంట్ల యొక్క సహాయం తీసుకొని ఔటబ్రేక్స్ రాకుండా చేయవలసిన భాధ్యత మనందరి పైన ఉందని చేసిన పనికి డాకుమెంటేషన్ ఉంచుకోవాలని తెలిపారు. డెంగీ, మలేరియా పాజిటివ్ కేసులు వస్తే రెస్పాన్స్ టీమ్ సిద్ధంగా ఉండాలని హెచ్చరిక చేశారు.ఫ్రైడే డ్రైడే నిక్కచ్చిగా అమలు చెయాలని సూచనలు చేశారు. అనంతరం రికార్డులు పరిశీలించి హెల్త్ అసిస్టెంట్ లకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

# ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ,ఎమ్మెల్సీ హరిప్రసాద్‌ను కలిసిన ఎటపాక జనసేన నాయకులు

**పోలవరం నిర్వాసితుల సమస్యలపై నేతల దృష్టికి వినతి**

**41.5 కాంటూర్‌లో మునిగిన గ్రామాల చేర్పుపై జాప్యం ప్రస్తావన**

**మండలం మొత్తాన్ని 41.5 కాంటూర్‌లో చేర్చాలని డిమాండ్**

**అధ్వాన్న రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**

**మండల కేంద్రంలో నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణంపై వినతి**



**ఎటపాక, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలానికి చెందిన జనసేన పార్టీ నాయకులు ఆదివారం రాజమండ్రి లోని పార్టీ కార్యాలయంలో జనసేన ఎమ్మెల్సీ, పార్టీ వ్యవహారాల కమిటీ అధ్యక్షులు హరిప్రసాద్‌ను, అలాగే రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎటపాక మండల జనసేన పార్టీ అధ్యక్షులు మారాసు గంగాధర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. అలాగే మండలంలో నెలకొన్న పలు కీలక సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. పోలవరం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులుగా మారిన గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రత్యేకంగా వివరించారు. ఎటపాక మండలంలో 40 అడుగులకే పూర్తిస్థాయిలో మునిగిపోయే గ్రామాలను 41.5 కాంటూర్‌లో చేర్చడంలో జరుగుతున్న జాప్యాన్ని ప్రస్తావిస్తూ, మండలం మొత్తాన్ని ఏకతాటిపై తీసుకొని వెంటనే 41.5 కాంటూర్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే ఎటపాక మండలంలోని అధ్వాన్న స్థితిలో ఉన్న రోడ్లను అభివృద్ధి చేయాలని, ఎటపాక మండల కేంద్రంలో నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ అన్ని సమస్యలను జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన హరిప్రసాద్, బత్తుల బలరామ కృష్ణలు 10 రోజుల్లోనే జనసేన పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేస్తామని, అక్కడ ఈ సమస్యలన్నింటినీ పవన్ కళ్యాణ్ తో చర్చించి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. త్వరలోనే పవన్ కళ్యాణ్ తో నేరుగా సమస్యలు వివరించే అవకాశం కల్పిస్తామని తెలిపారు. అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన పార్టీ సిద్ధంగా ఉండాలని, పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యూత్ ప్రెసిడెంట్ కొమ్ము వెంకట్, ఉపాధ్యక్షులు గోవింద వెంకట్, వి.ఆర్.పురం మండల అధ్యక్షులు మొలకల సాయి కృష్ణ, తిరుపతయ్య, సీతాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు కొట్టే కృష్ణ, అంజన్ రావు, సూదిపాక రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇటీవల అగ్ని ప్రమాదానికి గురైన వారికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి గారు చేయూత



**పోలవరం జిల్లా:09 ఫిబ్రవరి మారేడుమిల్లి మండలం : రిపోర్టర్ బి లోకేష్ :** పోలవరం జిల్లా రంపచోడవరశీ నియోజకవర్గం మారేడుమిల్లి మండలం సున్నంపాడు పంచాయతీ రామన్నవలస గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సుంద్రు బంగారయ్య గారి వారి ఇల్లు ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోయింది, ఈరోజు వారి ఇంటి వద్దకు వెళ్లి బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు,బియ్యం, వంటసామాగ్రి, ఇంటి సామాగ్రి అయినటువంటి ఇంటి పైకప్పు రేకులు, ఆర్థిక సహాయం అందజేసి వారికి అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చిన గౌరవ మాజీ ఎమ్మెల్యే మరియు రంపచోడవరం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి గారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సత్తి సత్యనారాయణ రెడ్డి గారు, ఎంపీపీ సార్ల లలిత కుమారి గారు, వైస్ ఎంపీపీ లక్కకొండ రవికుమార్ గారు, ఎంపీటీసీ మడకం అనిల్ గారు, చదల కృష్ణారెడ్డి గారు,కోఆప్షన్ సభ్యులు గురుకు ధర్మరాజు గారు, నియోజవర్గ బిసి సెల్ అధ్యక్షులు గంగరాజు గారు, ఆర్టి ఐ అధ్యక్షులు గొర్ల అనిల్ కుమార్ గారు, మండల యూత్ సునీల్ గారు, మండల బూత్ కన్వీనర్ సుబ్బారెడ్డి గారు, బన్ను గారు, దూడ స్మిత్ గారు, వలల అబ్బులు గారు, చదల అరుణ గారు, మడి రమణ గారు, శంకరమ్మ గారు, సుమలత గారు తదితరులు పాల్గొన్నారు.

# కె వి కే బనవాసిలో పంటల వైవిధ్యీకరణ పథకం కింద శిక్షణా కార్యక్రమం

– డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి




**ఎమ్మిగనూరు ఫిబ్రవరి 09(ప్రజాజ్యోతి ):** అఖిలభారత సమన్వయ పంటల వైవిధ్యీకరణ పథకం కింద ఆర్.ఏ.ఆర్.ఎస్., మారుటేరు వారి ఆధ్వర్యంలో కర్నూలు జిల్లాలో మొక్కజొన్న, మినుము మరియు సోయా చిక్కుడు పంటలను రైతులకు ప్రతి పంటకు 25 ఎకరాల చొప్పున అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి లో పంటల వైవిధ్యీకరణపై శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆర్ఏఆర్ఎస్ మారుటేరు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి. సహదేవ రెడ్డి మాట్లాడుతూ, వరి పంటకు వినియోగించే నీటితోనే రెండు నుంచి మూడు ఆరుతడి పంటలను సాగు చేయవచ్చని, దీని ద్వారా నీటి పొదుపుతో పాటు సాగు ఖర్చులు తగ్గి అధిక నికర ఆదాయాలు సాధించే అవకాశం ఉందని వివరించారు. ఆస్పరి మండలం పలకరబండ గ్రామంలో సాగు చేసిన సోయా చిక్కుడు పంటను పరిశీలించగా, కేడీఎస్--736 రకం పంట మంచి వృద్ధి సాధించి, ఒక్కో మొక్కకు సగటున 120 కాయలు రావడం గమనించామని తెలిపారు. ఈ పంట ద్వారా రైతులు సగటున 14 క్వింటాళ్ల దిగుబడి సాధించే అవకాశం ఉందన్నారు. ఎకరాకు సుమారు రూ.6,000 ఖర్చు కాగా, సుమారు రూ.50,000 వరకు నికర ఆదాయం పొందవచ్చని వివరించారు. ఎమ్మిగనూరు ఏడిఏ మహమ్మద్ ఖాద్రి మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో నత్రజని, భాస్వరం, పొటాష్ సమతుల్యంగా వినియోగించాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే మట్టి పరీక్షల ఆధారంగా ఎరువుల యాజమాన్యం చేపడితే దిగుబడులు మరింత పెరుగుతాయని సూచించారు. డ డి.ఏ.ఏ.టి.సి, కర్నూల్ శాస్త్రవేత్త డాక్టర్ వై. సతీష్ మాట్లాడుతూ ప్రతి పంటకు అవసరమైన ముఖ్య పోషకాలు, సూక్ష్మ పోషకాలు మరియు వాటి మోతాదులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ కె. రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ, వివిధ గ్రామాలలో అడ్వాంటా ప్యాక్ ఎలైట్--751 మొక్కజొన్న రకాన్ని రైతులకు అందజేశామని తెలిపారు. ఈ రకం ద్వారా ఎకరాకు సగటున 35 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి సాధించే అవకాశం ఉందన్నారు. అలాగే ఎల్‌బీజీ--904 మరియు వీబీఎన్--11 మినుము రకాలు సగటున 10 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడి నమోదు చేసినట్లు తెలిపారు. పంటల వైవిధ్యీకరణ మరియు పంట మార్పిడి పద్ధతులను రైతులు అనుసరిస్తే నేల సారం మెరుగుపడి, సాగు ప్రమాదాలు తగ్గి స్థిరమైన ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఈ పథకాన్ని కర్నూలు జిల్లాలో విజయవంతంగా అమలు చేసిన ఆర్.ఏ.ఆర్.ఎస్ మారుటేరు మరియు డాక్టర్ బి. సహదేవ రెడ్డి కి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. సహదేవ రెడ్డి, డాక్టర్ కె. రాఘవేంద్ర చౌదరి, ఎమ్మిగనూరు ఏడిఏ మహమ్మద్ ఖాద్రి, ఏవో శివశంకర్, డాక్టర్ వై.ఎస్. సతీష్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే బీవీ పంపిణీ చేశారు



**ఎమ్మిగనూరు ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి):** స్థానిక ఆర్ అండ్ బిగెస్ట్ హౌస్ లో ఎమ్మిగనూరు నియోజకవర్గంనికి 22 మంది బాధితులకు రూ. 6.09 లక్షలు విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని 188 మంది బాధితులు రూ.1.59 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందుకున్నారని ఎమ్మెల్యే బీవీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కర్ని చైర్మన్, మండల పార్టీల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని సమ్మె బుక్ లెట్స్ విడుదల.

సిఐటియు



**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి పిబ్రవరి =9 :** కోవెలకుంట్ల పట్టణంలో గ్రామపంచాయతీ పార్కు నందు సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మె బుక్ లెట్స్ విడుదల చేయడం జరిగిందిలి. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం సుధాకర్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం జరిగే సమ్మెలో అంగన్వాడీలు, ఆశ వర్కర్స్, గ్రామ పంచాయతీ కార్మికులు, స్వచ్ఛభారత్ కార్మికులు ,ఆటో కార్మికులు ,హమాలీలు, వ్యవసాయ కార్మికులు, బ్యాంకు ఉద్యోగులు, బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల పని చేసే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగిస్తున్న నాలుగు లేబర్ కోర్సును వెంటనే రద్దు చేయాలని జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించి బడ్జెట్ పెంచాలని స్కీం వర్కర్స్ కు ఇతర కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఈ సమ్మె నిర్వహించడం జరుగుతుంది ప్రభుత్వం తక్షణమే స్పందించాలని వారు కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు వెంకటలక్ష్మి, సిఐటియు నాయకులు ఎం వెంకటేష్ ,కిరణ్, నరేష్ ,ఏసు ,హరి ,రాములమ్మ,వికలాంగుల సంఘం జిల్లా నాయకులు దేవరాజు ,ఆర్టిసి యూనియన్ నాయకులు బాలయ్య ,ఆటో యూనియన్ నాయకులు నడిపెన్న, రఘు, హరి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు ఫిబ్రవరి 09(ప్రజా జ్యోతి):** ఎమ్మిగనూరులో నిర్వహించబడనున్న మెగా జాబ్ మేళా పోస్టర్లను స్థానిక శాసనసభ్యులు బీవీ జయ నాగేశ్వర రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. యువత తమ అర్హతలకు అనుగుణంగా ఈ జాబ్ మేళాలో పాల్గొని మంచి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రేపు10 తేదీన మంగళవారం జరిగే జాబ్ మేళాలో వివిధ రంగాలకు చెందిన 11 ప్రముఖ సంస్థలు పాల్గొని ఉద్యోగ అవకాశాలను అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, బయోడేటాతో హాజరు కావాలని సూచించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలోజిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఆనంద్ రాజ్ కుమార్, కళాశాల డస్కిల్ హబ్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్ అధ్యాపకులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు నష్టం చేసే వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి.

.సిపిఐ.. ఎన్ఆర్ఈజీఎస్ పేరుతోనే పాత చట్టాన్ని కొనసాగించాలి.సిపిఐ..



**కోవెలకుంట్ల (బనగానపల్లె )ప్రజా జ్యోతి పిబ్రవరీ = 9 :** బనగానపల్లె భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్... ఈరోజు సిపిఐ బికేఎంయు ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమైక్య రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బనగానపల్లె జాతీయ ఉపాధి హామీ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది అలాగే ఏపీఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి శివయ్య మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ స్థానంలో వి బి జి రామ్ జి చట్టాన్ని తెస్తూ చేసిన జీవోను రద్దు చేయాలని కోరుతూ డిమాండ్స్ తో కూడిన మెమరాండము సమర్పించడం అయినది కేంద్రం తెచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని కేంద్రమే 90 శాతం నిధులు భరించి పాత చట్టాన్ని అమలు చేయాలని 200 రోజులు పని దినాలు కల్పించి పని అడిగిన వెంటనే పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఉపాధి కూలీలకు పని కల్పించలేని పక్షంలో సంవత్సరంలో 12 వేల రూపాయలు ఇవ్వాలని ఉపాధి కూలీలు పనిచేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల ఎక్స్‌గ్రేషియ ఇవ్వాలని వారన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సమితి సభ్యులు శివ నాగయ్య ఖాదర్ సుబ్రహ్మణ్యం కుళాయి స్వామి సుబ్బయ్య ఆశ వర్కర్ సంగం కార్యదర్శి వేదావతి మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు ఎల్లేశ్వరమ్మ వెంకట లక్ష్మమ్మ రామలక్ష్మమ్మ పద్మావతి ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మతేష్ ఎం నాగరాజు హోటల్ రాముడు ఉపాధి హామీ కూలీలు పాల్గొనడం జరిగింది

# దివ్యాంగుని హత్య చేసిన టిడిపి కార్యకర్తను కఠినంగా శిక్షించాలి




**కోవెలకుంట్ల ప్రజా జ్యోతిపిబ్రవరి = 9 :** శ్రీ సత్య సాయి జిల్లాలో ప్రసన్నకుమార్ అనే దివ్యాంగున్ని టిడిపి కార్యకర్త నాగరాజు అప్ప హత్య చేయడం పిరికిపంద చర్య అని నంద్యాల జిల్లా దివ్యాంగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అంజనం దేవరాజు ఆవేదన వ్యక్తం చేశారు కోవెలకుంట్లలో సీఐ హనుమంతనాయకు వినతిపత్రం సమర్పించిన తర్వాత ఆయన విలేకరులతో మాట్లాడుతూ దివ్యాంగులపై దయజాలి కలిగి ఉండాలని మరి దివ్యాంగులపై వేధింపులు హత్య చేయడం ఇది ఎంతవరకు సమంజసం అని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే నాగరాజప్పపై కఠిన చర్యలు తీసుకుని ప్రసన్నకుమార్ దివ్యాంగునికి రెండు కోట్ల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని అదేవిధంగా వారి కుటుంబంలో ఒకరి ఉద్యోగం కల్పించాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని కోరారు ప్రయాసంగా నాయకులు సిపిఎం సుధాకర్ కుందుబోర సమితి నాయకులు వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ దివ్యాంగులను హత్య చేయడము సమాజం తలదించుకునే చర్య అని వారి ఇరువురు చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగ ఉపాధ్యక్షుడు చెన్నయ్య జిల్లా కార్యవర్గ సభ్యుడు రమణ మరియు దివ్యాంగులు జకీరు శ్రీనివాస్ రెడ్డి నాగరాజు పాల్గొన్నారు

# గ్రూప్ 2 ఉద్యోగం సాధించిన కోవెలకుంట్ల పట్టణానికి చెందిన నాగేంద్రబాబు



**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి పిబ్రవరి = 9 :** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారి స్వగృహం నందు కోవెలకుంట్ల పట్టణం నావీ కాంపౌండ్ కు చెందిన పి.నాగేంద్ర బాబు గ్రూప్ 2 లో GAD శాఖలో ~~~~ గా ఉద్యోగం రావడంతో శాలువ కప్పి పూల మాల తో సత్కరించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారుఈకార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్సీపీ ~~ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, వైఎస్సార్సీపీ రాష్ట్ర ~~ సెల్ కార్యదర్శి దండు మధుబాబు, పుల్లారెడ్డి,రఘు,శేషు , నాగరాజు తదితరులు పాల్గోన్నారు

# వైద్యశాలలకు ఆధునిక పరికరాలు అందజేసిన వివిధ సంస్థలు

**చింతూరు ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి :** చింతూరు విభాగంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ల్లో ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో సమారిటన్స్ ఫర్ ద నేషన్ సంస్థ, హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ, సివిఆర్ సహకారంతో సుమారు రూ. 30 లక్షల విలువైన ఆసుపత్రి మౌలిక వసతులు, వైద్య పరికరాలు మరియు ఆరోగ్య సామగ్రిని అందజేసింది.ఈ కార్యక్రమం ద్వారా చింతూరు ప్రాంతంలోని 10 ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (చింతూరు) కు అవసరమైన సాధారణ మరియు ప్రత్యేక వైద్య పరికరాలు అందించబడ్డాయి.మోతుగూడెం,తులసిపాక, ఏడుగురాళ్లపల్లి, కూటూరు,కునవరం,జీడుగుప్ప,రేకపల్లి,గొరిదేవిపేట,,లక్ష్మీపురం, నెల్లిపాక, చింతూరు.గిరిజన ప్రాంతాలలో ఉన్న ఈ ఆరోగ్య





కేంద్రాలకు ఆధునిక వైద్య పరికరాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ శుభమ్ నూకాల్, సూపరింటెండెంట్ డా. కోటి రెడ్డి ,డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ, డా. పుల్లయ్య ,మేధా చారిటబుల్ ట్రస్ట్ వాలంటీర్లు, గ్రామీణ సమాజ ప్రతినిధులు పాల్గొన్నారు.హైదరాబాద్ నుండి విచ్చేసిన హ్యుందాయ్ సీఎస్ ఆర్ బృందం సభ్యులు కూడా ఈ కార్యక్రమానికి హాజరై పరికరాల అందజేతలో భాగస్వాములయ్యారు.సమారిటన్స్ ఫర్ ద నేషన్ వ్యవస్థాపకులు పి. రామ్‌కుమార్ , బోర్డు సభ్యులు ఆర్.వి. ప్రసాద్ , చంద్రయ్య, సంజీవ్ మరియు సంస్థ వాలంటీర్లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాలలో ఆరోగ్య సేవలను బలోపేతం చేయడంలో ఈ సి యస్ ఆర్ కార్యక్రమం ఒక ముఖ్యమైన ముందడుగు అని నిర్వాహకులు తెలిపారు.



**మారేడుమిల్లి మండలం : రిపోర్టర్ బి లోకేష్,పోలవరం జిల్లా:09 :** ఫిబ్రవరి మారేడుమిల్లి మండలంలోని దేవరపల్లి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 227 మంది విద్యార్థుల్లో 101 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు గురై రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన రాష్ట్రాన్ని కలచివేసింది. ఈ ఘటనపై రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు పిట్టా వర ప్రసాద్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఘాటుగా ఖండించారు.ఫుడ్ పాయిజన్‌కు గురైన విద్యార్థులను రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నాము. ప్రస్తుతం చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాం. అయితే ఇంత పెద్ద సంఖ్యలో గిరిజన విద్యార్థులు అనారోగ్యానికి గురవడం పూర్తిగా అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనం.ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజన నాణ్యతను పర్యవేక్షించడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. గిరిజన విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడేలా ఉన్న ఈ పరిస్థితిని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) ఏ మాత్రం సహించదన్నారు.ఈ ఘటనపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే బాధిత విద్యార్థులందరికీ మెరుగైన వైద్యసేవలు అందించడంతో పాటు, తగిన పరిహారం చెల్లించాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆశ్రమ పాఠశాలల భోజన వ్యవస్థను పూర్తిగా పునఃసమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు.సోమవారం ఉదయం దేవరపల్లి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించిన సందర్భంగా, విజయవాడ నుండి వచ్చిన గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జి డైరెక్టర్ శ్రీ ప్రసన్న వెంకటేష్ గారు, ఒఎస్‌డి శ్రీ సురేష్ రాజ్ గారు కూడా హాజరయ్యారు. వారి తో కలిసి పిల్లల ఆరోగ్య పరిస్థితులు, వసతులు, స్టోర్ మరియు భోజన సరఫరా వ్యవస్థను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంలో మాదే రామచంద్ర రావు,హ్యూమన్ రైట్స్ వాచ్ డైరెక్టర్ బాలు అక్కిస,అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు దిమ్మల చక్రరావు,కాకినాడ జిల్లా అధ్యక్షులు ఎస్. క్రాంతి,శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు. గిరిజన విద్యార్థుల హక్కులు, ఆరోగ్యం, భద్రత కోసం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) నిరంతరం పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నా అన్నారు.పిట్ట వరప్రసాద్ రాష్ట్ర అధ్యక్షులు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్ )

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేదలకు వరం

మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**కనిగిరి ఫిబ్రవరి 9 ప్రజాజ్యోతి :** ప్రజారోగ్యమే లక్ష్యంగా పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ముఖ్య ఉద్యేశమని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. సోమవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని దేవాంగనగర్ లో నిర్మాణంలో ఉన్నటువంటి రూ. 1.22 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయుచున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పనులను మున్సిపల్, ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పేదలకు వరమని గత ప్రభుత్వంలో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పేదలకు వైద్యం అందాలనే ఉద్దేశ్యముతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు స్థాపించడం జరిగిందన్నారు. ఇంకా అసంపూర్తిగా ఉన్నటువంటి భవన నిర్మాణ పనులు నాణ్యత ప్రమానాలను పాటిస్తూ త్వరిత గతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్స్ కు సూచించారు. భవనం నాణ్యత సరైన వెంటిలేషన్స్ తాగునీరు విధ్యుత్ మరుగు దొడ్లు మరియు రోగులకు అనుకూలమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయో లేవో అని పరిశీలించారు. వార్డులు, లేబారేటరీ, రిసెప్షన్ గదులు నిర్మాణ ప్రమాణాల ప్రకారం ఉండాలని సరైన డ్రైనేజి వ్యవస్థ నిరంతర నీటి సరఫరా మరియు వైద్య వ్యర్థాల నిర్వహణకు ఏర్పాట్లు, వికలాంగులకు రోగులకు వీలుగా ర్యాశీపులుతో ఉండాలని మున్సిపల్ అధికారులకు అదేశించారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి త్వరలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు. మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ మాట్లాడుతూ నూతన భవన మౌళిక సదుపాయాలను నిర్మాణ మంజూరైన పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రియర్ష నంద అసిస్టెంట్ ఇంజనీర్ కోటేశ్వరరావు, ఆరోగ్య, మున్సిపల్ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సేవా పథానికి మరో అడుగుల..పాఠశాల అభివృద్ధికై విద్యాధికారి విరాళం.


తమ వంతు సాయంగా రూ.21,116 అందించిన శెట్టూరు మండల (ఎంఈఓ -1) వి.శ్రీధర్.

ఎమ్మెల్యే అమిలినేని పిలుపుతో మాకోడికి పాఠశాల అభివృద్ధికై అడుగులు వేస్తున్న దాతలు.



**కళ్యాణదుర్గం ; ఫిబ్రవరి 9,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** శెట్టూరు మండల పరిధిలోని మాకోడికి పాఠశాల అభివృద్ధికై తమ వంతు సాయంగా ముందుకొచ్చి ఆదర్శప్రాయంగా విరాళం అందించిన మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) వి.శ్రీధర్.సుమారు 21,116 రూపాయల విరాళాన్ని ప్రకటించారు.ఈ నగదును మొత్తం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు గారికి అందించడం జరిగింది.సమాజ సేవలో ప్రజా ప్రతినిధులు చూపే చొరవ అధికారులలో ఏ స్థాయిలో స్ఫూర్తిని నింపుతుందో శెట్టూరు మండలంలో జరిగిన ఒక బృహత్తర కార్యక్రమం నిరూపించింది.కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు పిలుపునకు స్పందించి,ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఒక అధికారి ముందుకు రావడం స్థానికంగా చర్చనీయాంశమైంది.ముఖ్యంగా అక్షర యజ్ఞానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు స్ఫూర్తితోనే ముందడుగు.ఈ సందర్భంగా (ఎంఈఓ) శ్రీధర్ గారు మాట్లాడుతూ,మన ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు వారి ఆలోచనలు తనను ఎంతగానో ప్రభావితం చేశాయని పేర్కొన్నారు.ఎమ్మెల్యే గారు విద్యార్థుల భవిష్యత్తు కోసం, పాఠశాలల అభివృద్ధి కోసం ఇస్తున్న పిలుపును ఆదర్శంగా తీసుకున్నాను.మాకొడికి పాఠశాల అభివృద్ధిలో నా వంతు చిన్న సహాయం అందించడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ సహాయం పట్ల ఎంఈఓ శ్రీధర్ పై గ్రామస్తుల ప్రశంసల జల్లు కురుపిస్తూ, ఒక అధికారి హోదాలో ఉండి,బాధ్యతతో పాటు సామాజిక స్పృహను చాటుకున్న శ్రీధర్ గ్రామస్తులు,ఉపాధ్యాయులు అభినందిస్తున్నారు.ఎమ్మెల్యే గారి నాయకత్వంలో విద్యా వ్యవస్థలో వస్తున్న ఇటువంటి మార్పులు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తాయని స్థానికుల్లో ఆశాభావాలు వ్యక్తం చేస్తున్నాయి.

## పూలచింత లో 12న బండే గురువులజాతర -పీఠాధితిశ్రీబండేగురుస్వామి



**నందవరం ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి ):** మండల పరిధిలో పూలచింత గ్రామంలో ఈనెల 12నబండే గురువుల జాతర మహోత్సవానికి భక్తులు, ప్రజలు, నాయకులు తరలి రావాలని పూలచింత మఠం 6వ పీఠాధిపతి శ్రీబండే గురుస్వామి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపూలచింత గ్రామంలో వెలసిన శ్రీసద్గురు బండే గురువుల జాతర మహోత్సవం ఈనెల 12న వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతేడాది అత్యంత వైభవంగా మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు వేల సంఖ్యలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈఏడాది కూడా అశేష భక్తులు విశేష పూజాది కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. జాతర మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 6 నుంచి 8.30 గంటల వరకు శ్రీబండేగురు మూర్తికి రుద్రాభిషేకం, 10 గంటల నుంచి అన్నదాన ప్రసాదం, మధ్యాహ్నం 2 గంటల నుంచి పల్లకి, నందికోలు, మేళ తాళాలతో శ్రీవారి మూలస్థానానికి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 4.30 గంటలకు రథోత్సవం, రాత్రి 10 గంటల నుంచి అఖండ భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణా చేసేది ఎవరు ?



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,ఫిబ్రవరి,9 :** మాఫియా అంటే మాయం చేయటం అనుకుంటా .అందుకేనేమో ఇసుకను ఇసుక మాఫియా అంటారు.కుర్చీ ఉన్నప్పుడే కర్చీఫ్ వేయాలి.దీపం ఉన్నప్పుడే ఇళ్ళు చెక్కబెట్టుకోవాలి అన్నట్టు.దాచారం ర్యాంపు కు కేవలం వర్క్ ఆర్డర్ మాత్రమె ఉంది.ఇంకా పూర్తీ స్థాయిలో అనుమతులు రాలేదు.ఇదే అదునుగా భావించిన కొందరు అక్రమ ఇసుక వ్యాపారానికి తెరలేపారు.ఇక్కడ కళ్ళు కప్పి దొడ్డిదారిన పోతే తెలంగాణలో దొరక్క తప్పడంలేదు.దేశ బోర్డర్లలో జవాన్లు గస్తీ ఉన్నట్టు,ఆంధ్రా నుంచి వచ్చే అక్రమ చీమ నైనా తెలంగాణ పోలీసులు రానిచ్చేటట్టులేరు.వామ్మో వాళ్ళ దెబ్బకు లోలోపల ఇసుకాసురులకు భయం వేస్తుంది.కానీ,మేకపోత గాంభీర్యం ప్రదర్శన తప్పటం లేదట.గతంలో ఇబ్రహీంపేటలో అక్రమ ఇసుక రవాణా జరుగుతుందంటే వెంటనే రెవెన్యూ సిబ్బందిని కాపలా పెట్టారు .బూరుగువాయి లో కూడా గతంలో తెర లేపితే అక్కడ కూడా రెవెన్యూ సిబ్బంది వాలరు.మొన్న మొన్న ఈ మధ్య కాలంలో సీతారామనగరంలో కిన్నెరసాని ఇసుకను తెలంగాణ వసులు ఎత్తుకు పోతున్నారంటే అక్కడ కూడా డ్యూటీల వారిగా రెండు డిపార్ట్మెంట్ వారు కాపలా చేశారు.అన్నీ దిక్కలా స్పందించిన అధికారులు దాచారం ర్యాంపు పై కూడా స్పందించి రెవెన్యూ సిబ్బందిని,పోలీస్ సిబ్బందిని కాపలా పెట్టి అక్రమం జరగకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.అనుమతులు రాకముందే అక్రమం చేస్తుంటే అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.గిరిజన సొసైటీకి ఇచ్చినప్పుడు అక్కడ అక్రమం జరగకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఎవరికీ తెలియకుండా రాత్రి వేళలో లారీలు ఎలా లోడ్ అవుతున్నాయి.దీనిపై సొసైటీ స్పందించాల్సిన అవసరం ఉంది.సొసైటీకి తెలియకుండా జరిగితే అధికారులకు ఫిర్యాదు చేయాల్సిన బాధ్యత వారిపై కూడా ఉంది.ఎందుకంటే గిరిజనులు అంటే ఓ నమ్మకం,గిరిజనులు అంటే ఓ విశ్వాసం.ఏజెన్సీ ప్రాంతం కావటంతో గిరిజనులు లబ్ది కోసం వారికిచ్చిన సొసైటీలో అక్రమాలు జరిగితే స్పందించాల్సిన అవసరం ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.దాచారంలో జరిగే అక్రమ ఇసుక రవాణాపై గిరిజనులు గళం విప్పి అక్రమాన్ని అరికట్టాలని వారి సంపదను వారు కాపాడు కోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బనగానపల్లె ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ కు నూతన కమిటీ ఎన్నిక,



**,కోవెలకుంట్ల (బనగానపల్లే ) (ప్రజా జ్యోతి పిబ్రవరి )(యస్.భాస్కర్ విలేఖరీ ) :** బనగానపల్లె ప్రాంతంలో రెడ్ క్రాస్ సేవలు విస్తృత పరుస్తాం మండల తాసిల్దార్ మరియు రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ నారాయణ రెడ్డినంద్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ ఇ గౌరవ కలెక్టర్ రాజ కుమారి గనియ ఆదేశాల మేరకు, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల సహకారంతో జిల్లాలోని అన్ని మండలాల్లో సబ్ బ్రాంచ్ కమిటీలను ఏర్పాటు చేయాలనే నిర్ణయంలో భాగంగా బనగానపల్లె మండల రెడ్ క్రాస్ సభ్యులందరితో సమావేశం ఏర్పాటు చేసి జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల ఆధ్వర్యంలో కమిటీ సభ్యులను ఎన్నిక చేసి ఈ రోజు గౌరవ మండల తాసిల్దార్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బనగానపల్లె మండల సబ్ బ్రాంచ్ కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగినది.ప్రెసిడెంట్ గా ఎమ్మార్వో దీ.నారాయణ రెడ్డి, చైర్మన్ ూా.సెఫుల్లా, వైస్ చైర్మన్ దీ.హనుమంతు, సెక్రటరీ ూా.అమీర్ బాష, ట్రెజరర్ దీ.పరమేశ్వరుడు, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా చీ.సత్యనారాయణ, +.నాగమణి, ూా.దాదా ఖాజా పీర్, మేనేజింగ్ కమిటీ మెంబర్లుగా ి.బలరాముడు, +ూా.నాగప్ప, దీ.సాదక్ బాష ని ఎన్నుకోవడం జరిగినది.మండల రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ మరియు ఎమ్మార్వో నారాయణ రెడ్డి మాట్లాడుతూ గౌరవ కలెక్టర్ సహకారంతో మండలంలో రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు.

## బనగానపల్లె ప్రభుత్వాస్పత్రిలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ,,



**కోవెలకుంట్ల (బనగానపల్లె ) ప్రజా జ్యోతి పిబ్రవరి = 9( యస్.భాస్కర్.విలేఖరి ) :** బీసీ ఇందిరా రెడ్డి గారి ఆదేశాల మేరకు 100 మంది తల్లులకు సొంత నిధులతో ఉచిత పోషకాహారంపుట్టబోయే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో, శారీరక-మానసిక వికాసంతో ఎదగాలంటే గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని రాష్ట్ర రోడ్లు ఇ భవనాల శాఖ మంత్రి గౌరవనీయులు శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి గారి సతీమణి, శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి అన్నారు.పోషకాహార లోపం కారణంగా గర్భిణీ స్త్రీలు రక్తహీనత వంటి సమస్యలకు గురై, ప్రసవ సమయంలో అనేక సంక్లిష్టతలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో, తల్లీ-బిడ్డల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్నట్లు ఆమె తెలిపారు. గర్భిణీ స్త్రీలకు సరైన పోషకాహారంపై అవగాహన కల్పించడం, వారికి అవసరమైన పోషకాలు అందించడం ద్వారా మాత్రమే ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించవచ్చని ఆమె పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో, ప్రతి నెల 9వ తేదీన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గారి సొంత నిధులతో గర్భిణీ స్త్రీలకు ఉచితంగా పౌష్టికాహారం పంపిణీ చేయడం ఒక సదాచారంగా కొనసాగుతూ వస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లులకు ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు, పుట్టబోయే శిశువుల శారీరక ఎదుగుదల మరింత బలపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా నేడు బనగానపల్లె ప్రభుత్వాస్పత్రిలో 100 మంది గర్భిణీ స్త్రీలకు అవసరమైన పౌష్టికాహారాన్ని శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి కార్యాలయం ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ఆహారంలో పోషక విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె సూచించారు.తల్లీ-బిడ్డల ఆరోగ్యమే సమాజ భవిష్యత్తు అన్న సంకల్పంతో చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు ప్రజారోగ్య రంగంలో ఆదర్శంగా నిలుస్తున్నాయని ఈ సందర్భంగా స్థానికులు అభినందనలు తెలిపారు.

## ఫిబ్రవరి 12వ తేదీ జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చెయ్యండి, citu



**కోవెలకుంట్ల. ప్రజా జ్యోతి (యస్.భాస్కర్.విలేఖరి ) :** సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్లు విడుదల,ఫిబ్రవరి 19వ తేదీ జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు రైతు సంఘం ఆధ్వర్యంలో సమ్మెకు సంబంధించినటువంటి వాల్ పోస్టర్లు పిల్లలు విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి, రామచంద్రుడు సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న బాల వెంకట్ మాట్లాడుతూ కార్మికులను ఉద్యోగులను కట్టు బానిసల్లాగా చేసే లేబర్ కోట్లను రద్దుచేసి కార్మిక చట్టాలను అమలు చేయాలని అలాగే ఈ మధ్యకాలంలో తీసుకువచ్చిన విత్తన విద్యుత్ మార్కెట్ చట్టాలను ఉపసంహరించుకోవాలని అన్ని పథకాలు అమలు అయ్యేలాగా నూతన కరువు చట్టాన్ని చేయాలని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం 25న వెంటనే పునరుద్ధరించాలని 2025 ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలని 200 రోజుల పని దినాలు పెంచి కూలి 600 రూపాయలు ఇవ్వాలని నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరుతూ ఫిబ్రవరి 12వ తేదీ జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రత్నమయ్య రైతు సంఘం నాయకులు రామకృష్ణ సంజీవ రాయుడు, ప్రభుదాసు మహిళా సంఘం తిరుపతమ్మ గ్రేస్ మ్మ తోపాటు మహిళలు కార్మికులు పాల్గొన్నారు

## బండల ఈశ్వర్ నుండి నాకు ప్రాణహాని ఉంది : రాజకుమార్

సీసీ కెమెరాలు చూసిన పోలీస్ సిబ్బంది వాస్తవమేనని నిర్ధారించారు




**డోన్ ప్రజా జ్యోతి :** త్రివర్ణ కాలనీ చెందిన రాజకుమార్ ఫిబ్రవరి 4-2-2026న ఉదయం 8 : 13 నిమిషాలకు డోన్ పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డు బస్ స్టాప్ దగ్గర ఉన్న అమ్మ హోటల్ వద్ద నేను టీ తాగుతూ ఉండగా నలుగురు కొత్త మనుషులతో నా ఎదురుగా వచ్చి నా వైపు వారికి కోపంగా వేలితో చూపిస్తూ ఉండగా నేను అతని దగ్గరికి వెళ్లి నా వైపు చేయి చూపించి చెబుతున్నావు అని నేను అడిగాను. ఎగిరి ఎగిరి పడొద్దు రా మాల నా కొడుకా ఇంకా ఎంత కాలం పట్టదు రమేష్ గాని కి పట్టిన గతే నీకు పడుతుంది అంటూ బూతులు తిడుతూ ఉండగా అంతలోనే అక్కడి నుండి బస్ ఎక్కి వెళ్ళి పోయినారు. నా ప్రక్కన ఉన్న కరీం,శివలింగం కూడా చూసి నారు. దీనిపై డి.ఎస్.పి ని కలసి ఆయన దృష్టికి తీసుకొని వెళ్ళాము డి ఎస్ పి, సి సి కెమరాలను పరిశీలించమని స్థానిక సిబ్బందికి చెప్పారు. సీసీ కెమెరాలు చూసిన సిబ్బంది వాస్తవమేనని నిర్ధారించడంతో ఫిర్యాదు చేయమని చెప్పారు. నన్ను చంపాలని ఉద్దేశపూర్వకంగా మనుషులను పిలిపించుకొని నన్ను చేయి ఎత్తి చూపించడంతో పాటు అడిగిన నన్ను రమేష్ లాగే చంపుతానని బెదిరించిన బండల ఈశ్వరయ్య మరియు అతనితో పాటు వచ్చిన మరో నలుగురిపై కేసు నమోదు చేసి నాకు రక్షణ కల్పించివల సిందిగా కోరుతున్నాను. నాకు ఎలాంటి ప్రాణాహాని జరిగిన దానికి బండల ఈశ్వర్ కారణమని తెలియజేస్తున్నాను.

# కామ్రేడ్ రవూఫ్ కు ప్రజా సంఘాలు ఘనంగా నివాళులు

## భారత పీడిత ప్రజల విముక్తికై పోరాడిన కరువు నేల కలగన్న వీరుడు కామ్రేడ్ రవూఫ్ అమర్ హై!



**గుంతకల్లు ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):** అనంతపురం నగరంలో సోమవారం 9 తేదీన కామ్రేడ్ ఎస్ ఏ రవూఫ్ మిత్ర బృందం ఆధ్వర్యంలో కామ్రేడ్ రవూఫ్ 12వ వర్ధంతి సభను వీకే ఫంక్షన్ హాల్ లో నిర్వహిం చడం జరిగినది. కామ్రేడ్ రవూఫ్ చిత్రపటానికి కేరళ రాష్ట్రానికి చెందిన మార్క్సిస్ట్ నాయకుడు కామ్రేడ్ అజిత్ , విప్లవ రచయితల సంఘం రాష్ట్ర నాయకులు అరసవెల్లి కృష్ణ , పాణి, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. కామ్రేడ్ రవూఫ్ అమరహై, భారత విప్లవ ఉద్యమంలో అమరులైన అసంఖ్య వీరులకు విప్లవ జోహార్లు,అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం నినాదాలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షు లుగా ఓ పి డి ఆర్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ వహించినా రు. ప్రధాన వక్తగా మార్క్సిస్ట్ నాయకుడు కామ్రేడ్ అజిత్ మాట్లాడుతూ కామ్రేడ్ ఎస్ ఏ రవూఫ్ 2014 ఫిబ్రవరి 9వ తారీఖున ఆయన మరణించి నారు. ఆయన మరణించి దాదాపుగా 12 సంవత్సరాలు కావస్తున్నదని ఆయన విద్యార్థి దశ నుండే కమ్యూనిస్టు రాజకీ యాలకు ఆకర్షితులై కమ్యూ నిస్టు పార్టీలో చేరి సమితి ప్రెసిడెంట్ గాను, శాసనసభకు పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోవడం, సిపిఐ పార్టీలో చీలక రావడంతో సిపిఎం పార్టీలో 1964 లో చేరి పుచ్చల పల్లి సుందరయ్య చంద్ర రాజేశ్వరరావు కొండపల్లి సీతారామయ్య సత్యమూర్తితో కలిసి పని చేసినారు 1967లో పశ్చిమ బెంగాల్ లో నక్సలబరి గ్రామంలో అమరుడు కామ్రేడ్ చారు మజుందార్ నాయకత్వంలో సాయుధ తిరుగుబా టు పెను మార్పుగా భారతదేశంలో వసంత మేఘ గర్జన గా పేరు అందినది. భారత విప్లవ ఉద్యమంలో కామ్రేడ్ చారు మజుందార్ తో కలిసి కామ్రేడ్ ఎస్ ఏ రవూఫ్ కలిసి పనిచేయడం జరిగినది. 1971 నుండి 1980 వరకు కొండపల్లి సీతారామయ్య సత్యమూర్తి తో తదితరులతో కలిసి పని చేశారు. రాష్ట్రంలోనే నల్లచెరువులో వడ్డీ వ్యాపారస్తుల ఇంటి మీద దాడి జరిపి ప్రామిసరీ నోట్లో దగ్ధం చేసి అనేకమంది రైతులకు విముక్తి కలిగించడం జరిగినది.సాయుధ పోరాటం తాత్కాలిక విరమణ ప్రజా సంఘాల నిర్మాణం వంటి అంశాల మీద విభేదించినారు. తుపాకి గొట్టం ద్వారానే రాజ్యాధికారంని 1980 సంవత్సరంలో రీ ఆర్గనైజింగ్ కమిటీ ని, తర్వాత కేరళ రామచంద్రన్ తో కలిసి 1981 నుండి 1989 వరక సిపిఐ ఎంఎల్ రెడ్ ఫ్లాగ్ లో కొనసాగి. రామచంద్రన్ మిత వైఖరిని వ్యతిరేకిస్తూ 1999 సంవత్సరంలో వివిధ రాష్ట్రాలలో క్యాడర్ ను సమీకరించి సిపిఐ ఎంఎల్ నక్సలబరీ పార్టీని స్థాపించి ఆ పార్టీకి సెంట్రల్ కమిటీ సెక్రటరీగా కొనసాగడం జరిగినది. తర్వాత ఆ పార్టీని పీపుల్స్ వార్ పార్టీలో కి విలీనం చేయడం జరిగినది. అంతర్జాతీయ విప్లవ ఉద్య మం రిమ్ లో భాగ స్వామ్యగా ఉన్నారు.1969లో పార్వతీపురం, సికింద్రాబాద్ కుట్రపూరిత కేసులు నమోదు కావడం జరిగినది. ఆయన 13 సంవత్సరాలు కారాగార శిక్షను అనుభవించడం జరిగినది. కోర్టుల్లో విప్లవ నినాదాలు చేసి ప్రజల్లో ఉత్తేజాన్ని కలిగించినారు. అనంతపురం జిల్లాలో ప్రజలకు సంబంధిం చిన అనేక సమస్యలను అధిక వడ్డీ వ్యాపారస్తులకు వ్యతిరే కంగా , హంద్రీనీవా గాలేరు నగరి తెలుగంగ ప్రాజెక్టులకు నిర్మాణాలు జరగాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అనేక పోరాటాలను నిర్మించడం జరిగినది. కామ్రేడ్ ఎస్ ఏ రవూఫ్ కమ్యూనిస్టుగా తన జీవితాన్ని ప్రారంభించి ఎన్ని ఒడిదుడు కులు ఎదురైనా తన విప్లవపందాను మార్చుకొన లేదు కడవరకు విప్లవపందనే కొనసాగించి రాజీ లేని పోరాటాన్ని చేసి భారతదేశ పీడిత ప్రజల ఆశాజ్యోతి గా వెలుగుందినా రు. కామ్రేడ్ రవూఫ్ ఆశయాల ను కొనసాగించడమే మనందరి కర్తవ్యం ఆయన కలలు గన్న విప్లవ ఉద్యమాన్ని మరింత బలంగా నిర్మించి పీడిత ప్రజలను విముక్తి చేయడమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి.ఈ కార్యక్రమంలో విప్లవ రచయితల సంఘం అరసవెల్లి కృష్ణ , పాణి ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ , సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేమన, అనంత హక్కుల పోరాట సంఘం కార్యదర్శి సోమర రాహుల్ , తుమ్చెర్ల సర్పంచ్ మల్లేష్, మహాత్మ పూలే యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్ర చర్ల హరి , రాయలసీమ విద్యావంతుల వేదిక కార్యదర్శి వెంకటేష్ , హరిత, రైతు కూలి సంఘం నాయకులు పెద్దన్న, తదితరులు మాట్లాడడం జరిగినది.పి కే యం కళాబృందం విజయ్, అరుణోదయ కళాకారులు రాజేష్, ముత్యాలు, తదితరు లు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఐఎఫ్టియు నగర కార్యదర్శి దావీద్, మాల మహానాడు జిల్లా కార్యదర్శి ఓబుల్ రాజు , జిలాన్ సత్తార్, ఆశక్క , నరసప్ప నాగరాజు మహేష్ రామి రెడ్డి బాలు తదితరులు పాల్గొనడం జరిగినది.

# సమయస్ఫూర్తి పాటిద్దాం
# హాని ట్రాప్ మరియు సైబర్‌నేరాలను అరికడదాం.

**చింతూరు యస్. ఐ.రమేష్**

**చింతూరు ఫిబ్రవరి 9 ప్రజాజ్యోతి :** సమయస్ఫూర్తి పాటించి, సైబర్, హాని ట్రాప్ నేరాలను అరికడదామని చింతూరు ఎస్ఐ రమేష్ అన్నారు. నిమ్మలగూడెం గ్రామంలో సైబర్ తదితర నేరాల గురించి మాట్లాడుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో మొబైల్ ఫోన్ వాడకం పెరిగిపోయిందని చిన్నపిల్లల నుండి, పెద్ద వయసు వారి,వరకు ప్రతినిత్యం మొబైల్ వాడకం అత్యవసర వస్తువుల పెరిగిపోయిన నేపథ్యంలో మోసాలు కూడా అలాగే పెరిగిపోయాయని పేర్కొన్నారు. దానిలో భాగంగా హాని ట్రాప్ మోసాలు పెరిగిపోయాయన్నారు. అలాగే ఆర్థిక నేరాలు పెరిగిపోయాయన్నారు . సమయస్ఫూర్తి పాటించి హాని నేరాలను అరికట్టాలని చింతూరు ఎస్సై చింతూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు హాని ట్రాప్ మోసాలు --ప్రజలు ఎలా బలవుతున్నారో, తీసుకోవలసిన జాగ్రత్తలు, వాస్తవాలు గురించి వివరించారు.డిజిటల్ యుగంలో సోషల్ మీడియా, మొబైల్ యాప్‌లు మన జీవితంలో భాగమయ్యాయని. అయితే ఇవే, ఆర్థిక నేరాలకు కొందరు మోసగాళ్లకు ఆయుధాలుగా మారాయయన్నారు. ఇటీవల "హనీ ట్రాప్" పేరుతో అనేక మంది బాధితులుగా మారుతురన్నారు . ముఖ్యంగా ఉద్యోగులు, వ్యాపారులు, రాజకీయ నాయకులు, యువకులు ఈ మోసాలకు సులభంగా చిక్కుకుంటురన్నారు.హనీ ట్రాప్ అంటే ఏమిటో వివరిస్తూ ఆకర్షణీయమైన వ్యక్తి (సాధారణంగా మహిళ లేదా పురుషుడు) స్నేహం, ప్రేమ లేదా వ్యాపార సంబంధం పేరుతో దగ్గరయ్యి, వ్యక్తిగత సమాచారం సేకరించడం, వీడియో కాల్స్ లేదా ఫోటోలు రికార్డు చేసి బ్లాక్ మెయిల్ చేయడమే హనీ ట్రాప్ అని వివరించారు .ప్రజలు ఎలా మోసపోతున్నారనే విషయాన్ని తెలియజేస్తూ సోషల్ మీడియాలో తెలియని వ్యక్తి నుంచి వచ్చిన ఫ్రెండ్ రిక్వెస్టులను అంగీకరించడం,నకిలీ ప్రొఫైల్‌లను గుర్తించలేకపోవడం,వీడియో కాల్స్‌లో వ్యక్తిగతంగా ప్రవర్తించడం,భావోద్వేగాలకు లోనై వ్యక్తిగత రహస్యాలు చెప్పడం,ఒకసారి చిక్కుకున్నాక భయంతో డబ్బులు చెల్లించడం,హనీ ట్రాప్ వెనుక ఉన్న వాస్తవాలని తెలిపారు.ఎక్కువ హనీ ట్రాప్ కేసులు ఆన్‌లైన్ ద్వారానే మొదలవు తున్నాయన్నారు.మోసగాళ్లు గ్యాంగ్‌లుగా పని చేస్తారని, ఒకసారి డబ్బు ఇచ్చినా బ్లాక్ మెయిల్ ఆగదని పేర్కొన్నారు .బాధితుల్లో చాలా మంది పరువు భయంతో ఫిర్యాదు చేయరని ,టెక్నాలజీ పరిజ్ఞానం లేకపోవడం ప్రధాన కారణమన్నారు. ఈ విషయంలోతీసుకోవాల్సిన జాగ్రత్తల వివరిస్తూ సోషల్ మీడియాలో తెలియని వ్యక్తులతో సన్నిహితంగా మెలగ కూడదని,వీడియో కాల్స్‌లో వ్యక్తిగత ప్రవర్తనకు దూరంగా ఉండాలన్నారు. అలాగే వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు పంపవద్దని,తమ సోషల్ మీడియా ప్రైవసీ సెట్టింగ్స్ కట్టుదిట్టంగా ఉంచాలన్నారుఅనుమానాస్పద మెసేజ్‌లు వస్తే వెంటనే బ్లాక్ చేయా లన్నా రు.బ్లాక్ మెయిల్‌కు భయపడకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ రకంగా హనీ ట్రాప్‌కు గురైతే వెంటనే కుటుంబ సభ్యులు లేదా విశ్వసనీయుల సహాయం తీసుకొని. సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడం ద్వారా చట్టపరమైన రక్షణ లభిస్తుందన్నారు. ఆలస్యం చేయడం మోసగాళ్లకు మరింత అవకాశం ఇస్తుందని అందుకే వెంటనే చింతూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు. ఈ మేరకుసలహాలు సూచనలు...హనీ ట్రాప్ మోసాలు మన అప్రమత్తత లోపాన్ని ఉపయోగించుకుంటాయని కాస్త జాగ్రత్త, అవగాహన ఉంటే ఈ మోసాల నుంచి తప్పించుకోవచ్చు. పరువు కంటే భద్రత ముఖ్యమని గుర్తుంచుకొని, అవసరమైనప్పుడు ధైర్యంగా చట్టాన్ని ఆశ్రయించడమే ఉత్తమ మార్గమన్నారు.




# అసమానత ప్రతిభకు!..ప్రశంసాపత్రం!..

## తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్!..



**వి.ఆర్.పురం,ఫిబ్రవరి9(ప్రజాజ్యోతి)**అద్భుతప్రతిభ,అసమానత పనితీరుపనికి,పంచాయతీరాజ్ కమిషనర్,నిర్వహించిన రివ్యూ మీటింగ్ లో హౌస్ టాక్స్ లో ఉత్తమ పనితీరు కనబరిచిన జాబితాలో!మన ఎం.పి.డి.వో!ఇమ్మానియల్,కి మనపంచాయతీరాజ్ "అండ్" రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ చేతుల మీదగా ప్రశంసాపత్రం అందజేయడం జరిగిందని,ఆ సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశంమండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,నియోజకవర్గ బి.సి,సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్దార్థ,(సద్దు)టి.డి.పి,పార్టీ సభ్యులు,ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ!నిబద్ధతతో అద్భుతమైన పెర్ఫార్మన్స్ చేసినందుకు ప్రశంసా పత్రం ఇవ్వడం మండలానికి గర్వకారణంగా ఉందని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో సిబ్బంది, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొనిశుభాకాంక్షలు తెలియజేశారు.

# పోలవరంప్రాజెక్టుతో కనుమరుగౌతున్న!.. సిరులున్నమాపల్లె!

**మాఊరు!..మాపల్లెసిరిసంపదల కొలువు!..**

**అనురాగాలనెలవు!..**











**వి.ఆర్.పురం,ఫిబ్రవరి9(నేటి శుభోదయ ప్రతినిధి)**పోలవరం ప్రాజెక్టుతో! కనుమరుగౌతున్న మాపల్లె,మాఊరు, సిరిసంపదలకొలువు ,ప్రేమానురాగాలనెలవు !మిద్దె" మీద"మిద్దె పొడవా టి రోడ్లు,ఊరికిదగ్గరలో పచ్చనిపంటపొలాలు,ప్రతీ గడపలో పాడిపశువులు,ఇంటిల్లిపాధికి ప్రతీ రోజువ్యవసాయపనులు,ప్రభుత్వం కల్పించిన ఉపాధిహామీ పనులు,ఊరికిదగ్గరలో పాఠశాలలు, అల్లంతధూరంలో ఆశ్రమపాఠశాలలు,అవసరానికి సహాయ సహకారాలు అందించే స్వచ్ఛంద సంస్థ,ఊరినడిబొడ్డున ప్రభుత్వం వైద్యశాల,వారానికిఒకసారి అన్నీసరుకులు లభించే వారాంతపుసంత. ఇంటిముందుకేకూరకాయలు, ఆకుకూరలు.చుట్టపక్క లజిల్లాలనుండి టూరిస్టు లు,చుట్టూరెండు జీవనదులు,(శబరి,గోదావరి,) అద్భుతమైన విహారయాత్రకోసం పాపికొండలు,యువతకుఉపాధి అవకాశాలు,పచ్చనిపంటపొలాలు సారవం తమైన భూములు ,రైతులకు సిరులు కురిపించేపంటలు,ఇవన్నీఎందుకు చెప్పుతున్నానో తెలు సా!.. పోలవరంప్రాజెక్టులో సర్వం కోల్పోతున్నపరిస్థితి.ప్రభుత్వం నిర్వాసితులపట్ల మీనమేషాలు లెక్కిస్తున్న వైనం!ఇంతత్యాగం చేసినా అర్హుహతను బట్టికనీసం ఉద్యోగఅవకాశాలు కల్పించే!ఆలోచనచేయని ప్రభుత్వం?పోలవరం ప్రాజెక్టు మొదలుపెట్టిన దగ్గరనుండిప్రభుత్వాలు మారుతూనే ఉన్నాయి.నిర్వాసితుల జీవితాలు కష్టాల్లోపడుతూనే ఉన్నాయి.కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, నిర్వాసితులను అన్నీవిధాలుగా ఆదుకోవాలని,2022 సంత్సరంలో వచ్చినకష్టాలుమళ్లీపునరావృతం కాకుండాచూడాలని,త్యాగంచేసిన ప్రతీ నిర్వాసితుడికి న్యాయం చేయాలనిమండల ప్రజలు కోరుతున్నారు.

# రెజ్లింగ్ లో ఆళ్లగడ్డ కు సిల్వర్ బ్రాంచ్ మెడల్స్



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 09 ప్రజా జ్యోతి న్యూస్ :** చిత్తూరులో 6 వ తేదీ నుండి 8 తేదీ వరకు జరిగిన రెజ్లింగ్ రాష్ట్రస్థాయి పోటీలలో అండర్ 17 విభాగంలో ఆళ్లగడ్డ ఆర్.ఆర్ అకాడమీకి క్రీడాకారులు ఎం వివేకానంద( సిల్వర్ మెడల్ ) , లహరి నాయుడు( బ్రాంజ్ మెడల్ ) ( జిల్లా పరిషత్ చాపిరేవుల ) సాధించారు. ఈ క్రీడాకారులను బత్తుల రవికుమార్ ( నంద్యాల జిల్లా పి.డి, పి ఈ టి అసోసియేషన్ సెక్రటరీ ) నాగశేషులు ( నంద్యాల జిల్లా పిడి పి ఈ టి అసోసియేషన్ జాయినింగ్ సెక్రటరీ ) ఆర్ ఆర్ అకాడమీ కోచ్ డిపి సుబ్బారాయుడు క్రీడాకారులను ప్రోత్సహిస్తూ బహుమతి ప్రధానం చేసి ఇంకా మంచి శిక్షణతో ఉన్నత స్థాయిలో రాణించాలని వారు తెలిపారు.

# కాలభైరవ స్వామి కి మరియు కాళికామాతకు విశేష పూజా కార్యక్రమం



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 09 ప్రజా జ్యోతి న్యూస్ :** సోమవారం 9వ తేదీ బహుళ అష్టమి సందర్భంగా ఆళ్లగడ్డ మండలం చిన్న కందుకూరు గ్రామంలో వెలిసిన కాలభైరవ స్వామికి,కాళికామాత అమ్మవారికి ఉదయం నుండి భక్తుల చేత అభిషేకాలు మరియు విశేష పూలలంకరణ జరిగినది. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు, అన్న ప్రసాద వితరణ దేవాలయం నిర్వాహకులు నిర్వహించారు. శ్రీరామ దండు భజన సంఘం (పుల్లయ్య ) భజన బృందం వారు భజన చేశారు , చిన్న కందుకూరు గ్రామ ప్రజలు, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా కుంజం సత్యనారాయణమ్మ



**ఎటపాక, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి):**రంపచోడవరం నియోజకవర్గం గంగవరంకు చెందిన కుంజం వీర వెంకట సత్యనారాయణమ్మను భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు నిసిధా రాజు ఉత్తర్వులు జారీ చేశారు.గత కొన్ని సంవత్సరాలుగా బీజేపీలో చురుగ్గా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సత్యనారాయణమ్మ సేవలను గుర్తించిన అధిష్ఠానం ఆమెకు రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించింది.ఈ సందర్భంగా సత్యనారాయణమ్మ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన పార్టీ అధిష్ఠానానికి, రాష్ట్ర మరియు స్థానిక నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో సేవలందిస్తానని పేర్కొన్నారు.ఆమె నియామకంపై బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, మహిళా మోర్చా కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గానికి చెందిన నాయకులు ఈ నియామకం పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల బుచ్చిబాబు పుట్టినరోజు వేడుకలు



**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** ముమ్మిడివరం శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) 53వ జన్మదిన వేడుకలు కాట్రేనికోన మండలంలోని గ్రంధి నాగేశ్వరరావు కళ్యాణ మండపంలో పి ఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కూటమి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ కేకును కోసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి, మాజీ శాసనసభ్యులు చెల్లి వివేకానంద, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు,దాట్ల పృద్వి, చెల్లి అశోక్, తాడి నరసింహారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎమ్మెల్యే బుచ్చిబాబు సేవలను కొనియాడారు. అనంతరం కాట్రేనికోన పీహెచ్సీ లో రోగులకు పండ్లు, బ్రెడ్డు అందజేశారు. అలాగే కాట్రేనికోన జిల్లా పరిషత్ హైస్కూల్ లో సుమారు 400 మంది విద్యార్థులకు మధ్యాహ్నం ఆహారం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్ పర్సన్ ఓగూరి భాగ్యశ్రీ,, మండల టిడిపి అధ్యక్షుడు చెల్లి సురేష్, నీటి సంఘం డిసి ఆకాశం శ్రీనివాస్, నడింపల్లి సుబ్బరాజు, రాష్ట్ర ఆక్వా డైరెక్టర్ విత్తనాల బుజ్జి,ఇసుక పట్ల వెంకటేశ్వరరావు, ఇసుక పట్ల వెంకటరమణ, బిజెపి జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ , బిజెపి మండల అధ్యక్షులు మట్ట శివ కుమార్, ముమ్మిడివరం మార్కెటింగ్ డైరెక్టర్ మట్ట సూరిబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బదుగు పుల్లారావు,వెంట్రు సుధీర్, విత్తనాల వెంకటరమణ, వాసంశెట్టి రాజేశ్వరరావు, సర్పంచ్ రంబాల రమేష్, సర్పంచ్ సీతారామకృష్ణంరాజు, బందారు ఏసు,త్సవటపల్లి నాగు త్సవటపల్లి శ్రీనివాస్,జంగా శ్రీనివాస్, చీకురుమిల్లి చక్రదరరావు,నేలపాటి చెంచలరావు, నూకల దుర్గ బాబు, మోకా బాల ప్రసాద్, గ్రంధి నానాజీ,వనచర్ల నాగేశ్వరరావు, వంగ దుర్గ బాబు,ఎస్ వి ఎస్ రవి వర్మ,జొన్నాడ రాజారావు, సుధా రాఘవేంద్రరావు, గిడ్డి చంటి, ఉచ్చుల నారాయణ,కాంద్రేకుల సత్యప్రసాద్, కొండేటి చినబాబు, వంగా వాసు,పిటి వర్మ, సత్యనారాయణ, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# రాష్ట్ర ఉత్తమ వైద్యుడిగా చిరంజీవి



**ఎమ్మిగనూరు ఫిబ్రవరి 09(ప్రజా జ్యోతి):**స్థానిక పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్ర ఉత్తమ వైద్యుడిగా ప్రశంసలు అందుకున్న చిరంజీవిని పలువురు వైద్యులు సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా తోటి వైద్యుడు రాష్ట్ర ఉత్తమ వైద్యుడిగా ఆదుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో వైద్యులు, సిబ్బంది ఆయనకు శాలువా కప్పి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు.

# మఠాధిపతిగా వెంకటాద్రి స్వామి వారి పట్టాభిషేకం మహోత్సవం



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 09 ప్రజా జ్యోతి న్యూస్** : స్థానిక విశ్వరూప నగర్ నందు కె,రామాచారి విశ్వకర్మ వారి స్వగృహం నందు పత్రిక ప్రతినిధులతో మాట్లాడుతూ కందిమల్లాయపల్లి బ్రహ్మంగారిమఠం జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం ఎనిమిదవ తరం 12వ మఠాధిపతిగా శ్రీశ్రీశ్రీ వీర భోగ వసంత వెంకటాద్రి స్వామి వారు ఈనెల 26వ తారీకు ఫాల్గుణ శుద్ధ ఏకాదశి రోజున మధ్యాహ్నం 12:10 గంటలకు పట్టాభిషేక మహోత్సవము జరుపుటకు మఠం ఆస్థాన సిద్ధాంతులు నిర్ణయించారు కావున ఈ కార్యక్రమంలో భగవత్ భక్తులు, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామివారి మరియు శ్రీ పరమేశ్వరి స్వరూపిణి జగన్మాత ఈశ్వరి మహాదేవి అమ్మవారి భక్తులు సంఘ నాయకులు స్వామి వారి పట్టాభిషేక కార్యక్రమాన్ని తిలకించాలని రామాచారి విశ్వకర్మ తెలియజేయడం జరిగింది.

# మందలూరులో పార్వేట ఉత్సవాలు.



**రుద్రవరం ఫిబ్రవరి 09 ప్రజా జ్యోతి న్యూస్** : రుద్రవరం మండలంలోని మందలూరు గ్రామంలో సోమవారం పార్వేట ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ పల్లకి ఆళ్లగడ్డ మండలం జంబలదిన్నె నుంచి మంద లూరు గ్రామ సమీపంలోకి రాగానే గ్రామ పెద్దలు ఆనవాయితి ప్రకారము డప్పులు,మంగళ వాయిద్యాలతో ఉత్సవ పల్లకిని గ్రామంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపిక చేయబడిన తెలుపుపై ఉత్సవ పల్లకిని కొలువు తీర్చు గ్రామస్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# భోగేశ్వర స్వామిని దర్శించుకున్న గుమ్మనూరు నారాయణ కుటుంబ సభ్యులు




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** : పట్టణంలో నివాసముంటున్నటువంటి బోయ వెంకటేష్ శివ మాల ధరించి కొండకు బయలుదేరుతున్నందున వెంకటేష్ గుమ్మనూరు నారాయణ కుటుంబ సభ్యులను ఆహ్వానించారు అందులో భాగంగానే సోమవారం గుమ్మలూరు నారాయణ కుటుంబ సభ్యులు ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం భోగేశ్వర స్వామిని కుటుంబ సభ్యులతో దర్శించుకునేందుకు వచ్చారు అక్కడ ఉన్నటువంటి ఆలయ కమిటీ సభ్యులు నారాయణ కుటుంబ సభ్యులను మేళతాళాలతో ఆహ్వానించారు అనంతరం గుమ్మలూరు నారాయణ మాట్లాడుతూ నేను ఇక్కడకు రావడం నాకు పూర్వజన్మ అదృష్టం ఎందుకంటే శ్రీకృష్ణదేవరాయల కాలంలో వెలిసినటువంటి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ భోగేశ్వర స్వామి దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉంది ఎందుకంటే ఎంతమంది శత్రువులు ఉన్న ఎవరు ఎన్ని చెప్పినా భక్తి అనే మార్గంలో ఉంటే మనం ఎప్పటికీ ఏ పని చేసిన విజయాలు సాధిస్తారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వడ్డే రాము,షేక్షావలి,కత్రిమల సుబ్బు,చిన్న అశోక్, వేములపల్లి ధనుంజయ,వంశీ, మరియు విష్ణు ,పటాన్, సాయి ,కిరణ్, నరసింహ,భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు నష్టం చేసే వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి

### ఎన్ఆర్ఈజీఎస్ పేరుతోనే పాత చట్టాన్ని కొనసాగించాలి


### భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 09 ప్రజా జ్యోతి న్యూస్** : కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ స్థానంలో వి బి జి రామ్ జి చట్టాన్ని తెస్తూ చేసిన జీవోను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఆళ్లగడ్డ ఎంపీడీవో గారికి నిరసనతో కూడిన డిమాండ్స్ తో కూడిన మెమరాండము సమర్పించడం అయినది. ఈ సందర్భంగా సిపిఐ ఆళ్లగడ్డ కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ కేంద్రం తెచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని కేంద్రమే 90 శాతం నిధులు భరించి పాత చట్టాన్ని అమలు చేయాలని 200 రోజులు పని దినాలు కల్పించి పని అడిగిన వెంటనే పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఉపాధి కూలీలకు పని కల్పించలేని పక్షంలో సంవత్సరంలో 12 వేల రూపాయలు ఇవ్వాలని ఉపాధి కూలీలు పనిచేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని 10 డిమాండ్లతో కూడిన మెమరాండము ఆళ్లగడ్డ ఎంపీడీవో కి సమర్పించడం అయినది ఈ కార్యక్రమంలో ఇసుక పల్లె శాఖ కార్యదర్శి మధు ఆళ్లగడ్డ సి పి ఐ నాయకులు లక్ష్మీపతి రామంజి మధు పుల్లయ్య దాసరయ్య పాల్గొన్నారు.

# తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న పిన్నింటి వెంకట భానోజీ నాయుడు

- అలిపిరి మెట్లు నుండి కాలినడకన వెంకన్న సన్నిధి చేరుకున్న భానోజీ
- భానోజీకి ఆశీర్వాదం అందజేసిన వేద పండితులు
- ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు



**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్:**కలియుగ ప్రత్యక్ష దైవం అయినటువంటి శ్రీ తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామిని రణస్థలం పంచాయతీ సర్పంచ్ ,ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అలిపిరి మెట్ల మార్గాన పయనించి వెంకన్న సన్నిధికి చేరుకున్నారు. దర్శనం అనంతరం భానోజీకి వేదపండితులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో గల ప్రజాప్రతినిధులు , పంచా యతీ, గ్రామీణ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో , ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. జిల్లాలో శాంతి ,అభివృద్ధి ,ఐక్యత కొనసాగించాలని కోరారు.వీరితోపాటు సెంట్రల్ గవర్నమెంట్ అధికారి బాబు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం.


- ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి

### దరఖాస్తు చేసుకున్న రెండు నెలలలోనే లబ్ధిదారులకు అందిన సాయం

### హోళగుంద మండలానికి చెందిన 14 మందికి అందిన సీఎం సహాయనిధి

### సీఎం సహాయనిధి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి

### సి ఎం,ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి కి ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారులు



**హోళగుంద, ఫిబ్రవరి 09,ప్రజా జ్యోతి న్యూస్ –** పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం అని, పేద కుటుంబాలు వైద్యశీకోసం దరఖాస్తు చేసిన వెంటనే సీఎం సహాయ నిధి నిధులు మంజూరు చేస్తున్నారని ఆలూరు టిడిపి ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి అన్నారు.సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా శ్రీమతి వైకుంఠం జ్యోతి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుభాన్, సింగల్ విండో చైర్మన్ విష్ణు రెడ్డి , వైకుంఠం యూత్ గిరి,బూత్ కన్వీనర్లు తాహెర్, వలి బాషా, శాలి.అమాన్, ఐ టీడీపీ హనుమంతు,మండల మైనార్టీ కార్యదర్శి ఇలియాస్ చేతుల మీదుగా హోళగుంద మండలానికి చెందిన లబ్ధిదారులైన సయ్యద్.హబీబ్ – రూ.59,879/-, బి. ప్యారిమా బీ – రూ. 20,541/-, హరిజన పావని – రూ.40,795/-, గోపాల్ రూ.43727/-, విమల రూ. 16000 రూపాయలతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 14 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వైకుంఠం శివప్రసాద్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న రెండు నెలల కాలంలోనే లబ్ధి చేకూరడం నియోజకవర్గంలో ఇదే ప్రథమ మని, ప్రజా సంక్షేమానికి టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి కట్టుబడి ఉన్నార నడానికి ఇదే నిదర్శనమని అన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలు కలిపి 49 లక్షల 14 వేల రూపాయలు సీఎం సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు నేరుగా అందించడం జరిగింది అని తెలిపారు.చంద్రబాబు నాయుడు నాయకత్వం లో కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి తోపాటు ప్రజా సంక్షేమంతో దూసుకెళ్తున్నామని అన్నారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ముఖ్యంగా అభివృద్ధిలో వెనుకబడిన ఆలూరు నియోజకవర్గాన్ని ఇన్చార్జి బాధ్యతలు చేపట్టిన నాటినుండి గ్రామ గ్రామాన అభివృద్ధి పరుస్తు న్నామని అన్నారు.ఆపదలో ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు,మంత్రి నారా లోకేష్ కు,లబ్ధి చేకూరేలా పటిష్ట చర్యలు తీసుకున్న ఆలూరు టిడిపి ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి,సహకరించిన జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుభాన్ ,మండల కూటమి నాయకులకు లబ్ధిదారులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మం డలాల కూటమి నాయకులు, కార్యకర్తలు ,లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చలసాని విజయకుమార్ గెలుపుకై విస్తృత ప్రచారం



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 09 ప్రజా జ్యోతి న్యూస్** : రాష్ట్ర న్యాయవాదుల సంఘ ఎన్నికల్లో ఆళ్లగడ్డ కోర్టు న్యాయవాది చలసాని అజయ్ కుమార్ ను గెలిపించాలని కోరుతూ సోమవారం ఆళ్లగడ్డ కోర్టులో ఐ ఏ ఎల్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈనెల 13న జరగనున్న ఏపీ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్) జాతీయ ప్రధాన కార్యదర్శి చలసాని అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. భారత న్యాయవాదుల సంఘం (ఐ ఏ ఎల్ )రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రంగనాథ్,రాష్ట్ర కార్యదర్శి రాగుల రాముడు, సీనియర్ న్యాయవాదిఖ. రామాంజనేయులు. వెంకటేశు లు కలిసి ఆళ్లగడ్డ కోర్టులో అజయ్ కుమార్ సీరియల్ నెంబర్ 4 కు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి, వేయించి గెలిపించాలని తద్వారా న్యాయవాదుల సమస్యలు పరిష్కరించేందుకు న్యాయవాదుల సంఘం ఐఏఎల్ తరఫున ఇప్పటికే విశేషమైన కృషి చేస్తున్నందున రానున్న కాలంలో న్యాయవాదుల సంక్షేమం కోసం,జూనియర్ న్యాయవాదుల సమస్యల కోసం న్యాయవాదులు తనను ఎప్పుడు సంప్రదించిన తక్షణమే స్పందించి న్యాయవాదులను ఆదుకునేందుకు తప్పకుండా కృషి చేస్తారని హామీ ఇచ్చారు. కరోనా వచ్చిన విపత్కర సమయంలో న్యాయవాదులను ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా న్యాయవాదులు ప్రాక్టీస్ చేసేందుకు అవసరమైనటువంటి డైరీ, నూతన చట్టాల సెక్షన్లకు సంబంధించిన విలువైన పుస్తకాలను ముద్రించి న్యాయవాదుల ప్రాక్టీస్ కు ఉపయోగపడే విధంగా కృషిని కొనసాగిస్తున్నారని ఈ న్యాయవాదుల ఎన్నికల్లో ఇలాంటి సేవాభావం దృక్పథం కలిగిన అంకితభావం కలిగిన వ్యక్తులను గెలిపించడం ద్వారా న్యాయవాదుల సమస్యల పరిష్కారం అవుతాయని, న్యాయవాదులు ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటును చలసాని అజయ్ కుమార్ కు ఓటు వేసి, వేయించి గెలిపించాలని .కె. రంగనాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి రాగుల రాముడు వెంకటేశు తదితరులు అభ్యర్థించడం జరిగింది.

# తిరుమల లడ్డు కల్తీ నెయ్యి పై సీఎం చంద్రబాబు సమాధానం చెప్పాలి.

### కూటమి ప్రభుత్వం నాయకులే కల్తీ నెయ్యి సూత్రధారులు..




**ముత్తుకూరు, ఫిబ్రవరి 9( ప్రజా జ్యోతి)** తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనలోనే తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు కల్తీ జరిగిందని ఈ విషయంపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పాలని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నెల్లూరు శివప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం మండల కేంద్రం లోని ఆ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. తిరుమల లడ్డు విషయంలో నెయ్యి కల్తీ జరిగిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు, భక్తులు మనోభావాలు దెబ్బతీసే విధంగా అసత్య ప్రచారాలు చేస్తూ తిరుమల లడ్డు విషయంలో ఎవరు కల్తీకి పాల్పడి అపచారాన్ని మూట కట్టుకున్నారో సాక్షాత్తు కలియుగం దైవం అయినటువంటి వెంకటేశ్వర స్వామి వారిని కచ్చితంగా శిక్షిస్తారని అన్నారు,కూటమి ప్రభుత్వం నాయకులు 2024 సంవత్సరంలో అప్పట్లో నెయ్యి ట్యాంకర్లు దేవస్థానం వద్దకు వెళ్ళగా తిరిగి పంపించిన విషయాన్ని గుర్తు చేశారు, తిరుమల లడ్డు కల్తీ నెయ్యి విషయంలో ప్రధాన సూత్రధారులు కూటమి ప్రభుత్వం నాయకులేని ఆరోపించారు .దర్యాప్తు సంస్థలు క్షేత్రస్థాయిలో విచారణ చేయగా అసలు విషయాలు బయటకు వచ్చాయన్నారు. నూటికి నూరు శాతం చంద్రబాబు ప్రభుత్వం లోనే జరిగిన కల్తీకి ఆయనతోపాటు జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ మౌనం వీడిసమాధానం చెప్పాలన్నారు. 2024 సంవత్సరంలో నెయ్యి ట్యాంకర్లు లో క్వాలిటీ లేదని ల్యాబ్ లో నిర్ధారణ కాగా మరల దొడ్డి దారిలో అదే టాంకర్లు తిరుమలకు వచ్చినట్లు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి విమర్శించారు. దర్యాప్తు సంస్థలు ఈ ట్యాంకర్లలోనే కల్తీ జరిగిందని నిర్ధారించి 64 పేజీలు నివేదిక తయారు చేశారని ఆయన పేర్కొన్నారు. పెద్దన్న పాత్ర పోషించాల్సిన ఆయన భక్తుల మనోభావాలు దెబ్బ తీశారని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అన్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, సర్పంచ్ ప్రతాప్, ఎంపిటీసీ సభ్యులు షేక్ నవీద్ భాషా, వెంకటేశ్వర్లు, పెడకాల శివ, మాజీ సర్పంచ్ కట్టా సుబ్రహ్మణ్యం, పార్టీ నాయకులు గండవరం సూరి, గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ గోపాల్, రైతు సంఘం నాయకులు పోచారెడ్డి చెంగారెడ్డి , సమాచార హక్కు చట్టం వింగ్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ ఈ ఐ ఎల్ ఎనర్జీకి జాతీయ పవర్--జెన్ వాటర్ మేనేజ్మెంట్ అవార్డులు.




**ముత్తుకూరు, ఫిబ్రవరి 9( ప్రజా జ్యోతి )**భారతదేశంలోని అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదా రుల ఒకటైన ఎస్.ఈ .ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ యాజమాన్యం సి ఈఈ 4వ నేషనల్ పవర్ జెన్ వాటర్ మేనేజ్మెంట్ అవార్డుల్ల మూడు అగ్ర పురస్కారాలను సాధించినట్లు ప్రాజెక్టు సీఈవో జన్మే జయ మహా పాత్ర సోమవారం మీడియాకు తెలియజేశారు. ప్రాజెక్టుకు గర్వంగా ఉందన్నారు. ఈ అవార్డులు, థర్మల్ పవర్ రంగంలో స్థిరమైన జల నిర్వహణ, నవీనతకు చేసిన కృషిని గుర్తిస్తూ ప్రదానం చేయబడతాయి అన్నారు. బి. శ్రీనివాస్, హెడ్ -- ఆపరేషన్స్ సపోర్ట్ ఌ అసెట్ పనితీరు, మరియు తిరుమురుగన్ కృష్ణన్, మేనేజర్ ఈ అవార్డులను ఢిల్లీలో అందుకున్నారు. ఎస్ ఈ ఐ ఎల్ ఎనర్జీ మూడు విభాగాల్లో అవార్డులను సాధించినట్లు తెలియజేశారు. నేషనల్ వాటర్ ఎఫిషియంట్ ఐ పి పి కోల్ ప్లాంట్ ఆఫ్ ది ఇయర్,నేషనల్ ఇన్నోవేటివ్ వాటర్ కన్జర్వేషన్ , ఆప్టిమైజేషన్ ప్రాక్టీసెస్ ప్లాంట్ ఆఫ్ ది ఇయర్ ,నేషనల్ వాటర్ ఎఫిషియంట్ యూనిట్ -- కోల్ (1,000 నుండి 1,500 మెగావాట్లు) ఉన్నట్లు సీఈఓ పేర్కొన్నారు. పారిశ్రామిక అభివృద్ధిలో ప్రాజెక్ట్ యాజమాన్యం గ్రీన్ బిల్డింగ్ మరింతగా అభివృద్ధి చేస్తూ పెద్ద సంఖ్యలో మొక్కల నాటి పర్యావరణాన్ని రక్షిస్తుందని సీఈఓ అన్నారు.

# హృదయాన్ని కదిలించే!...



**వి.ఆర్.పురం,ఫిబ్రవరి9(ప్రజాజ్యోతి)**హృదయాన్నికదిలించే ఈఫొటో,కల్మషంలేని గిరిజన మహిళ ఔన్నత్యాన్నిచూపుతోంది.వడిలో చిన్నపాప,నెత్తినబుట్ట,ఆవెనుకనే అర్ధనగ్నంగా"బాబు"ఏజెన్సీలో ఇలాంటిసంఘటనలుఎన్నో చిట్టడివిలో"చిన్న పిల్లలతో" ఆగిరిజనమహిళ పడేకష్టం కన్నీళ్లు తెప్పిస్తుంది.కనీసం కాలికి చెప్పులు కూడా లేనిపరిస్థితి .ప్రభుత్వాలు, అధికారులు,ఐ.టి.డి.ఏ ,ప్రాజెక్టు ఆఫీసర్ గిరిజ నగ్రామాల్లో దృష్టిపెట్టాలని,మౌలిక సదుపాయాల ఏర్పాటులో పథకాలు గిరిజనులకు చేరాలని,గిరిజన మహిళల అభ్యున్నతి కోసం కొత్త కొత్త ప్రణాళికలు సిద్ధం చేయాలని, నట్టడివిలో "ఇప్పుపూల" కోసం ఎర్రనిఎండనిసైతం లెక్కచేయకుండా! కుటుంబం కోసం పిల్లల కోసం ఆ గిరిజన మహిళ పడే తాపత్రయం ఓ అద్భుతం!..

# పుట్టిన గడ్డపై పూర్వపు విద్యార్థి మమకారం.

### మాకొడికి పాఠశాల అభివృద్ధికై రూ.50,000 భారీ విరాళం.

### పూర్వపు విద్యార్థి ఎం.నవీన్ కుమార్ సహకారంపై గ్రామ ప్రజలు ప్రశంసలు.




**కళ్యాణదుర్గం : ఫిబ్రవరి 9,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** శెట్టూరు మండలం మాకొడి గ్రామంలో ఎమ్మెల్యే సురేంద్ర బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన అక్షర మహా యజ్ఞానికి తమ వంతు సాయంగా నేనున్న అం టూ ముందుకొచ్చిన మరో వ్యక్తి మాకోడికి గ్రామ వాసి ఎం.నవీన్ కుమార్ తాను చదువుకున్న పాఠశాల బాగుండాలి,తనలాగే మరెంతో మంది విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే ఉదాత్తమైన ఆశయంతో ఒక పూర్వ విద్యార్థి తన ఉదారతను చాటుకున్నారు.నవీన్ కుమార్ ప్రస్తుతం బెంగళూరులో సాఫ్ట్వేర్ ఇంజనీర్గా స్థిరపడినా,తన ఊరిని,చదువుకున్న బడిని మమరువలేదు.ఈ క్రమంలో ?పాఠశాల అభివృద్ధి కోసం నవీన్ కుమార్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొత్తం రూ.50,000 విరాళాన్ని ప్రకటించారు.ఇందులో భభాగంగ రూ.25,000/- నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు గారికి అందజేయడం జరిగింది.వస్తు రూపంలో మిగిలిన రూ.25,000/ తో పాఠశాలకు అవసరమైన విద్యా సామాగ్రిని త్వరలోనే సమకూరుస్తానని ఆయన హామీ ఇచ్చారు.నేను ఈ స్థాయిలో ఉండటానికి పునాది వేసింది ఈ పాఠశాలనే.అందుకే నా వంతుగా పాఠశాల అభివృద్ధికి చిన్న సహాయం చేస్తున్నానని ఈ సందర్భంగా నవీన్ కుమార్ పేర్కొన్నారు.పూర్వపు విద్యార్థి నవీన్ కుమార్ సహకారంపై గ్రామప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.?ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి యువత,ముఖ్యంగా పూర్వ విద్యార్థులు ఇలా ముందుకు రావడం ఎంతో స్ఫూర్తిదాయకమని గ్రామస్థులు మరియు ఉపాధ్యాయ బృందం కొనియాడారు.నవీన్ కుమార్ చూపిన చొరవను అభినందిస్తూ,ఆయనకు పాఠశాల తరపున ప్రతేక కృతజ్ఞతలు తెలిపారు.

# పోరుమామిళ్ల లో ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.CITU పిలుపు

**పోరుమామిళ్ల అర్బన్ ఫిబవరి 09(ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని వెంటనే కొనసాగించాలి. నల్ల లేబర్ కోడ్ చట్టాలను వెంటనే రద్దు చేయాలి. బిజెపి ప్రభుత్వం40% నిధుల భారం రాష్ట్రాల మీద వేసి తప్పుకోవడం దుర్మార్గం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ .భైరవప్రసాద్ 9 /2 /2026 ఉదయం 10 గంటలకు స్థానిక పోరుమామిళ్లలోని ఉపాధి ఆఫీసు లో ఏ.పీ ఫీల్డ్ అసిస్టెంట్లు యూనియన్ (సిఐటియు అనుబంధం) దేశంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేదల హక్కుగా ఉన్నటువంటి ఈ రోజుల్లో ఉపాధి హామీ చట్టం కేంద్ర ప్రభుత్వం 60% రాష్ట్ర ప్రభుత్వం 40% విధించి ఉపాధి హామీ ఎత్తివేసే చందంగా ఉందని ప్రతి ఉపాధి కూలీకి ఉదయము మధ్యాహ్నము ఫేస్ వ్యాపులు పెట్టడం దుర్మార్గమని ఫిబ్రవరి 12 దేశవ్యాప్తిసమ్మె జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేయడం జరిగింది



ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్.భైరవ ప్రసాద్ మాట్లాడుతూ భారత దేశంలో జాతీయ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కమ్యూనిస్టులు అయినటువంటి సిపిఎం పార్టీ 2005 లో యూపీఏ గవర్నమెంట్ కు మద్దతు ఇచ్చి పేదల పక్షాన నిలబడి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 2006లో అమలు జరిగిందని ఆ రోజు నుంచి ఈరోజుటి వరకు పేదలకు ఉపాధి హామీ ఎన్నో కుటుంబాలకు ఆసరాగా నిలిచి ఉన్నదని వారన్నారు 10% రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం 90% ఇస్తున్నటువంటి ఈ ఉపాధి హామీని ఇప్పుడు బిజెపి ప్రభుత్వం దుర్మార్గంగా 60% కేంద్ర ప్రభుత్వం 40% రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని పార్లమెంటులో బిల్లు చేయడం సిగ్గుచేటని వారు అన్నారు అదేవిధంగా ఉపాధి పనికి పోతే ప్రతి కూలీ ఉదయము మధ్యాహ్నము ఫేస్ వ్యాపులు చేస్తేనే డబ్బులు పడుతుందని లేని పక్షం అయితే ఏ ఒక్క కూలికి కూలీ డబ్బులు రాదని వారు ఆవేదన వ్యక్తపరిచారు ఉపాధి కూలీల కడుపు కొట్టడం అంటే బిజెపి ప్రభుత్వం చేయడం అని అర్థమనిచాలా దుర్మార్గ ప్రభుత్వమని వారన్నారు కూలీలు ఏమన్నా ఉద్యోగస్తులా? అని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నో ఒడిదుడుకులతో పేదలకు మహాత్మా గాంధీ పేరు పెట్టి ఉపాధి పని పెడితే ఈ ఉపాధి పనిని బిజెపి ప్రభుత్వం ఎత్తి వేసే చందంగా పేస్ వ్యాప్ లు పెట్టడం దుర్మార్గమన్నారు జాతీయ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి ఈ చట్టాన్ని ఎత్తివేస్తే ఈ ఉపాధి లో పని చేస్తున్నటువంటి ఏపీవోలు ఏపీడీలు ఈసీ లో టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కోల్పోవడం జరుగుతుందని వారు అన్నారు ఇలాంటి దుర్మార్గమైన బిజెపి ప్రభుత్వాన్ని ఎండగట్టే దానికి పెద్ద ఎత్తున ఉద్యోగస్తులు కార్మికులు ఉపాధి మేటీలు కూలీలు పెద్ద ఎత్తున 12వ తేదీ జరగబోయే ఈ సమ్మెలో పాల్గొని ఈ ఉపాధి హామీ చట్టాన్ని భద్ర పరుచుకోవాలని వారు అన్నారు. కేంద్రము 2025 కొత్త చట్టంలో ఏడాదికి 25 రోజులు పెంచారు కానీ పనిచేయడానికి గ్యారెంటీ లేదని ప్రభుత్వం ఇచ్చినప్పుడే మనం పని చేయాలని వారు అన్నారు ఏడాదిలో 60 రోజులు పని ఉండదు. అంతేకాకుండా ప్రభుత్వం ప్రకటించిన గ్రామాల్లోని పని ఉంటుందని వారు అన్నారు మనం కోరిన ప్రతి గ్రామంలో పని ఇవ్వాలని గ్యారెంటీ లేదని బిజెపి ప్రభుత్వం నిర్ణయం చేసిందన్నారు కేంద్రం 60 శాతం ఇస్తే రాష్ట్రం 40 శాతం పెంచాలి అంటే పదివేల కోట్లు ఖర్చు అయితే రాష్ట్రం నాలుగు వేల కోట్లు బరాయించాలని వారు అన్నారు రాష్ట్రాలు ముందుగానే నిధులు నిధులు కేటాయించాలంటా?రాష్ట్రాలలో అంత నిధులు కేటాయించ కలేకపోతే కేంద్రము ఆ 60 శాతం నిధులు ఇవ్వదని వారన్నారు ఫలితంగా ఉపాధి గ్యారెంటీ అనేది ఉండదని వారన్నారు ఇకనుండి ప్రతి ఒక్కరూ రెండు పూటల పని చేయాలి ఈ పని తర్వాత మన సొంత పని చేసుకునే అవకాశం ఉండదని వారు ఆవేదన వ్యక్తపరిచారు ఇక ఆన్లైన్ మస్టర్లు వేస్తారు నెట్ సరిగా లేకపోతే పని చేసినా మాస్టర్ ఉండదు. రాష్ట్రాలకు గ్రామాలకు హక్కులు ఉండవు. అన్ని కేంద్రమే చూసుకుంటుంది ఒక్క మాటలో చెప్పాలంటే గాంధీ పేరుతో ఉన్న పేదలకు అనుకూలమైన ఈ చట్టాన్ని ఒకేసారి తొలగిస్తే ప్రజలు తిరగబడతారని కేంద్రం 125 రోజులు పెంచారు ఇది చాలా మంచి చట్టం అని నమ్మింప చేస్తుందని వారు ఆవేదన వ్యక్తపరిచారు అంతేకాదు మహాత్మా గాంధీ పేరును తొలగించి ఆయన హత్య చేసిన గాడ్సే పేరు వచ్చేలా జి రామ్ జి అంటే నా దూరాం ఘాట్సే అని పేరు పెట్టారు మోడీ ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని ఏడాదికి 200 రోజులు పని కనీస వేతనం 600 రూపాయలు పెంచాలని జరిగే ఈ 12వ తేదీ జరిగే ఈ సమ్మె ఉద్యమంలో పెద్ద ఎత్తున ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు మేటీలు కూలీలు భాగస్వాములవై పెద్ద ఎత్తున పాల్గొని వారన్నారు కార్మిక చట్టాలు బ్రిటిష్ కాలంనుంచి 29 ఉంటే ఇప్పుడు బిజెపి ప్రభుత్వం నాలుగు కోడ్లుగా విభజించి కార్మికుల పై ఉక్కుపాదం మోపి పూర్తి గా తనకబంధహస్తాలలో బిజెపి ప్రభుత్వం పెట్టుకొని ఉందని. ఈ నెల 12వ తేదీ బేస్తవారము దేశవ్యాప్తసమ్మెలోకార్మికులకు కర్షకులకు అందరికీ ఈ సమ్మెలో పాల్గొనాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు యనమల రజినీ,రంగయ్య నారాయణస్వామి భరత్ ,రవి, వెంకటేశ్వర్లు తిరుమలయ్య తిరుపేలయ్య గురు పవన్ రామకృష్ణ సిద్దయ్య కవిత రమాదేవి మద్దిలేటి రామ్మోహన్ ఉపాధి మేటీలు మస్తాన్ గౌస్యాబేగం రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు అభినందనలతో .. యన్ .భైరవ ప్రసాద్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు.

# గుడాల గోపి ఎదుగుదలను అడ్డుకునే నీచ రాజకీయ కుట్రలు భగ్నం

**-- బీసీ నాయకత్వంపై దుష్ప్రచారాన్ని తిప్పికొట్టిన పోడూరు వైఎస్ఆర్సిపి.**

**బీసీ నేతను రాజకీయంగా అణచివేయాలన్న కుట్రలకు పోడూరు మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వీరస్వామి ఘాటు హెచ్చరిక.**

**2029లో పాలకొల్లు వైఎస్ఆర్సిపి కైవసం ఖాయం.**




**పోడూరు ఫిబ్రవరి 9 మనం న్యూస్ :** పాలకొల్లు నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి ఇన్చార్జిగా ప్రజల్లో విశేష ఆద రణ పొందుతున్న గుడాల గోపాలకృష్ణ (గోపి) నాయకత్వాన్ని దెబ్బతీసేందుకు కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని పోడూరు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కొర్రపాటి వీరస్వామి తీవ్ర పదజాలంతో ఖండించారు. గుడాల గోపిని మార్చేస్తున్నారంటూ, పనితీరు బాలేదంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో చేసిన దుష్ప్రచారమేనని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోడూరు మండల పరిధిలోని కొమ్ము చిక్కాల, వేడంగి, జిన్నూరు, మట్టపర్రు, పెనుమాదం, అప్పన్న చెరువు, వద్దిపర్రు, రావిపాడు గ్రామాలను గుడాల గోపి పట్టించుకోవడంలేదంటూ కొందరు కావాలనే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గుడాల గోపి నిరంతరం నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తున్నారని ఆయన స్పష్టంగా చెప్పారు.బీసీ వర్గానికి చెందిన గుడాల గోపాలకృష్ణ రాజకీయంగా వేగంగా ఎదుగుతుండటాన్ని తట్టుకోలేక, ఆయనను 2029 ఎన్నికల బరిలో నిలువకుండా చేయాలన్న లక్ష్యంతో మీడి యాను అ డ్డం పెట్టుకుని కావాలనే అసత్య ప్రచారం సాగిస్తు న్నారని కొర్రపాటి వీరస్వా మి తీవ్ర స్థాయిలో మం డిపడ్డారు. ఇలాంటి నీచ రాజకీయ కుట్రలకు పోడూరు మండలంలోని వైఎస్ఆర్సిపి శ్రేణులు ఏ మాత్రం లొంగబోవని ఆయన హెచ్చరించారు. పార్టీని మరింత బలోపేతం చేయడంలో భాగంగా త్వరలోనే గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి, కార్యకర్తలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చే కార్యక్రమా లు చేపడుతున్నామని తెలిపారు. గుడాల గోపి నాయకత్వంపై పూర్తి విశ్వాసంతో మండలంలోని నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగుతున్నారని స్పష్టం చేశారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న వైఫల్య పరిపాలనతో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, దాని ప్రభావం 2029 ఎన్నికల్లో స్పష్టంగా కనిపిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో పాలకొల్లు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కైవసం అవుతుందని, గుడాల గోపాలకృష్ణ ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని అన్నారు.అదే విధంగా రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి తిరిగి అధికారంలోకి వచ్చి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం అనివార్యమని కొర్రపాటి వీరస్వామి పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. గుడాల గోపి నాయకత్వంలో పాలకొల్లు నియోజకవర్గం రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపికి కంచుకోటగా మారుతుందని ఆయన స్పష్టం చేశారు.

# సంస్థగతంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఏర్పాటు

## 120 మంది పురుష, 50 మహిళలను, గ్రామ కమిటీలో భాగస్వామిని చేస్తూ...



**గుంతకల్లు ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):** మండలంలోని నెలగొండ గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని గ్రామ సర్పంచ్ పాటిల్ భాగ్యమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కమిటీ లో గ్రామ అధ్యక్షుడు మరియు ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యు లు తో పాటు అనుబంధ సంఘాలు కార్యవర్గ సభ్యులను ఏర్పాటు చేస్తూ గ్రామ అధ్యక్షుడుగా డి. చాముండి, మహిళా గ్రామ అధ్యక్షురాలుగా వా. నాగలక్ష్మమ్మ, తోపాటు 180 మంది కార్యవర్గ సభ్యులతో పూర్తిస్థాయిలో గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ సంబంధించిన పత్రాల ను సోమవారం గుంతకల్లు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మరియు సమన్వయకర్త వై.వెంకట్రామిరెడ్డి ని కలిసి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జి. కిష్టప్ప,జయరామిరెడ్డి, తిరుపాలు,గ్రామ ఉపాధ్యక్షు డు గోవిందు, బిసి సెల్ మండల అధ్యక్షులు అశోక్, ఎస్టి సెల్ ఉపాధ్యక్షులు వై.శ్రీనివాసులు, ఎస్.సుంకన్న, పోలింగ్ బూత్ మండల ఉపాధ్యక్షుడు ఆది, కావిలి కదిరప్ప, రామలింగ, తలారి ప్రసాద్, అడవి రామంజి, ఎస్సీ సెల్ నాయకులు నరసప్ప, పలకల రామాంజి, పలకల అంజి, రాజేష్ పాల్గొన్నారు.

# శివోహం సభ్యుల సేవా నిరతి ప్రశంసనీయం



**ఫిబ్రవరి 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** శివోహం సభ్యుల సేవా నిరతి ప్రశంసనీయమని శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారి అన్నప్రసాద సేవలో పాల్గొన్న ప్రజలు తెలిపారు. శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఛైర్మన్ శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి స్థానిక ఆగస్తీశ్వర స్వామి దేవస్థానం ఆవరణంలో నిర్వహించే అన్నప్రసాద సేవలో భాగంగా ఈ సోమవారం దివంగత గుండుమల్ల రామ చంద్రుడు, భార్య సరస్వతి, కుమార్తె గవ్వల వెంకట సుప్రియ, అల్లుడు గవ్వల మల్లికార్జున, కుటుంబ సభ్యుల సహకారంచే దాదాపు 6 వందల మందికి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా శివోహం అన్న ప్రసాద సేవా సంఘం చైర్మన్ రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సోమవారం ఆగస్తేశ్వరుని కృపతో అన్నప్రసాద సేవ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివోహం ఉపాధ్యక్షులు ఎం సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు ఎంవి నారాయణ, లింగారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన వస్తువులను అందించాలి



**లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 09 ప్రజా జ్యోతి :** వ్యాపార రంగంలో ప్రజలకు నాణ్యమైన వస్తువులను అందించి ఆర్థికంగా ఎదగాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని లక్కిరెడ్డిపల్లె టౌన్ లో సారా గిఫ్ట్స్ మరియు గోల్డ్ కవరింగ్ దుకాణంలో రాయచోటి జిన్నా సేవా సంస్థ ప్రతినిధి షరీఫ్, లక్కిరెడ్డిపల్లె కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుకాణానికి వచ్చే ప్రజలకు మెరుగైన నాణ్యమైన వస్తువులను అందించి వ్యాపారంగంలో రాణించాలని ఆకాంక్షించారు. షాపు యజమాని షేక్షా వారిని దుశ్యాలు వాళ్ళతో సత్కరించి దేవుళ్ళ చిత్రపటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శంకర్ నాయుడు, మైనార్టీ నాయకులు బాబ్జాన్, వైయస్సార్సీపి బీసీ నాయకులు లల్లూ యాదవ్, శంకర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థిని. విద్యార్థులకు నాణ్యత తోకూడిన భోజన సదుపాయం కల్పించాలి.

**వార్డెన్. మె ట్రి న్లకు ఏ. టి.డబ్ల్యూఓ.కూడ వెంకటరమణ సూచన.**



**అనంతగిరి మండలం. ఫిబ్రవరి 9.ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్. :** అనంతగిరి మం డల కేంద్రమైన అనంతగిరి ఏ. టి. డబ్ల్యూ కార్యాలయంలోసోమవారం నాడు అనంతగిరి మండల ఏ. టి.డబ్ల్యూఓ కూడవెంకటరమణ గిరిజన బాలికల. బాలుర వసతి గృహ వార్డె న్లు. మీట్రిన్లతో సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా తగిన సూచనలు సలహాలు చే స్తూ గిరిజన విద్యార్థి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన భోజన సదుపా యాన్ని సంబంధిత హాస్టల్ వార్డెన్లు. మీట్రిన్లు తూచా తప్పకుండా పాటించి రోజువారి మెనూ ప్రకారం నాణ్యత కూడిన రుచికరమైన వంటకాలు చేసి భోజన సదుపాయం కల్పించాలని ఏ.టి.డబ్ల్యూ వెంకటరమణ కోరారు. బాధ్యతగా వ్యవహరించి పిల్లలకు సొంత పిల్లలగా చూసు కోనాడే మనసుకు ప్రశాంతత ఉంటుందని అటువంటి భాగ్యం కలగా లంటే మీరు చేసిన సహాయం పని బట్టి ఉంటుందని ఈ విషయం గమనించి ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలని ఆయన కోరారు. విధి నిర్వహణ లో గాని విద్యార్థి. విద్యార్థినుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన భోజన సదుపాయంలో ఎటువంటి అవకతవకలు జరిగిన కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అధికారి అన్నారు.

# సేవా పురస్కార అవార్డును అందుకున్న దేవినేని ధర్మతేజ.

**మేనమామ..ఎమ్మెల్యే అమిలినేని చేతుల మీదుగా అవార్డు.**

**భావోద్వేగంలో మునిగిపోయిన మేనల్లుడు ధర్మతేజ.**




**కళ్యాణదుర్గం : ఫిబ్రవరి 9,(ప్రజా జ్యోతి)**,డివిజన్ ఇంఛార్జి శివశంకర్. అనంతపురం జేఎన్టియు గ్రౌండ్లో జరిగిన ఈనాడు యాభై ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మరియు ఈటివి ఛానెల్ ముప్పై ఏళ్ళు పూర్తిచేసుకున్న సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలలో భాగంగా సెంటిమెంట్ దృశ్యానికి వేదికయ్యయి.ఇందులో భాగంగా కళ్యాణదుర్గం శాసన సభ్యులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు వారి మేనల్లుడు దేవినేని ధర్మతేజ కు మధ్య ఉన్న అనుభందం అక్కడికి విచ్చేసిన వారిని ఎంతో ఆకట్టుకుంది.అందుకు ముఖ్యంగా కళ్యాణదుర్గం పరిధిలోని ధర్మతేజ గారు ప్రజలకు చేసిన సేవా కార్యక్రమాలు,ప్రజలకు చేసిన సేవపట్ల,కళ్యాణదుర్గం ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా,తమ మేనమామ అడుగుజాడల్లో నడుస్తూ నిత్యం ప్రజల్లో ఉంటున్న ధర్మతేజ గారికి నేడు ఆ సేవలకు స్ఫూర్తిగా ఈనాడు,మరియు ఈటివి వార్షకోత్సవాల సందర్భంగా ఆయన సేవా పురస్కార అవార్డును స్వంతం చేసుకున్నారు.ఈ అవార్డును స్వంత మేనమామ అడుగుజాడల్లో నడుస్తూ సేవలు అందిస్తున్న ధర్మతేజ గారికి నేడు మేనమామ చేతుల మీదుగా మేనల్లుడు అవార్డు పొందడం పట్ల వారి ఇద్దరి మధ్య ప్రేమానురాగాలు నెలకొన్నాయి.ఈ దృశ్యం పట్ల స్థానికులు వివరిస్తూ అమిలినేని సురేంద్ర బాబు గారే తన జీవితమని,ఆయనే తన సర్వస్వమని భావించే ధర్మతేజ తన ఆరాధ్య దైవమైనటువంటి మామ నుండి సేవా పురస్కార అవార్డును అందుకోవడం చాలా గర్వించదగి నది,సంతోషకరమైనదని,సభాముఖంగా పాల్గొన్న వారు హర్షాన్ని వ్యక్తం చేశారు.ఈ దృశ్యం పట్ల ఆ సమయంలో ఇద్దరి మధ్య నెలకొన్న ఆనందాలు,వెరజల్లాయి.మరియు ఈ సేవా పురస్కార అవార్డుల కార్యక్రమంలో హాజరైన వారిలో పరిటాల సునీత,బండారు శ్రావణి,పల్లె సింధూర రెడ్డి,ప్రముఖుల సమక్షంలో ఈ వేడుక కన్నుల పండువగా సాగింది.నిరంతరం ప్రజా సేవకే అంకితమైన మేనమామ,ఆయనను ప్రాణంగా ప్రేమించే మేనల్లుడు,వీరిద్దరి కలయిక ఈ వేడుకకే ప్రతేక ఆకర్షణగా నిలిచింది.కళ్యాణదుర్గం ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులుగా భావిస్తూ,ఎవరికి ఆపద వచ్చినా,కష్టం వచ్చినా, నేనున్నంటూ భరోసా కల్పిస్తూ,పార్టీలకు అతీతంగా అందరినీ సమానంగా కలుపుకుంటూ పోతున్న ధర్మతేజ గారికి ఈ అవార్డు రావడం మా ఆనందానికి అవధులు లేవని స్థానికులు ,టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# లైసెన్స్ లేకుండా నడిపితే చర్యలు తప్పవు

**-ఎస్ఐ బి. రామకృష్ణ.**




**ప్రజాజ్యోతి కూనవరం పిబ్రవరి 09 :**కూనవరం ప్రాంతంలో ఎస్ఐ బి. రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లైసెన్స్ లేకుండా ఎవరూ వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, అలా జరిగితే తల్లిదండ్రులదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా ఈ తనిఖీలు కొనసాగుతాయని ఎస్ఐ తెలిపారు.

# పాము కాటుతో వ్యక్తి మృతి



**సంతకవిటి , ప్రజాజ్యోతి న్యూస్:**సంతకవిటి మండలం సిరిపురం పంచాయతీ యాగాడిపేట గ్రామానికి చెందిన చీర ఆనంద రావు(50) పాము కాటుకు గురై మృతి చెందాడు. పోలీసులు ,స్థానికులు తెలిపిన వివరాల మేరకు పొందూరు మండలం తుంగపేట సమీపంలో ఉన్న తన సొంత పొలంలో కూలీలకు టీ ఇవ్వడానికి వెళ్లి వస్తుండగా మార్గమధ్యంలో పాము కాటుకు గురయ్యాడు. దీంతో పాము కాటు వేసిన విషయాన్ని గుర్తించిన ఆయన వెంటనే 108 కి ఫోన్ చేసి సమాచారం అందించాడు. అంబులెన్స్ చేరుకునే సమయానికి స్పృహ కోల్పోవడంతో తక్షణమే సమీపములో ఉన్న స్థానిక పొందూరు ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించగా మార్గమధ్యంలో మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఆనందరావు మెకానిక్ షాప్ తో పాటు ఎస్ మీడియా అనే యూ ట్యూబ్ చానల్ ను నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు.ఈయనకు భార్య తో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. పాము కాటు సంగతి తెలియగానే స్తానిక ఎస్. ఐ సత్యన్నారాయణ ఆసుపత్రికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ కు తరలించారు. ఆనందరావు కుమారుడు చీర సతీష్ కుమార్ పిర్యాదు మేరకు ఎస్.ఐ కేసు నమోదు చేశారు.

## మహాశివరాత్రి సందర్భంగా రంప శివాలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని అన్ని సదుపాయాలు కల్పిస్తున్న ఫారెస్ట్ డిపార్ట్మెంట్ బి లోకేష్



**ప్రజా జ్యోతి మారేడిమిల్లి ఫిబ్రవరి 09 :**పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరం రూరల్ రంప గ్రామం 12వ శతాబ్దం చోళుల కాలంలో నాగవంశీయులచే ప్రతిష్ఠ గావించ బడిన శ్రీభ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి ఆలయం లో మహాశివరాత్రి ఉత్సవాలు సందర్భంగాపనులు ప్రారంభం కొండపై రంప జలపాతం వరకు ఉన్న దారినీ మెట్ల దారి , సైడ్ గ్రిల్స్, చేస్తున్నఅభివృద్ధిపనులను పరిశీలించిన ధర్మ ప్రచార భక్త మండలి సమన్వయ కర్త నల్లమిల్లి వేంకటరామారెడ్డి మాట్లాడుతూ.. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు.కొండ పైకి మెట్లదారి, రక్షణ సైడ్ గ్రిల్స్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు చేయించడం జరుగుతుంది అని ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ తెలియ చేసారు.

## ప్రత్తిపాడు గ్రామం లో మురళిరాజు పర్యటన

గూర్రె పాప గారి కుటుంబాన్ని పరామర్శించిన మురళిరాజు



**ప్రజా జ్యోతి రిపోర్టర్:** బి ఎస్ .వి ప్రసాద్ ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు గ్రామం లో గూర్రె పాప కొంతకాలంగా కాలు,చెయ్యలాగి ఆరోగ్యం బాగోలేని కారణంగా బాధపడు తున్నారని వారిని పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి లి5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి ఆ నీరు పేద కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించిన లిప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఢ నరసాపురం పార్లమెంటు పరిశీలకులుఢ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజుఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్ ,ఎంపీటీసీ సింద్రిపు భాస్కర్ ,గోనగాని అజయ్ ,వార్డ్ మెంబర్ తాళ్లపూడి బుజ్జి ,బెరే రాంబాబు ,6వార్డ్ నెంబర్ దొంగరు మల్లేష్, జువ్వల దొరబాబు ,దాడి పుత్రయ్య, జువ్వల రాజు ,గూర్రె వారి కుటుంబ సభ్యులు ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ కు ఘనంగా వీడుకోలు పలికిన గుమ్మనూరు నారాయణ స్వామి




**గుంతకల్లు ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మున్సిపాల్ కమిషనర్ గా విధులు నిర్వహించిన సీఎం ఏ నయీమ్ అహ్మద్ గుంతకల్లు నుంచి ఆదోని మున్సిపాలిటీ కమిషనర్ గా బదిలీ అయ్యా రు. ఈ సందర్భంగా గుంతకల్లు టిడిపి మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి కమిషనర్ కు పూలమాలవేసి, శాలువాతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. గుంతకల్లు మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించి, కష్టపడి పని చేసినందుకు ఎమ్మెల్యే కి, గుంతకల్లు మున్సిపాలిటీకి ఎప్పుడు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి కృషి చేసినందుకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఆదోని మున్సిపాలిటీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న సంద ర్భంగా ఆయనకు గుమ్మనూరు నారాయణస్వామి, మున్సిపల్ కార్యాలయం సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## మల్లకత్తువా చెరువులో మృతదేహం లభ్యం మృతుడు ఇమ్మాన్యుయేల్ వయస్సు(18)గా గుర్తింపు



**పోరుమామిళ్ళ అర్బన్ ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** రెడ్డి కొటాల గ్రామం లోని రెడ్డి మల్లకత్తువా చెరువులో మృతదేహం లభ్యం మృతుడు వివరాలలోకి వెళ్తే కలసపాడు మండలం ముద్దం వారి పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ఇమ్మానుయేలు వయస్సు (18) గుర్తించిన పోరుమామిళ్ల పోలీసులుసంఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు చేపడుతున్న పోరుమామిళ్ల ఎస్ఐ హనుమంతు, సిబ్బంది.

## పిఎంఎస్ఎంఎ కార్యక్రమం క్రింద గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు




**ఫిబ్రవరి 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** స్థానిక వైఎంఆర్ కాలనీలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము టి రోడ్డు 2 నందు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 30 మంది గర్భవతులకు గైనకాలజిస్ట్ డాక్టర్ వల్లంకొండు అనూష వైద్య పరీక్షలు చేసి గర్భవతులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి హిమబిందు, కమ్యూనిటీ ఆర్గనైజర్. ఎం. వి. సుబ్బారెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్. శోభారాణి, పి.సి.పి.ఎన్. డి.టి. ఆక్ట్ పైన గర్భవతులకు తల్లులకు అవగాహన కల్పించారు. గర్భవతులకు రక్తపరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇచ్చారు.

## ఫిబ్రవరి 12న జరిగే జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్లకు హెల్పర్లకు సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం పిలుపు

:నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

:డ్రైవర్ల జీవితాలతో చెలగాటం ఆడే భారత న్యాయ సంహిత చట్టం సెక్షన్ 106 (1)(2) లను రద్దు చేయాలి

:రవాణా రంగ ప్రైవేటీకరణ ఆపాలి, డ్రైవర్లకు రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**డోన్ ప్రజా జ్యోతి :** డోన్ పట్టణంలోని ప్రైవేటు విద్యాసంస్థలు శ్రీ సుధ,శ్రీ చైతన్య,భాష్యం,శ్రీనివాస,అక్షర,శాంజో, రాధాకృష్ణ తదితర స్కూల్ల దగ్గరకు సిఐటియు నాయకులు వెళ్లి స్కూల్ బస్సు డ్రైవర్లకు హెల్పర్లకు ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మె కరపత్రాలను పంపిణీ చేసి సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.శివరాం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక కర్షక ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలకు ఇదేకంగా ముఖ్యంగా లేబర్ కోడ్ల రద్దు కొరకు అఖిలభారత ట్రేడ్ యూనియన్లు సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపుమేరకు ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె జరుగుతున్నదని ఆయన అన్నారు.దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అతి ముఖ్యమైనది రోడ్డు రవాణా రంగమని ఆ రంగంపై ప్రత్యక్షంగా పరోక్షంగా కోట్లాది కుటుంబాలు లారీ డ్రైవర్లు క్లీనర్లు మినీ లారీ డ్రైవర్లు ప్రైవేటు స్కూల్ బస్సు డ్రైవర్లు హెల్పర్లు ఆర్టీసీ ఆటో క్యాబ్ డ్రైవర్లు ఆధారపడి జీవనం సాగిస్తున్నాయన్నారు. రవాణా రంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం ఆదాయ వనరుగా చూస్తున్నాయే తప్ప దానిపై ఆధారపడిన కార్మికుల సంక్షేమం పట్ల ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదన్నారు.వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధాతతంగా అమలు చేయాలని కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రవాణా రంగ ప్రైవేటీకరణ ఆపాలని వాహనాల ఫిట్నెస్ లైసెన్సింగ్ విధానాలు ఆర్టీవోల పరిధిలో కాకుండా ఎటువంటి అనుభవము అర్హత లేని ప్రైవేట్ వారికి అప్పగించడం అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడమేనని ఇది ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యమేనని ప్రజల ప్రాణాలను గాలిలో దీపంలా చేసే హక్కు ప్రభుత్వాలకు ఎంతమాత్రం లేదన్నారు.మహిళలకు ఉచిత బస్సు పథకం వల్ల ఆటో డ్రైవర్ల జీవితాలు దుర్భరంగా మారాయని వారికి మంచి ప్యాకేజీ ఇచ్చి ప్రభుత్వం ఆ కుటుంబాలను ఆదుకోవాలన్నారు.వాహనాలపై అధిక చలానాలు విధించే జీవో నెంబర్ 21ని, రోడ్డు ప్రమాదాలకు డ్రైవర్లను బాధ్యులుగా చేస్తూ ఏడు సంవత్సరాల జైలు శిక్ష పది లక్షల జరిమానా విధించే డ్రైవర్ల మెడకు ఉరితాడు లాంటి న్యాయ సంహిత చట్టం 106-(1)(2) సెక్షన్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.స్కూల్ బస్సు డ్రైవర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని ఫిబ్రవరి 12న జరుగే దేశవ్యాప్త సమ్మెకు సహకరించాలని విద్యా సంస్థల యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్ బస్సు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.మది ్ధలేటి,నాయకులు భాస్కర్,శివ,మహేష్,నాగరాజు ,ధనుంజయ గౌడు, సుబ్బరాయుడు, వెంకటేశ్వర్లు, రంగస్వామి ,ఉదయ్,లక్ష్మణ్ నాయక్,చెన్నప్ప,ప్రసాద్, రవి,భాష,కంబగిరి, మహానంది,ఖాసిం, మాధవ్,రవి,కేశప్ప, గంగాధర్,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతరలో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

--సీఐ కృష్ణంరాజు నాయక్

--చాందిని బండ్లు ఎత్తు తగ్గించి కట్టుకోవాలి

--లిగంగమ్మ జాతర లో డ్రోన్ సీసీ కెమెరాల పర్యవేక్షణ



**లక్కిరెడ్డిపల్లి, ఫిబ్రవరి 09 ప్రజా జ్యోతి :** ఈ నెల 18,19 న జరగబోవు గంగమ్మ జాతర సందర్బంగా జాతరలో బెల్టు షాప్ లు ఏర్పాటు చేసి మద్యం విక్రయించిన, మద్యం సేవించి వాహనాలు నడిపినా కఠిన చర్యలు తప్పవని లక్కిరెడ్డి పల్లి సీ.ఐ. కృష్ణంరాజు పేర్కొన్నారు.సోమవారం స్థానిక గంగమ్మ ఆలయ ప్రాంగణంలో ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు, ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఐ కృష్ణంరాజు నాయక్ మాట్లాడుతూ అమ్మవారికి చాందిని బండ్లు కట్టే మొక్కుబడి ఉన్న భక్తులు నిబంధనల మేరకు ఎత్తు తగ్గించి కట్టుకోవాలన్నారు. చాందిని బండ్లు కట్టుకునే వారు ముందస్తుగా పోలీసుల అనుమతులు తప్పక తీసుకోవాలన్నారు.గంగమ్మ జాతరలో అశ్లీల నృత్య ప్రదర్శనలు,రికార్డ్ డాన్సులు, మైకులు,సౌండ్ బాక్సు వంటివి ఏర్పాటు చేసి భక్తులను ఇబ్బందులకు గురి చేయకూడదన్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.జాతరలో 20 పై బడి సీసీ కెమెరాలు, రెండు డ్రోన్ కెమెరాల పర్యవేక్షణలో దొంగతనాలు,మద్యం విక్రయాలు,పేకాట వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు.ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, వాహన దారులు పోలీసులకు సహకరించాలని అన్నారు.జాయింట్ వీల్ యాజమాన్యం ఫిట్ నెస్ అనుమతులు తీసుకోవాలని,ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. సామాన్య భక్తులకు సులభతరంగా అమ్మవారి దర్శనం కల్పించేందుకు ఆలయం ముందు భాగం నుంచి భారీకేడ్లను ఏర్పాటు చేసే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు. వేంపల్లి,పులివెందుల,రాయచోటి నుండి వచ్చే ఆర్టీసీ బస్సులు ఈ ఏడాది తాసిల్దార్ కార్యాలయం ద్వారా జాతరలోకి అనుమతించబడతాయని, పేరం వారి పల్లె వద్ద బస్టాండ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.చాందిని బండ్లు మర్రిచెట్టు మార్గం ద్వారా మాత్రమే జాతర లోకి ప్రవేశం ఉంటుందన్నారు. కడప రాయచోటి మార్గం నుండి వచ్చే బస్సులు చిట్లూరు మార్గం ద్వారా జాతర సమీపంలోని యనమలవాండ్లపల్లి వరకు అనుమతించబడతాయన్నారు. జాతరలో శోబాల్ జూదం వంటి వాటిపై ప్రత్యేకంగా నిఘా ఉంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపడతామన్నారు. ఈ ఏడాది విఐపి పాసులు రద్దు చేయడంతో ప్రతి ఒక్కరు కూడా రూపాయలు 300 టికెట్లతో అమ్మవారిని దర్శించుకునే అవకాశం ఆలయ కమిటీ తీసుకువచ్చింది అన్నారు. జాతర ప్రాంగణం చుట్టుపక్కల ఎక్కడ కూడా బాణాసంచా పేలుడు కు అవకాశం లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు చంద్ర, రెడ్డి శేఖర్, గంగయ్య, ఆలయ కమిటీ నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు సత్వరమే పరిష్కరించండి

రెవెన్యూ అధికారులకు ఆదేశించిన సబ్ కలెక్టర్ అజయ్ కుమార్



**హోళగుంద, ఫిబ్రవరి 9, ప్రజా జ్యోతి న్యూస్: –** రైతుల భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదోని సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఆదోని సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని పెద్దగోనెహాల్ గ్రామం నందు సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ రెవెన్యూ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కరించడంలో హొళగుంద మండలం చాలా వెనుకబడి ఉందని అన్నారు.ముఖ్యంగా గ్రామ సర్వేయర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు తమ పొలాలకు సంబంధించి రాజముద్రతో కూడిన ఈపాస్ బుక్కులను అందించడంలో నిర్లక్ష్యం వహించరాదని దిశా నిర్దేశం చేయడం జరిగిందని గుర్తు చేశారు.అయితే మండలంలో తీవ్రస్థాయిలో రైతుల సమస్యలు కుప్పలు తెప్పలుగా మిగిలి ఉన్నాయని వీఆర్వోలు నిర్లక్ష్యం వహించకుండా విధులను నిర్వహించి రైతుల సమస్యలను పరిష్కరించాలని సూచించారు.అదేవిధంగా తహసిల్దార్ నిజాముద్దీన్ మండల రెవెన్యూ, రైతుల సమస్యలపై ప్రధాన దృష్టి సారించి మార్చి మాసం చివరికల్లా అర్హులైన లబ్ధిదారులకు ఈపాస్ బుక్కులను అందించాలని సూచించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహసిల్దార్ నిజాముద్దీన్, రీ సర్వే డిప్యూటీ అజయ్ కుమార్ ముకుందరావు, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.


## రైతులకు అందుబాటులో ఉబరైజేషన్ యాప్ మరియు ఏపీ ఎయిమ్స్ 2.0యాప్.




**ఫిబ్రవరి 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి రైతు పై రెండు యాప్ లను డౌన్లోడ్ చేసుకుని వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పథకాల గురించి, అత్యాధునిక పద్ధతుల గురించి తెలుసుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని కోరారు. ముద్దనూరు మండలంలోని రైతు సోదరులకు అందరికి తెలియచేయడం ఏమనగా వ్యవసాయ శాఖ ద్వారా అమలుచేస్తున్న పలు పథకాల కు సంబంధించిన సమాచారాన్ని రైతులు సులువుగా తెలుసుకునేందుకు వీలుగా స్మార్ట్ ఫోన్ ఉన్న రైతులు తమ మొబైల్లో ఉబరైజేషన్ యాప్ మరియు ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్ ను ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సంబంధిత యాప్ లను డౌన్లోడ్ చేసుకొని తమ వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకుంటే వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పలు పథకాల సమాచారం అలాగే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తెలుసుకోవచ్చని రైతులకు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ డ్రోన్ కార్పొరేషన్ వారి సౌజన్యముతో రూపొందించబడిన ఊబరైజేషన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవడం వల్ల కిసాన్ డ్రోన్ పరికరం ను రైతు తనకు ఇష్టం వచ్చిన డ్రోన్ పరికరాన్ని అద్దె ప్రాతిపదికన బుక్ చేసుకోవడానికి ఉబరైజేషన్ యాప్ ఉపయోగపడుతుందని తెలిపారు.అలాగే ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్ ను తమ మొబైల్ లో డౌన్లోడ్ చేసుకుంటే పంట కోత యంత్రాలు, బేలర్స్, కస్టమ్ హైరింగ్ పరికరాలను,ట్రాక్టర్ మరియు ట్రాక్టర్ పరికరాలను అద్దె ప్రాతిపదికన బుక్ చేసుకోవడానికి ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్ ఉపయోగపడుతుంది అని అన్నారు. అలాగే ఆయా పంటల కు సంబంధించిన చీడ పీడలు యాజమాన్యం,వాటి నివారణ చర్యలు,పథకాల సమాచారం,అధునాతన పద్ధతుల గురించి తెలుసుకోవడానికి ఈ యాప్ లు రైతు సోదరులకు ఎంత గానో ఉపయోగ పడతాయి అని తెలిపారు. కావున రైతు సోదరులు మరింత సమాచారం తెలుసుకునేందుకు రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి వాటి గురించి అవగాహన పొందాలని తెలిపారు.ఈ రెండు యాప్ లను డౌన్లోడ్ చేసుకొనుటకు వీలుగా రైతు సేవా కేంద్రం గ్రూప్ ల్లో లింక్ లను పంపించడం జరిగింది అని తెలిపారు.

## సీనియర్ జర్నలిస్ట్ వెల్లాల కృష్ణయ్యకు ఘన నివాళి

కృష్ణయ్య మృతి పాత్రికేయ లోకానికి తీరనిలోటు : సత్య సాయినాథ్ శర్మ





**ఫిబ్రవరి 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప జిల్లా పొద్దుటూరు టౌన్ గాంధీ రోడ్డు లో నివాసంలో ఉండే జిల్లా లోనే సీనియర్ జర్నలిస్ట్ వెల్లాల కృష్ణయ్య(94) సోమ వారం ఉదయం మృతి చెందారు.విషయాన్ని తెలుసుకున్న వైసిపి రాష్ట్ర ఎస్ ఈ సి సభ్యులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ సోమవారం మద్యాన్నం వారి గృహానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ మేరకు సాయినాథ్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 50 సంవత్సరాలు న్యూస్ రిపోర్టర్ గా పత్రికా లోకానికి కృష్ణయ్య చేసిన సేవలు అమోఘమైనవన్నారు. పత్రికా విలువలతో పాటు విలేకరుల విలువలు కూడా కాపాడిన గొప్ప మహోన్నతుడు కృష్ణయ్య అని కొనియాడారు. వైసిపి రాష్ట్ర ఎస్ ఇ సి సభ్యులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ తో పాటు ఆయన అభిమానులు కృష్ణయ్య పార్థివ దేహానికి నివాళులర్పించారు.

# హాస్టల్ స్థలంలో హాస్టలే కట్టాలి

## హాస్టల్ స్థలములో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు నిలిపివేయాలి - పిడిఎస్యు డిమాండ్

**బుట్టాయగూడెం ఫిబ్రవరి 09(ప్రజాజ్యోతి):**-గిరిజన బాలుర వసతి గృహ స్థలములో వసతి గృహం మాత్రమే కట్టాలని పిడి ఎస్ యు జిల్లా అధ్యక్షులు కాకి నాని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుట్టాయగూడెంలో గిరిజన వసతి గృహం స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ ను నిర్మించడాన్ని వ్యతిరేకస్తూ గిరిజన విద్యార్థులు పిడిఎస్యు ఆధ్వర్యంలో హాస్టల్ స్థలము నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేసి నిరసన వ్యక్తం చేశారు.అనంతరం విద్యార్థులు స్థానిక తహశీల్దార్ కార్యాల యం వద్ద ఆర్ఐ కె గంగరాజును కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కాకి నాని మాట్లాడుతూ ఎస్టి హాస్టల్ స్థానంలో హాస్టల్ బిల్డింగులు కట్టకుండా ఐటిడిఏ అధికారులు షాపింగ్ కాంప్లెక్స్ భవనాలు నిర్మాణం చేయడం దుర్మార్గపు చర్య అన్నారు.కళాశాలకు దగ్గరగా ఉన్నటువంటి హాస్టల్ సుమూడు నాలుగు కిలోమీటర్ల దూరం లో కడతాము అక్కడికి పొమ్మంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల భవిష్యత్తును పక్కన పెట్టి వ్యాపారం చేసి డబ్బులు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నె వినోద్ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలకు వెళ్లడానికి దగ్గరగా అందుబాటులో ఉన్న హాస్టల్ ను వేరొక చోట కట్టడం వలన ఇంటర్,ఐటిఐ,డిగ్రీ విద్యార్థులు కళాశాలలకు నడిచి వెళ్ల డానికి తీవ్రమైన ఇబ్బందులకు గురవుతారని అన్నారు.గిరిజన విద్యార్థులకు ఐటిడిఏ పిఓ తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు నిలిపివేయాలని,హాస్టల్ స్థలములో హాస్టల్ మాత్రమే కట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ రామ్మోహన్,న్యాయవాది భాషా శ్యాం బాబు,సిహెచ్ దుర్గ ప్రసాద్,ఎన్ సీతారాం,జి తేజ, కె జంపన్న,జి లచ్చిరెడ్డి, కె దానియేలు,ఎం మనోజ్, టి రామ్ చరణ్,ఎం యువరాజ్,టి మోహన్, కె నరేంద్ర, కె కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.




# వైఎస్ఆర్‌సీపీ బలోపేతమే లక్ష్యంగా నియామకాలు.

ఫిబ్రవరి 15 లోగా గ్రామాల్లో కమిటీలన్నీ పూర్తి చేయాలి.

నిబద్ధతతో పనిచేసే వాళ్లను కమిటీల్లోకి తీసుకోండి.

అందరినీ సమన్వయం చేసుకుని ముందుకెళ్లండి.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి.

సోషల్ మీడియాను ఓ ఆయుధంగా చేసుకోండి.



**కళ్యాణదుర్గం : ఫిబ్రవరి 9,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** నేడు కుందిర్పి మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పార్టీ,అనుబంధ విభాగాల కమిటీలను గ్రామ కమిటీ లను,ఫిబ్రవరి 15 వ లోగా పూర్తి చేయాలని వైసీపీ కళ్యాణదుర్గం నియోజకవర్గ కుందుర్పి మండలం పార్టీ అబ్జార్వర్,తిమ్మరాయుడు గారు,సూచించారు.వైసీపీ మాజీ మండల కన్వీనర్,ఎ.సత్య నారాయణ శాస్త్రి,వారి స్వగృహము నందు,మండల కన్వీనర్,హనుమంత రాయుడు గారి అధ్యక్షతన,సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుందుర్పి మండలనికి సంబంధించి నూతనంగా నియమించిన వార్డ్ సభ్యులు,వివిధ అనుబంధ విభాగల అధ్యక్షులు,క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు,పరిశీలకులు ,సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు,పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై ములకనూరు తిమ్మరాయుడు దిశానిర్దేశం చేశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలంలోని 13 గ్రామ పంచాయతీలకు గాను గ్రామాల వారీగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించి పార్టీ కమిటీలతో పాటు అనుబంధ విభాగాలైన యువజన ,విద్యార్థి ,మహిళ ,మైనార్టీ,బీసీ,ఎస్సీ,ఎస్టీ,ట్రేడ్ యూనియన్,సోషల్ మీడియా కమిటీలను గడువులోగా నియమించాలని తెలియజేశారు .పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసేవాళ్లను గుర్తించి కమిటీల్లోకి తీసుకోవాలని సూచించారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే వారికి గుర్తించి అందరి సమన్వయం,భాగస్వామ్యంతో ముందుకెళ్లాలన్నారు.వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందజేశామని,కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రచార ఆర్భాటానికి మాత్రమే పరిమితం అవుతోందన్నారు.19 నెలల్లోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని,అన్ని వర్గాలను చంద్రబాబు మోసం చేశారన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఇందుకోసం సోషల్ మీడియాను ఓ ఆయుధంగా చేసుకోవాలని సూచించారు.అధికార పార్టీ అక్రమాలు,దౌర్జన్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలన్నారు.ఎవరూ వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా సబ్జెక్ట్ పరంగా అధికార పార్టీ నేతలకు కౌంటర్ ఇవ్వాలని స్పష్టం చేశారు.వైఎస్ఆర్‌సీపీ హయాంలో మనం చేసిన అభివృద్ధితో పాటు అందించిన సంక్షేమాన్ని మరోసారి ప్రజలకు గుర్తు చేయాల న్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు.ఇందుకోసం పార్టీతో పాటు అనుబంధ విభాగాల కమిటీలు కీలకమని తెలియజేశారు. ఆదివారం నుంచే ఆయా సచివాలయాల పరిధిలో కమిటీల ఏర్పాటు కోసం గ్రామలలో ప్రత్యేక సమావేశాలు నిర్వహిం చాలని కమిటీ సభ్యులకు,జగనన్న ఐడి కార్డులు,నియో జకవర్గం సమన్వయ కర్త,తలారి రంగయ్య గారి చేతుల మీదగా త్వరలో అందజేస్తారని సూచించారు.అందరూ కలిసికట్టుగా పనిచేసి కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయ కర్త,మాజీ ఎంపి.తలారి రంగయ్య వారిని ఎమ్మెల్యేగా గెలిపించి,మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు.గ్రామవార్డు కమిటీలలో నమోదు కొరకు ఇంకా ఇవ్వని వాళ్ళు ఉంటే నమోదు చేయటానికి వీలుగా వుండేటట్టు పేరు వయస్సు,ఏం చదివారు,ఏం చేస్తున్నారు,ఏ కులము,అలాగే ఓటరు ఐడి నెంబర్,ఫోన్ నంబర్,ఒక పాస్ ఫొటో ఇవ్వండి అంటూ అన్ని క్లియర్ గా రాసి ఇస్తే ఈజీగా ఉంటుంది.త్వరగా కూడా మన నియోజకవర్గం వి పూర్తి అవుతాయి.అన్ని నియోజకవర్గాల వాళ్ళకంటే మనమే ముందంజలో ఉంటాము పూర్తి చేయటంలో ముందుంటామని మండల కన్వీనర్,తెలి యజేయడం జరి గింది.ఈ క్రమంలో అనంతరం పార్టీ నాయుకులు, సర్పం చులు,మండల అబ్జార్వర్ కు,శ్యాలువలు, పూలమాలల తో ఘనంగా సత్కరిచారు.ఈ కార్యక్రమం లో,పార్టీ సీనియర్ నాయుకులు ,సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు,పార్టీ వివిధ రాష్ట్ర,జిల్లా, తాలూకా,మండల వివిధ గ్రామాల అనుబంధ విభాగల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మండల పార్టీ ఉపాధ్యక్షు లు,మాజీ ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వి బి జి రాంజీ చట్టాన్ని రద్దు చెయ్యాలి

## BKMU:C.సుబ్రహ్మణ్యం




**గోపవరం ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి న్యూస్) :** గ్రామీణ పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కొనసాగించి విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం. దీఖవీఖ జిల్లా ప్రధాన కార్యదర్శి సి సుబ్రహ్మణ్యం అన్నారు రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా గోపవరం మండలం ఏపీఓ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగినది ఈ ధర్నాను ఉద్దేశించి జ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 2004లో వామపక్ష పార్టీల భాగస్వామ్యంతో అధికారంలోకి వచ్చిన యూపీఏ ప్రభుత్వం గ్రామీణ పేదలు వలసలు వెళ్లకుండా ఉన్న గ్రామాల్లోనే పనులు కల్పించాలని 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం సోనియాగాంధీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో ఈ చట్టాన్ని ప్రారంభించడం జరిగింది దశాబ్దాలుగా పోరాడే సాధించుకున్న ఉపాధి చట్టాన్ని ప్రస్తుతం మోడీ ప్రభుత్వం కనుమరుగు చేస్తుందని ఆయన అన్నారు పేదల ఆకలి తీర్చే చట్టంపై మొదటినుండి బిజెపి చిన్న చూపు చూస్తూతూనే ఉందని దాని ఫలితమే నేడు జి రాంజీ చట్టమని ఆయన తెలిపారు గ్రామీణ భారతదేశంలో ఎక్కడివారికైనా పని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది ఈ కొత్త చట్టం ప్రకారం కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితం చేశారని ఆయన ఆరోపించారు ప్రతి గ్రామీణ కుటుంబానికి కనీసం నూరు రోజులు పాటు పని కల్పించాలని ఇప్పుడు ఈ పరిస్థితి కనుమరుగు అవుతుందని ఆయన అన్నారు వ్యవసాయ కూలీలకు నష్టం చేకూర్చేలా ఈ నిధులు ఇతర రంగాలకు మళ్ళించడం ఖాయమని ఆయన అన్నారు కోట్లాదిమంది నిరుపేదలకు సంబంధించిన ఈ ఈ పథకాన్ని ఒకేసారి ఎత్తివేస్తే ప్రజలలో తిరుగుబాటు వస్తుందని ఓ పథకంతో ప్రకారం అంచలంచెలుగా ఎత్తివేసే కుట్రకు పూనుకున్నది అన్నారు నిరుపేదలకు పట్టెడన్నం పెడుతున్న అద్భుతమైన ఈ పథకం కేంద్ర బడ్జెట్లో ఉద్దేశ పూర్వకంగానే నిధులు తగ్గిస్తూ వస్తున్నారని ఆయన ఆరోపించారు ఉపాధి హామీ చట్టం వల్ల పేదల జీవితాలు సంతోషంతో ఉన్నాయని సాక్షాత్తు ఆర్బిఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ ప్రముఖ దేశతిన్నత ఆర్థికవేత్త అయిన అమర్త్యసేన్ లాంటివారు కూడా చెప్పారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు బి కే యం యు ఏరియా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉపాధిని పనులు కల్పించి సంవత్సరానికే 200 రోజులు పని దినాలు రోజువారి కూలీ 800 రూపాయలు ఇవ్వాలి ఉపాధి హామీలో యంత్రాలను కాంట్రాక్టర్లను నిషేధించాలి చేసిన పనికి పేస్లిప్పులో ఇవ్వాలని పోస్ట్ ఆఫీస్ ద్వారా వారంలో బిల్లులు చెల్లించాలని పని ప్రదేశంలో ఉపాధి కూలీ మరణిస్తే 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ ధర్నాకు వ్యవసాయ కార్మిక సంఘం గోపవరం మండల కార్యదర్శి ఖాదర్ బాషా అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలోసిపిఐ మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య సిద్ధం వెంకటయ్య నాయకులు ఎస్ పెంచలయ్య లక్ష్మమ్మ ఓబులమ్మ ఓబులేసు శివ షఫీ తదితరులు పాల్గొన్నారు

# బి .టి.పల్లి గ్రామంలో త్రాగునీటి తీవ్ర సమస్య

### మహిళలు కిలోమీటర్ దూరం వెళ్లి నీరు తెచ్చుకుంటున్న వేదన



**గుడిబండ,( ప్రజా జ్యోతి)ఫిబ్రవరి 9: సత్యసాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** గుడిబండ మండలంలోని బి.టి.పల్లి గ్రామ ప్రజలు త్రాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో తాగునీరు అందుబాటులో లేకపోవడంతో మహిళలు ప్రతిరోజూ ఒక కిలోమీటర్ దూరం వెళ్లి నీరు తెచ్చుకోవాల్సి వస్తోంది. ఈ పరిస్థితి వికలాంగులు, దివ్యాంగులకు మరింత కష్టాలు తెచ్చిపెడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు సర్పంచ్‌కు సమస్యలు వివరించినా పట్టించుకోలేదని ఆరోపించారు. త్రాగునీటి సమస్యతో పాటు గ్రామంలో వీధి దీపాలు లేకపోవడం, డ్రైనేజ్ సౌకర్యం లేకపోవడం, సిసి రోడ్లు లేకపోవడం వలన ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో మహిళలు అధికారులకు వినతి పత్రం అందజేశారు. “మన గ్రామ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి” అని వారు కోరారు.



**ప్రజా జ్యోతి రిపోర్టర్:** బి ఎస్ వి ప్రసాద్డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

కాజులూరు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ శ్రీ తోట త్రిమూర్తులు గారి సోదరులు శ్రీ తోట సత్యనారాయణ గారు ఇటీవల కాలంలో స్వర్గస్తులైనారు ఈరోజు వెంకటయ్య పాలెం లోని వారి నివాసానికి వెళ్లిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు శ్రీ తోట త్రిమూర్తులు ని మరియు సత్యనారాయణ గారి కుమారులు శ్రీ తోట పుండరీకాక్షులు (బాబీ) కలిసి పరామర్శించారు అదేవిధంగా సత్యనారాయణ గారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ గిరిబాబు గారు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేయజేశారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు టోర్నమెంట్ కప్.నగదు బహుమతులుఅందజేసిన తెలుగుదేశం పార్టీ మండల యువత అధ్యక్షుడు శ్యామ్.




**అనంతగిరి మండలం. ఫిబ్రవరి 9. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** గిరిజన యువకులను క్రీడల్లో రాణించాల నే ఉద్దేశంతో గిరిజన క్రీడాకారుల ప్రతిభ సమాజానికి పరిచయంచేసే భాగంలో అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం పెద్ద బిడ్డ పంచాయతీ కేంద్రంలో ఆదివాసి పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు చుట్టూ మోహన్ ప్రోత్సాహం. సహకారంతో క్రికెట్ టోర్నమెన్మెంట్ నిర్వహణ జరిగింది. ఈ టోర్నమెంట్ లో గెలుపొంది న విజేతులకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ యువత అధ్యక్షుడు దుంబరి శ్యామ్ చేతుల మీదగా మొదటి బహుమతిగాగెలుపొందిన పెద్దబిడ్డ పంచాయితీ క్రికెట్ జట్టుకు విలువైన క్రికెట్ కప్పుతో పాటు 20.000 వేల రూపాయలు నగదు. అలాగేరెండో విజేతగా గెలుపొందిన కొండిబా పంచాయతీ క్రికెట్ జట్టు కు 10.000 వేల రూపాయలు నగదు బహుమతులు సోమవారం నాడు పెద్ద బిడ్డ గ్రామం క్రీడామైదానంలో యువ నాయకుడు శ్యామ్ అందజేశారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఎందరో క్రీడాకారులు వివిధ క్రీడా రంగాల్లో ఉన్నారని. సరైన ప్రోత్సహిం.సహకారం లేక గిరిజన యువకుల క్రీడా ప్రతిభ కనుమరుగు అవుతుందని ఇటువంటి తరుణంలో ఆదివాసిగిరిజన పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు చుట్టూ మోహన్ ముందుకువచ్చి. యువ క్రీడాకారులను ప్రోత్సహించడం చాలా ఆనందంగా ఉందని. ప్రోత్సహించడమే కాకుండా ఆర్థిక సహాయం చేయడం ఎంతో గొప్ప విషయమని సమితి అధ్యక్షులు యువ క్రీడాకారులను ప్రోత్సహించి ముందుకు తీసుకెళ్లాలని కోరుతూ అభినందించారు. క్రీడలను ప్రోత్సహించే వ్యక్తులకు తన వ్యక్తిగత సహాయం.పార్టీ సహాయం ఎల్లవేళలా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద బిడ్డ గ్రామపంచాయతీ సర్పంచ్ పెంటమ్మ. అనంతగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షులు మురళి.యువ క్రీడాకారులు పాల్గొన్నారు.

# బైబిల్ మిషన్ వ్యవస్థాపకుడు దేవదాసు 66వ వర్ధంతి



**డోన్ ప్రజా జ్యోతి :** డోన్ పట్టణం కంబాలపాడు రోడ్ లో ఉన్న బైబిల్ మిషన్ సంఘ కాపరి రెవరెండ్ జి మోహన్ రావు వారి ఆధ్వర్యంలో డోన్ గవర్నమెంట్ హాస్పిటల్ నందు రోగులకు గర్భవతులకు బాలింతలకు మోహన్ రావు చేతుల మీదుగా రొట్టె పప్పు గుడ్డు అరటిపండు ఇవ్వడం జరిగింది. మరియు కే ఈ. కృష్ణమూర్తి నగర్ లో వృద్ధులకు మిఠాయిలు పంచి ఉన్నారు. మోహన్ రావు మాట్లాడుతూ. ప్రపంచమంతా బైబిల్ మిషన్ అంటే దేవదాస్ అని చెప్పగలరు అటువంటి గొప్ప సేవ చేసిన దేవదాస్ వా రిని స్మరించుకుంటూ వారు అనేక ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు రచించి ఇప్పటికీ భక్తులు ఆ పాటలు పాడుకుంటూ దేవుని ఆరాధిస్తున్నారు. గొప్ప సేవ చేసినా దైవజనుని స్మరించుకుంటూ పేదలకు సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా మోహన్ రావు తెలిపినారు.

# ఫిర్యాదు దారులకు చట్టపరిధిలో న్యాయం చేయండి

### అదనపు ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు

### జిల్లా పోలీసు కార్యాలయం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 89 పిటీషన్లు!




**ఫిబ్రవరి 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని అదనపు ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు సోమవారం “ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక” ( పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం ) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజలతో అదనపు ఎస్పీ మాట్లాడి వారి ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు పోలీసు సిబ్బంది ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పి.ఎస్ డి.ఎస్పీ బాలస్వామి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కడప కలెక్టర్ చేతుల మీదుగా ఆర్థిక అక్షరాస్యతా వారోత్సవాల పోస్టర్లు విడుదల



**ఫిబ్రవరి 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుండి 13 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపొందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు.సోమవారం జిల్లా సచివాలయంలోని బోర్డు రూమ్‌లో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలకు సంబంధించి రూపొందించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనాతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సురక్షిత బ్యాంకింగ్ విధానాలు, డిజిటల్ లావాదేవీలు, పొదుపు అలవాట్లు మరియు ఆర్థిక మోసాల నుంచి రక్షణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ వారోత్సవం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తనపై అవగాహన కల్పించడం ముఖ్యమన్నారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం సందర్భంగా బ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్ పథకాలు మరియు డిజిటల్ ఆర్థిక భద్రతపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

## మండలంలోని ఆగని వలసలు

**పట్టించుకోని ఎన్ ఆర్ జి ఎస్ అధికారులు**

**గుంటూరుకు వలస బయలుదేరిన 40 కుటుంబాలు**



**హోళగుంద ఫిబ్రవరి 9, ప్రజా జ్యోతి న్యూస్–**మండల పరిధిలోని నెరనికి గ్రామంలో దాదాపు 40 ఎస్సీ కుటుంబాలు గుంటూరుకు బయలుదేరాయని గ్రామస్తులు తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని దాదాపుగా 1200 జాబ్ కార్డులు ఉన్నాయని 400 నుండి 500 దాకా జాబ్ కార్డులు గత సంవత్సరం ఉపాధి హామీ పథకంలో పనులు చేపట్టారన్నారు ఈ సంవత్సరంలో 40 ఎస్సి కుటుంబాలు బడికి పోయే విద్యార్థులతో వలస బాట పట్టారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు ఎన్ ఆర్ జి ఎస్ అధికారులు నెరనికి గ్రామంలో సందర్శించి వలసలు ఆపేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు నెరనికి గ్రామంలో సుమారుగా 12 నెలల నుంచి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు జరగక పోవడంతో పనులు లేక వలసలు పోవడం జరిగిందని గ్రామస్తులు అధికారులపై మండిపడ్డారు హోళగుంద మండలంలో ఉన్నటువంటి అధికారులు మరియు క్లస్టర్ లో గ్రామాన్ని సందర్శిస్తే గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు అర్థమవుతాయని గ్రామస్తులు అధికారులకు తెలియజేశారు.

## ప్రత్తిపాడులో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన మురళీ రాజు




**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడు లో నియోజకవర్గ వైసీపీ నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు,ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి రాజు సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు కుటుంబాలను పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు.ప్రత్తిపాడు చెందిన సింద్రిపు వీరరాఘవ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న మురళిరాజు వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి కుటుంబానికి 5000 వేలు రూపాయలు అందజేశారు.?అదేవిధంగా గ్రామానికి చెందిన గూర్రె పాపను పరామర్శించి, వారి యోగక్షేమాలను విచారించారు. ఆ పేద కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇస్తూ వారికి కూడా రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఏ కష్టం వచ్చినా తమ వంతు సహాయం అందిస్తామని ఈ సందర్భంగా ఆయన భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్, ఎంపీటీసీ సింద్రిపు భాస్కర్ రావు, వార్డ్ మెంబర్లు తాతపూడి బుజ్జి, దొంగర మల్లేష్, గోనగాల అజయ్, భేరి రాంబాబు, జువ్వల దొరబాబు, దాడి పుత్రయ్య, జువ్వల రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌లో మెరిసిన జిల్లా పోలీస్ సిబ్బంది



**గుంటూరు ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** ఆల్ ఇండియా పోలీస్ అథ్లెటిక్స్ పోటీల్లో గుంటూరు జిల్లా పోలీస్ క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. రాజస్థాన్‌లోని అజ్మేర్ వేదికగా నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లాకు గౌరవాన్ని తెచ్చారు.విజేతలు సోమవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారిని అభినందిస్తూ, క్రీడల్లో మరిన్ని విజయాలు సాధించాలని ప్రోత్సహించారు.50 ఏళ్లు పైబడిన విభాగంలో ఏ ఆర్ హెచ్ సి, ఎం.డి. షాహిదుల్లా డిస్కస్ త్రోలో బంగారు పతకం సాధించగా, 45 ఏళ్లు పైబడిన విభాగంలో పీసీ ఎం. లక్ష్మయ్య హ్యామర్ త్రోలో వెండి పతకం గెలుచుకున్నారు. ఏఎస్ఐ ఎం. సాంబశివరావు కూడా అథ్లెటిక్స్ విభాగంలో మంచి ప్రతిభ కనబరిచారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జి.వి. రమణమూర్తి పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

## తాత్విక జ్ఞానం ద్వారా జ్ఞాన నేత్రం తెరువబడుతుంది.

**పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా**





**కాకినాడ జిల్లా, ఫిబ్రవరి 9,( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** మానవుడు తాత్విక జ్ఞానం పొందడం వలన జ్ఞాన నేత్రం తెరువబడుతుందనిపీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా అన్నారు. పిఠాపురం - కాకినాడ రోడ్ నందలి శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నూతన ఆశ్రమ ప్రాంగణంలో 3 రోజులు పాటు జరిగే పీఠం 98వ వార్షిక జ్ఞాన మహా సభలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో పీఠాధిపతి సభలను ప్రారంభించారు. ఈ సందర్భంగాఆలీషా మాట్లాడుతూ త్రయీ సాధన అనే ఆధ్యాత్మిక దిక్సూచి ద్వారా మానసిక స్థిరత్వం, ధైర్యం, అలవడి జీవన విధానం సుఖమయం చేసుకోవచ్చునని తెలిపారు. మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవాలి అంటే ఉద్రేకం అనే అగ్నిని సహనం అనే నీటి ద్వారా చల్లార్చాలని అన్నారు. మానవుడు తనలో అంతర్లీనంగా ఉన్నజ్ఞాన నేత్రాన్ని గుర్తించగలిగితే తద్వారాభగవంతుడిని దర్శించవచ్చునని పేర్కొన్నారు. మానవుడిని మహనీయుడిగా మలిచే జ్ఞాననేత్రం పొందడానికి గురుముఖంగా ఆధ్యాత్మిక తాత్వాన్ని గ్రహించాలని తెలిపారు.వందలాది సంవత్సరాలుగా ఆధ్యాత్మిక తత్వ ప్రభోదం, సామాజిక సేవలను నిర్వహిస్తూ మతసామరస్య సదస్సులతోమానవతా విలువల పరిరక్షణ కొరకు పాటుపడుతున్న పీఠం విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం అని అన్నారు.అనంతరం నివేదిక 2026, ఉమర్ అలీషా రూరల్ డెవలెప్మెంట్ ట్రస్ట్ మరియు దేవదారు బ్రోచర్ లను పీఠాధిపతి సభలో ఆవిష్కరించారురైల్వే బోర్డ్ మెంబర్ నూర్ అహ్మద్, హుస్సేన్ షా, పీఠం సభ్యులు ఎవివి. సత్యనారాయణ, రేఖా సత్యనారాయణ, ఎన్ ఆర్ ఐ., దిడ్డి సూర్యకుమార్, ఎన్ ఆర్ ఐ, శ్రీధర్, డాక్టర్ ఎన్. రాంగోపాల్ వర్మ, కె. స్వర్ణలత, టి. సాయివెంకన్న బాబు చింతపల్లి అమృతవల్లి తదితరులు ప్రసంగిస్తూ 84 లక్షల జడజన్మలకు కారణమయ్యేజలతత్వం, పృథ్వీతత్వం, అగ్నితత్వం,వాయుతత్వం, ఆకాశ తత్వం లను గురించి సమగ్రంగా వివరించారు. వందలాది సంవత్సరాలుగా వేదాంత విద్యను కాలానుగుణ్యంగా ఉపదేశిస్తున్న విశ్వ విజ్ఞాన ఆధ్యాత్మిక యూనివర్సిటీ శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం అని పేర్కొన్నారు. గురువుద్వారా తాత్విక జ్ఞానాన్ని పొందిన వారు, మంత్రమే గురువు, గురువే మంత్రం అనే విషయాన్ని తెలుసుకోగలుగుతారని తెలిపారు. మానవసేవే మాధవ సేవ అని తెలియబరుస్తున్న మహోన్నత పీఠం శ్రీ విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం అని అన్నారు.ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాసరావు, కాకినాడ జిల్లా డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), వాసిరెడ్డి ఏసుదాస్ప్రముఖ కవి, రచయిత యామిజాల ఆనంద్, , ప్రముఖ కవి డాక్టర్ శిరీష్, సినీ మాటల రచయిత పోలగాని భాను తేజశ్రీ,యోగభారత్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ జ్యోతుల నాగేశ్వరరావు, భారత్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గట్టి శ్రీకృష్ణ దేవరాయలు, ఒ ఎన్ జి సి, ఇంజనీర్ చిన్ని సత్యనారాయణమర్తితదితరులు పీఠాధిపతిని దర్శించుకున్నారు. ఆశ్రమ ప్రాంగణంలో ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ వారు చిన్నారుల కొరకు పాలకేంద్రం, శిశు సంరక్షణా కేంద్రాలను,ప్రాథమిక వైద్య శిబిరాలతో పాటుగా 36 కేంద్రాలను ఏర్పాటు చేసారు.పీఠం నిర్వహిస్తున్న తాత్విక బాల వికాస్ నందు శిక్షణ పొందుతున్న చిన్నారులుమాస్టర్ రేఖా ఉషా కిరణ్ బ్రదర్స్ ఉపన్యాసం సభికులను ఆకట్టుకుంది.సభలో నిర్వహించిన సంగీత విభావరిలో ఎ. ఉమ బృందం ఆలపించిన కీర్తనలు సభికులను రంజింపచేసాయి. సభలో పాల్గొనడానికి దేశ, విదేశాలనుండి విచ్చేసిన వేలాది మంది సభ్యులకు ఆశ్రమం వద్ద ఉచిత భోజన సౌకర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా 351 మంది నూతనంగా మంత్రోపదేశం పొందారు.ఈ కార్యక్రమంలో పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, పీఠం మీడియా కన్వీనర్ ఆకుల రవితేజ, సెంట్రల్ కమిటీ సభ్యులు, ఎస్టీవీ వర్మ, డాక్టర్ పింగళి ఆనంద కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**గుమ్మనూరు నారాయణస్వామి.**



**గుంతకల్లు ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):** వేసవిలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని, అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని గుంతకల్లు టిడిపి మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు. సోమవారం పట్టణం లో ని శ్రీ కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో అగ్నిమాపక సిబ్బంది ద్వారా ప్రమాదాలకు గల కారణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజుల కిందట మన గుంతకల్లు పట్టణం మమ్మీ డాడీ షాపింగ్ మాల్ అగ్ని ప్రమాదా నికి గురి అయినప్పుడు ప్రాణాలకు తెగించి అగ్నిమాపక సిబ్బంది పనిచేశారు. ఒక్క ఫోన్ కాల్ తో గుంతకల్లు మరియు ఉరవకొండ నుంచి ప్రమాద స్థలాన్ని చేరుకొని మంటలు చల్లారే దాకా శ్రమించి మమ్మీ డాడీ షాపింగ్ మాల్ ను భారీ నష్టం నుండి కాపాడారు. అగ్నిమాపక సిబ్బంది అంటే కేవలం అగ్ని ప్రమాదాలు నివా రించడానికి కాదు ప్రకృతి వైపరీ త్యాల వల్ల కలిగే నష్టాల లోను వారి సేవలు అందిస్తారు. అలాగే గ్యాస్ సిలిండర్ లీక్ అయ్యి మంటలు వచ్చినప్పు డు ఏ విధంగా చర్యలు తీసుకో వాలో డెమో ద్వారా అవగాహ నాన్ని అగ్నిమాపక సిబ్బంది కల్పించారు. తమ సేవలు రోజుకు 24 గంటలు ఉంటాయ ని ఎలాంటి విపత్తు ప్రమాదం జరిగిన వెంటనే సంప్రదించగలరని కోరారు. 9963739818, 08552-226299..ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, కౌన్సిలర్ కృపాకర్, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, తలారి మస్తానప్ప కూటమి ప్రభుత్వ నాయకులు, ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## వాస్తవాలకు ప్రతిరూపం ప్రతినిత్యం తెలుగు దినపత్రిక

**ప్రతినిత్యం దినపత్రికను ఆవిష్కరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి మేనల్లుడు మౌర్య రెడ్డి**



**రాయచోటి ఫిబ్రవరి 09 ప్రజా జ్యోతి :** వాస్తవాలకు ప్రతిరూపంగా ప్రతినిత్యం తెలుగు దినపత్రిక ముందుకు సాగుతోందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి మేనల్లుడు మౌర్య రెడ్డి అన్నారు.సోమవారం సాయంత్రం రాయచోటి పట్టణం మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రతినిత్యం 2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినిత్యం పత్రిక ఆవిర్భావం నుండి ప్రజా శ్రేయస్సు కోసమే పనిచేస్తుందన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రధానమైన సమస్యలను వెలికి తీసి పరిష్కరించే దిశగా అడుగులు వేస్తోందన్నారు.2026 క్యాలెండర్ చాలా బాగుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.నేటి పోటీ ప్రపంచంలో తాజా వార్తలతో ప్రజల ముందుకు వచ్చి మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.అనంతరం ప్రతినిత్యం యాజమాన్యానికి, పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ప్రతినిత్యం ఇంచార్జ్ రవి హెచ్,రామాపురం మండల అధ్యక్షులు గాలివీటి సురేంద్రా రెడ్డి, నాగిరెడ్డి దేవదర్శన్ రెడ్డి,లక్కీరెడ్డిపల్లి మండల అధ్యక్షులు మదన్ మోహన్,విష్ణు వర్ధన్ రెడ్డి,చెన్నక్రిష్ణ రెడ్డి ,శివారెడ్డి, రామచంద్ర,శ్రీనివాసులు టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్లను రాష్ట్రంలో టాప్--3 జిల్లాగా నిలబెట్టాలి

**అభివృద్ధి లక్ష్యాల సాధనకు సమన్వయంతో ముందుకు సాగాలి**

**సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్, జాయింట్ కలెక్టర్ భావన**




**బాపట్ల ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** రాష్ట్ర స్థాయి అభివృద్ధి సూచికల్లో బాపట్ల జిల్లాను మొదటి మూడు స్థానాల్లో నిలబెట్టే దిశగా అధికారులు మరింత అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఐ.ఏ.ఎస్. పిలుపునిచ్చారు. అభివృద్ధి--సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు శాంతి భద్రతల పరిరక్షణకూ సమాన ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ సూచించారు.అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన మంత్రులు--కార్యదర్శుల రాష్ట్ర స్థాయి సదస్సు అనంతరం, బాపట్ల కలెక్టరేట్‌లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ , జిల్లా ఎస్పీ , జాయింట్ కలెక్టర్ భావన పాల్గొని అధికారులకు దిశానిర్దేశం చేశారు.రాష్ట్ర స్థాయి సమావేశంలో(జి ఎస్ డి పి) వృద్ధిరేటు, స్వర్ణాంధ్ర--2047 విజన్, పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖల పనితీరు, కేంద్ర ప్రాయోజిత పథకాలు, పీపీపీ ప్రాజెక్టుల పురోగతి వంటి కీలక అంశాలపై ముఖ్యమంత్రి ఇచ్చిన సూచనలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు.గతంలో బాపట్ల జిల్లా రాష్ట్ర స్థాయి ర్యాంకింగ్‌లో 13వ స్థానంలో ఉండగా, అన్ని శాఖల సమిష్టి కృషితో ప్రస్తుతం 10లోపు స్థానానికి చేరుకున్నామని గుర్తుచేశారు. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి జిల్లాను టాప్--3 స్థానాల్లో నిలబెట్టేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ పథకాలు ప్రజలకు వేగంగా చేరేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి శాఖకు నిర్దేశించిన లక్ష్యాలను కాలపరిమితిలో పూర్తి చేయాలని సూచించారు. అభివృద్ధి సూచికలతో పాటు ప్రజా సేవల నాణ్యత పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో శాంతి భద్రతలు, ప్రజా భద్రత, రోడ్డు భద్రత అంశాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. అభివృద్ధి లక్ష్యాల సాధనకు భద్రతాయుత వాతావరణం అత్యంత అవసరమని, జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని చెప్పారు.ఈ సమావేశంలో,డీఆర్ఓ జి.గంగధర్ గౌడ్, సీపీఓ ఏ.ఎస్.రాజు, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ, డీఈవో శ్రీనివాస్, డీఆర్డీఏ పీడీ సింగయ్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి రాధమాధవి, డ్వామా పీడీ విజయలక్ష్మి, గృహ నిర్మాణ సంస్థ పీడీ వెంకటేశ్వరరావు, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ అనంత రాజు, పశుసంవర్ధక శాఖ జేడీ వేణుగోపాల్, పంచాయతీరాజ్ ఎస్ఈ రాజన్ బాబు, బీసీ సంక్షేమ శాఖ డీడీ శివలీలా, సివిల్ సప్లైస్ డీఎం శ్రీలక్ష్మి, డీసీహెచ్ఎస్ పద్మావతి, డీఎఫ్‌వో రవి శంకర్, జిల్లా వ్యవసాయాధికారిణి విజయ నిర్మల, మార్క్‌ఫెడ్ ఏడీ కారుణశ్రీ, డీఐసీ జీఎం రామకృష్ణ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి అబ్బులు, డీటీసీ పరందామరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లవన్న, డీఎల్‌డీవో విజయలక్ష్మి తదితర వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## ‘గాయపడ్డ సింహం’ ట్రైజర్ రిలీజ్.. తరుణ్ భాస్కర్ కొత్త అవతారంలో..!

నూతన తరహా సినిమాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు తరుణ్ భాస్కర్ మరోసారి వార్తల్లో నిలిచారు. ‘పెళ్లి చూపులు’తో టాలీవుడ్‌కు న్యూ ఏజ్ కథనం ఎలా ఉండాలో చూపించిన ఆయన, ‘ఈ నగరానికి ఏమైంది’ సినిమాతో కల్ట్ ఫాలోయింగ్ సంపాదించారు. దర్శకుడిగానే కాకుండా నటుడిగానూ వరుస చిత్రాలతో బిజీ అవుతున్న తరుణ్ భాస్కర్ ఇప్పుడు ‘గాయపడ్డ సింహం’ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రానికి కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వం వహించగా, ఫరియా అబ్దుల్లా, మానసా చౌదరి కథానాయికలుగా నటించారు. దర్శకుడు పవన్ సాధినేని సమర్పకుడిగా వ్యవహరించడం విశేషం. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు సంబంధించిన టీజర్, ట్రైలర్ కలిపిన “ట్రైజర్” ను తాజాగా విడుదల చేశారు. విడుదలైన ట్రైజర్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. కామెడీ, వ్యంగ్యం, యాక్షన్ అంశాలను కలగలిపి సరదాగా రూపొందించినట్లు కనిపిస్తోంది. కథాంశం విషయానికి వస్తేడ అమెరికా వెళ్లాలని కలలు కనే ఓ యువకుడి జీవితంలో చోటుచేసుకునే సంఘటనల చుట్టూ సినిమా తిరుగుతుంది. వీసా రిజెక్ట్ కావడంతో అతడు ఎదుర్కొనే నిరాశ, ఫ్రస్ట్రేషన్, ఆ తర్వాత తీసుకునే నిర్ణయాలు కథకు ప్రధానాంశాలుగా ఉంటాయని ట్రైజర్ ద్వారా అర్థమవుతోంది. మధ్య మధ్యలో వచ్చే యాక్షన్ ఎపిసోడ్‌లు, కేజీఎఫ్ స్పూఫ్ సన్నివేశాలు, అమెరికా వెళ్లకపోయినా హీరో ఇచ్చే బిల్డప్ డైలాగులు వినోదాన్ని పంచుతున్నాయి. ప్రత్యేకంగా ట్రైజర్‌లో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సూచించే విధంగా చూపించిన సన్నివేశాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. అమెరికా వీసా నిబంధనల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న యువత ఆవేదనను ప్రతిబింబించే ప్రయత్నం చేసినట్లు అనిపిస్తోంది. క్యాప్షన్ ద్వారా చిత్ర బృందం కథలో ఉన్న అంతర్గత భావాన్ని స్పష్టంగా చెప్పింది. వేసవి కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి నిర్మాతలు సిద్ధమవుతున్నారు. దర్శకుడిగా ఇప్పటికే విజయాలు అందుకున్న తరుణ్ భాస్కర్‌కు నటుడిగా ఈ సినిమా ఎలాంటి బ్రేక్ ఇస్తుందో చూడాలి. వినోదంతో పాటు సమాజంలోని యువత సమస్యలను టచ్ చేస్తూ తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.



## కన్నడ చిత్రసీమలోకి మీనాక్షి చౌదరి ఎంట్రీ?

టాలీవుడ్‌లో తక్కువ కాలంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మీనాక్షి చౌదరి, కన్నడ చిత్రసీమలోకి అడుగుపెట్టనున్నట్లు వార్తలు వస్తున్నాయి. రక్షిత్ శెట్టి నటించిన సూపర్ హిట్ చిత్రం ‘777 చార్లీ’ సీక్వెల్‌లో ఆమెను హీరోయిన్‌గా ఎంపిక చేశారని ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశం ఉంది. ప్రస్తుతం మీనాక్షి నాగచైతన్యతో ‘వృషకర్మ’తో పాటు మరో రెండు చిత్రాల్లో నటిస్తోంది. తన పట్టుదలతో, సరైన అవకాశాలను అందిపుచ్చుకుంటూ మీనాక్షి రాబోయే రోజుల్లో ఇతర ఇండస్ట్రీల్లోనూ తన సత్తా చాటుతుందని అభిమానులు నమ్ముతున్నారు. ఇటీవల కాలంలో తెలుగులో మీనాక్షి వరుస హిట్లతో దూసుకుపోతోంది. ముఖ్యంగా ‘గుంటూరు కారం’, ‘లక్కీ భాస్కర్’, ‘ సంక్రాంతికి వస్తున్నాం ‘ వంటి చిత్రాలు ఆమె ఖాతాలో భారీ విజయాలుగా నిలిచాయి. ‘సంక్రాంతికి వస్తున్నాం’ సినిమాతో మీనాక్షి క్రేజ్ నెక్స్ట్ లెవల్‌కు వెళ్లిందని చెప్పొచ్చు.

## బుల్లిరాజు కొత్త సినిమా.. పవర్‌ఫుల్‌గా టీజర్



అనన్య శర్మ, ఎస్ కృష్ణ ప్రధాన పాత్రల్లో వస్తోన్న లేటెస్ట్ మూవీ హై. ఈ సినిమాకు ఎస్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఇమేజ్‌స్పార్క్ ఎంటర్‌టైన్‌మెంట్, మైరా క్రియేషన్స్ బ్యానర్లపై హరీష్ పెద్ది, ఎస్ కృష్ణ, శేఖర్ దివ్వెల నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. టాలీవుడ్ హీరో విక్టరీ వెంకటేశ్ చేతుల మీదుగా ఈ టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్ చూస్తుంటే యూత్‌ఫుల్ క్రైమ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించినట్లు తెలుస్తోంది. టీజర్‌లో సన్నివేశాలు క్రైమ్ స్టోరీని తలపించేలా ఉన్నాయి. సంక్రాంతికి వస్తున్నాం ఫేమ్ బుల్లిరాజు(రేవంత్) ఈ టీజర్‌లో స్పెషల్ అట్రాక్షన్‌గా కనిపించాడు. కాగా.. ఈ సినిమాలో రేవంత్ (బుల్లిరాజు), పల్లవి దొర, కృష్ణ కమల్, సాయికృష్ణ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి వికాస బాదిసా సంగీతమందిస్తున్నారు.

## మరోసారి భయపెట్టబోతున్న ఆది సాయికుమార్!




‘శంబాల’ చిత్రంతో రీసెంట్‌గా ఆది సాయి కుమార్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్నారు. మరోసారి అద్భుతమైన కథతో ఆడియెన్స్ ముందుకు వచ్చేందుకు సిద్దంగా ఉన్నారు. ఆది సాయికుమార్ హీరోగా, గ్లామరస్ హీరోయిన్ వేదిక హీరోయిన్‌గా నటించిన హారర్ థ్రిల్లర్ మూవీ ‘జంగిల్’ త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. సరికొత్త కథనం, ఒళ్లు గగుర్పొడిచే నేపథ్యం, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమా రూపొందింది అని చిత్రయూనిట్ చెబుతోంది. ఈ చిత్రాన్ని ఫ్రైడే పిక్చర్స్ బ్యానర్ మీద రాఘవ రెడ్డి పబ్బతి ప్రతిష్టాత్మకంగా తెలుగులో విడుదల చేయడానికి సిద్ధమయ్యారు. థియేట్రికల్, శాటిలైట్, డిజిటల్ రైట్స్‌తో పాటు అన్ని హక్కులను ఫ్రైడే పిక్చర్స్ స్వాధీనం చేసుకోవడం విశేషం. అతి త్వరలోనే గ్రాండ్ రిలీజ్ ప్లాన్ చేస్తోంది టీం. ప్రస్తుతం ‘జంగిల్’ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. ఫైనల్ వీఎఫ్ఎక్స్ వర్క్స శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ మూవీలో ఆది సాయికుమార్ పూర్తిగా భిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. అలాగే వేదిక పాత్ర సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుందని చిత్ర యూనిట్ వెల్లడించింది. హారర్‌తో పాటు సస్పెన్స్, థ్రిల్లర్ అంశాలను సమపాళ్లలో మేళవించిన ఈ సినిమా ప్రేక్షకులను చివరి వరకు కట్టిపడేస్తుందని నిర్మాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. త్వరలో ట్రైలర్‌తో పాటు ఫస్ట్ లుక్‌ను అధికారికంగా లాంచ్ చేయనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. ఇకపై కంటిన్యూగా అప్డేట్‌లను ఇస్తామని టీం చెబుతోంది.



## ఫైనల్‌గా సెట్స్ మీదకు హనుమాన్ 2!

‘హనుమాన్’ సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో సెన్సేషన్ క్రియేట్ చేసిన ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి రాబోతున్న మరో పవర్‌ఫుల్ ప్రాజెక్ట్ ‘హనుమాన్ 2’. ఈ సినిమాపై ఇప్పటికే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాగా.. ప్రేక్షకులు అండ్ సినీ లవర్స్‌లో హై ఎక్స్‌పెక్టేషన్స్ నెలకొన్నాయి. అలాగే హనుమంతుడిగా రిషబ్ శెట్టి ఫస్ట్ లుక్ పోస్టర్‌కు కూడా నెట్టింట్ సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఇదిలా ఉంటే.. ఈ మధ్య కాలంలో హనుమాన్ 2 నుంచి ఒక్క అప్డేట్ కూడా రాకపోవడంతో అసలు ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్తుందా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్న క్రమంలోనే తాజాగా అదిరిపోయే బజ్ నెట్టింట సందడి చేస్తుంది. చాలా గ్యాప్ తర్వాత ప్రశాంత్ వర్మ ‘హనుమాన్2’ సినిమాను లాక్ చేసినట్లు తెలుస్తుంది. మార్చి నుండి షూటింగ్ ప్లాన్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తుండగా.. వచ్చే ఏడాది గ్రాండ్ పాన్-ఇండియా విడుదలకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్.

## ధనుష్‌తో ప్రేమాయణం .. మృణాల్ ఠాకూర్‌పై మరో హీరో పూల వర్షం.. !



బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ ఈ మధ్య కాలంలో డేటింగ్, పెళ్లి రూమర్లతో హాట్ టాపిక్‌గా నిలుస్తూ ఉండడం మనం చూస్తూ ఉన్నాం. ఈ రూమర్స్ మధ్య బాలీవుడ్ హీరో చేసిన పని హాట్ టాపిక్‌గా మారింది. యంగ్ హీరో సిద్ధాంత్ చతుర్వేది మృణాల్‌పై పూల వర్షం కురిపించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. మృణాల్ ఠాకూర్, సిద్ధాంత్ చతుర్వేది కలిసి నటించిన తాజా చిత్రం ‘దో దీవానే షెహర్ మే’ ప్రమోషన్లలో భాగంగా ఈ జంట ఒక ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవెంట్ వేదిక బయట ఫొటోగ్రాఫర్లతో మాట్లాడుతున్న మృణాల్‌పై సిద్ధాంత్ గొడుగులో నింపుకుని తెచ్చిన పూలతో అకస్మాత్తుగా పూల వర్షం కురిపించాడు. దీనికి మృణాల్ ఇచ్చిన స్మైల్ రియాక్షన్ నెటిజన్లను ఆకట్టుకుంది. అక్కడితో ఆగని సిద్ధాంత్, అదే ప్రమోషనల్ ఈవెంట్ స్టేజ్‌పైనా మరోసారి మృణాల్‌పై పూలు చల్లాడు. ఈ రెండు ఘటనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండటంతో వీరిద్దరి మధ్య ఏదైనా ప్రత్యేక బంధం ఉందా అనే చర్చలు మొదలయ్యాయి. అభిమానులు, నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్లు చేస్తూ ఊహాగానాలు పెంచుతున్నారు. మరోవైపు మృణాల్ ఠాకూర్ తమిళ స్టార్ హీరో ధనుష్‌తో డేటింగ్‌లో ఉందనే వార్తలు కూడా కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ఫిబ్రవరి 14న వీరిద్దరి పెళ్లి జరుగుతుందనే రూమర్లు వచ్చినప్పటికీ మృణాల్ టీమ్ వాటిని ఖండించింది. అవి కేవలం పుకార్లేనని స్పష్టం చేసింది. అయినప్పటికీ ఈ డేటింగ్ వార్తలు మాత్రం పూర్తిగా చల్లారలేదు. సిద్ధాంత్‌తో మృణాల్ తరచుగా కలిసి కనిపించడం కూడా కొత్త చర్చలకు దారితీస్తోంది. అయితే వీరిద్దరూ కలిసి సినిమా చేస్తున్న కారణంగా ప్రమోషన్లలో భాగంగానే కలుస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. కానీ ప్రమోషన్‌లకు అతీతంగా కూడా కలిసి కనిపించారనే వార్తలు రావడంతో ఊహాగానాలు మరింత పెరుగుతున్నాయి. ప్రస్తుతం మృణాల్ ఠాకూర్ తెలుగు, హిందీ భాషల్లో వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ‘దో దీవానే షెహర్ మే’ చిత్రం ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకు రానుండగా, అడివి శేష్‌తో కలిసి నటించిన తెలుగు సినిమా ‘డెకాయిట్’ ఏప్రిల్ 10న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో మృణాల్ వ్యక్తిగత జీవితం, కెరీర్ రెండూ కూడా వార్తల్లో నిలుస్తున్నాయి.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,